
# క్రైస్తవ కీర్తనలు




క్రీస్తు సంఘములు

క్రైస్తవ కీర్తనలు

## 1 .

### దైవస్తుతి

జీవితమంతా నీ ప్రేమ గానం - ప్రణుతింతిమో యేసుదేవా
ప్రచురింతు మేము నీ కీర్తిన్- ఆనంద గానంబుతో ॥

1. సర్వసమయములలో నీ స్తుతిగానం
ఎల్లవేళలయందు నీ నామధ్యానం
మాకదియే మేలు -ఈ జీవితమున స్తుతియింతు నా రక్షకా

2. సృష్టినంతటిని నీ మాటచేత - సృజియించితివిగా
మా దేవదేవా నీ ఘనమగు మహిమన్ వర్ణింపతరమా
స్తుతియింతు నా రక్షకా

3. కలుషాత్ములమైన మా కొరకు నీ
విలువైన ప్రాణంబు నర్పించితివిగా
కలువరిగిరిపై చూపిన ప్రేమన్ స్తుతియింతు నా రక్షకా

## 2 .

పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా
వరదూతలైనా నిన్ వర్ణింపగలరా ॥

1. పరిశుద్ధ జనకుడ పరమాత్మరూపుడా
నిరుపమ బలబుద్ధి నీతి ప్రభావా

2. పరిశుద్ధ తనయుడ నరరూపధారుడా
నరులను రక్షించు కరుణా సముద్రా

3. పరిశుద్ధ మగునాత్మ వరములిడునాత్మ
పరమానంద ప్రేమ భక్తుల కిడుమా

4. జనక కుమారాత్మ లనునేక దేవా
ఘన మహిమ చెల్లును దనర నిత్యముగా॥

## 3 .

సర్వదేశములారా శ్రీ యేసే దేవుండు
ఉర్వినుత్సాహముతో నురుస్తోత్రము చేయను రండి ॥

1. ఆ ప్రభువే దేవుండు - అధిక స్తోత్రార్హుండు
భూప్రజల నందరిని - బుట్టించిన భగవంతుండు ॥

2. మనము దేవునివార - మును మరి యాయన ప్రజల
మనయము నాఘన ప్రభువు-నెనరుతో మేపెడి గొఱ్ఱెలము ॥

3. కృతజ్ఞతార్పణలు - కొల్లగను జెల్లింప
నాతని యావరణములో - నతి వినయముతో జేరండి॥

4. ఆయన దయామయుడు- ఆయన కృపామయుడు
ఆయన ప్రేమ సత్యం - బనవరతం బుండును నిజమే॥

5. శుభనామం మదినుంచి - ప్రభునామం స్తుతియించి
ఘననామం అతిభక్తిన్ - అనయము గొలువుడి జనులారా॥

6. పితృ పుత్రాత్మకును - ప్రియమహిమ మగుగాక
ఆదిని నుండిన రీతి - ననవరతంబుండును గాక ॥

## 4 .

స్తోత్రం చెల్లింతుము స్తుతి స్తోత్రం చెల్లింతుము
యేసునాధుని మేలులు తలంచి ॥



1. దివారాత్రములు కంటిపాపవలె కాచి - దయగల
హస్తముతో బ్రోచి నడిపించితివి

2. గాఢాంధకారములో కన్నీటి లోయలలో -
కృషించి పోనియ్యక కృపలతో బలపరచితివి ॥

3. సజీవ యాగముగా మా శరీరము సమర్పించి
సంపూర్ణసిద్ధి నొంద శుద్ధాత్మను ఒసగితివి ॥

4. సీయోను మార్గములో పలుశోధనలురాగా
సాతానున్ జయించుటకు విశ్వాసమునిచ్చితివి ॥

5. సిలువను మోసుకొని, సువార్తను చేపట్టి
యేసుని వెంబడింప ఎంతో భాగ్యము నిచ్చితివి

6. పాడెద హల్లెలూయ, మరనాత హల్లెలూయ
సదాపాడెద హల్లెలూయ ప్రభు యేసుకే హల్లెలూయ ॥

## 5 .

దేవునికి స్తోత్రము గానము చేయుటయే మంచిది
మనమందరము స్తుతి గానము చేయుటయే మంచిది ॥

1. గుండె చెదిరిన వారిని బాగుచేయువాడని
వారి గాయములన్నియు, కట్టుచున్న వాడని ॥

2. ప్రభువు గొప్పవాడును అధిక శక్తి సంపన్నుడు
జ్ఞానమునకు ఆయనే మితియు లేనివాడని ॥

3. ఆయన ఆకాశమున్ మేఘములతో కప్పును
భూమి కొరకు వర్షము సిద్ధపరచు వాడని ॥

4. గుఱ్ఱముల నరులందలి బలము నానందించడు
కృపకు వేడువారిలో సంతసించువాడని ॥

5. యెరూషలేము యెహోవాను సీయోను నీ దేవుని
కీర్తించుము కొనియాడుము ఆనందించువాడని ॥

## 6 .

యేసుప్రభుని స్తుతించుట ఎంతో ఎంతో మంచిది

1. మహోన్నతుండా నీ నామమును స్తుతించుటయే
బహుమంచిది హల్లెలూయ
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ॥

2. విలువైన రక్తము సిలువలో కార్చి
కలుషాత్ముల మమ్ము ప్రభు కడిగెను - హల్లె ॥

3. ఎంతో గొప్ప రక్షణ నిచ్చి
కలుషాత్ముల మమ్ము ప్రభు కడిగెను - హల్లె ॥

4. రాత్రింబవళ్ళు వేనోళ్ళతోను
స్తుతించుటయే బహుమంచిది - హల్లె ॥

## 7 .

లెక్కింపలేని స్తోత్రముల్ - దేవా యెల్లపుడు నే పాడెదన్
ఇంతవరకు నా బ్రతుకులో - నీవు చేసిన మేళ్ళకై ॥

1. ఆకాశ మహాకాశముల్ - దాని క్రిందున్న ఆకాశముల్
భూమిలో కనబడువన్నీ - ప్రభువా నిన్నే కీర్తించును ॥



2. అడవిలో నివసించువన్నీ - సుడిగాలియు మంచును
భూమిపై నున్న వన్నీ - దేవా నిన్నే పొగడును ॥

3. నీటిలో నివసించు ప్రాణుల్ - ఈ భువిలోని జీవరాసుల్
ఆకాశమున యెగురు వన్నీ - ప్రభువా నిన్నే కీర్తించును ॥

## 8 .

సన్నుతింతిమో ప్రభో - సదమలమగు భక్తితో
కరుణతోడ గావుమా - కలుషము లెడబాపుమా ॥

1. నీతి సూర్యతేజమ జ్యోతిరత్న రాజమా
పాతక జన రక్షకా - పతిత పావన నామకా ॥

2. మానవ సంరక్షకా దీనవిజయ పోషక
దేవమానవ నందనా - దివ్య సుగుణ మందనా ॥

3. ప్రేమతత్వ బోధకా క్షేమదాత నీవెగా
కామితఫల దాయకా - స్వామియేసు నాయకా

4. పాపచింతలన్నిటిన్ పారద్రోలుమో ప్రభు
నీ పవిత్ర నామమున్ - నిరతము స్మరియించెదన్ ॥

## 9 .

### ప్రేమా స్వరూపియౌ క్రీస్తు

ప్రేమా స్వరూపియౌ క్రీస్తు నామమున్ స్తుతింతుము
క్షేమ కరమౌ జీవితమును ప్రేమతోడ దయచేయుము ॥

1. మాయంధకారము నంత వెలిగించెను - మాయడుగులన్నిటిని
తప్పించెను - గాయంబు నంతయు మాన్పివేసెన్ ॥

2. సంతోష సమాధానంబుల నిచ్చెను - వింతైన స్థితిగతులను
ఏర్పరచెను - చెంతనే చేరియే కీర్తింతుము ॥

3. యేసుని రక్తమే శాంతి మార్గం - యేసేనా హృదయంపు కోరిక
నేడు - యేసుని నామమున్ ధరియింతుము ॥

## 10.

భజన చేయుచు భక్తపాలక ప్రస్తుతింతు నీ నామమును
వృజినములపై జయమునిచ్చిన విజయుడా నిను వేడుకొందు

1. దివ్య పదవిని విడచి నీవు దీనుడవై పుట్టినావు భవ్యమైన
బోధలెన్నో బాగుగా ధర నేర్పినావు ॥

2. నరుల గావను పరమునుండి ధరకు నీవు వచ్చినావు
పరుడనైన నా కొరకు నీ ప్రాణము నర్పించినావు ॥

3. చెడినవాడనైన నన్ను జేరదీసి బ్రోచినావు
పడిన నాదు గోతినుండి పైకి లేవనెత్తినావు ॥

4. ఎంత ప్రేమ యెంత దయ ఎంత కృప యేసయ్యా నీకు
ఇంతయని వర్ణింపనిలలో నెవనికిని సాధ్యంబుగాదు ॥

## 11.

దేవసంస్తుతి చేయవే మనసా శ్రీమంతుడగు యెహోవా
సంస్తుతి చేయవే మనసా - దేవసంస్తుతి చేయుమా
నా జీవమా యెహోవా దేవుని పావన నామము
నుతించుమా - నాయంతరంగములో వసించునో సమస్తమా॥



1. జీవమా, యెహోవా నీకు జేసిన మేళ్ళన్ మరువకు
నీవు చేసిన పాతకంబులను - మన్నించి జబ్బులేవియున్
లేకుండజేయును ఆ కారణముచే

2. యౌవనంబు పక్షిరాజు యౌవనంబు వలెనేక్రొత్తయౌవనంబై
వెలియునట్లుగా - మేలిచ్చి నీదు భావమును
సంతుష్టిపరచునుగా ఆ కారణముచే ॥

3. పడమటికి తూర్పెంత యెడమో పాపములకు మనకు నంత
యెడమ కలుగజేసియున్నాడు - మన పాపములను
ఎడముగానే చేసియున్నాడు - ఆ కారణముచే ॥

4. కొడుకులపై తండ్రి జాలిపడు విధముగా భక్తిపరుల యెడల
జాలిపడును దేవుండు తన భక్తిపరుల యెడల జాలిపడును
దేవుండు - ఆ కారణముచే

5. పరమదేవ నిబంధనాజ్ఞల్ భక్తితో గైకొను జనులకు నిరతమును
గృపనిలిచి యుండును - యెహోవా నీతి తరముల పిల్లలకు
నుండును - ఆ కారణముచే ॥

## 12.

నీ పాదం మ్రొక్కెదన్ - నిత్యము స్తుతించి
నిన్ను పాడి కీర్తించెదను - యేసయ్యా నీ ప్రేమ
పొంగుచున్నది నాలోన నీ ప్రేమ పొంగుచున్నది ॥

1. పరిశుద్ధమైన పరవశమే పరమ యేసుని కృపవరమే
వెదకి నన్ను కనుగొంటివి పాడుటకు పాట నిచ్చితివి ॥

2. నా హృదయ దైవం నీవు నాదు రక్షకా నా ప్రాణమా
ప్రేమించెదన్ యేసునాథా ప్రేమ ముఖము దర్శించెదన్ ॥

3. పరిశుద్ధమైన కీర్తితోను ప్రకాశమైన శిఖరముపై శీఘ్రముగ
చేర్చెదవు సీయోనులో నిన్ను కీర్తించెదన్ ॥

## 13.

వందనమే యేసునకు వరసుగుణోదారునకు
సౌందర్య ప్రభువునకు సర్వేశ్వరా నీకు ॥

1. ఆశ్రిత జనపాలునకు నకలుష నర దేహునకు
ఇశ్రాయేల్ రాజునకు యెహోవా నీకు ॥
2. మరియా తనూజునకు మహిమ గంభీరునకు
పరిశుద్ధాచరణునకు బరమేశ్వర నీకు ॥
3. రాజులపై రాజునకు రవికోటి తేజునకు
పూజార్హ పదాబ్జునకు భువనావన నీకు ॥
4. ప్రేమ దయా సింధునకు క్షేమామృత పూర్ణునకు
ఆమేనని సాష్టాంగము లర్పింతుము నీకు ॥

## 14.

మంగళమే యేసునకు మనుజావతారునకు
శృంగార ప్రభువునకు క్షేమాధిపతికి ॥

1. పరమ పవిత్రునకు వరదివ్యతేజునకు
నిరుపమానందునకు నిపుణ వేద్యునకు ॥
2. దురిత సంహారునకు వరుసుగుణోదారునకు
కరుణ సంపన్నునకు జ్ఞానదీప్తునకు ॥
3. సత్యప్రవర్తునకు సద్ధర్మశీలునకు
నిత్యస్వయం జీవునకు నిర్మలాత్మునకు ॥



4. యుక్త స్తోత్రార్హునకు భక్త రక్షామణికి
సత్యపరంజ్యోతియగు సార్వభౌమునకు ॥
5. పరమపురి వాసునకు వరదైవరూపునకు
పరమేశ్వర తనయునకు బ్రణుతింతుము నీకు ॥

## 15.

స్తోత్రింతుము నిను మాదు తండ్రి సత్యముతోఆత్మతోనెపుడు
పరిశుద్ధాలంకారములతో దర్శించెదము శరణం శరణం

1. శ్రేష్ట యీవుల నిచ్చినందున శ్రేష్ట యీవుల ఊట నీవే
త్రిత్వమై యేకత్వమైన త్రియేక దేవా శరణం శరణం ॥
2. పావనాత్ముడు పాపనాశుడు పరమవాసుడు ప్రేమపూర్ణుడు
వ్యోమ పీఠుడు స్వర్గరాజ్యుడు పరిశుద్ధాంగుడు శరణం శరణం॥
3. సంఘమునకు శిరస్సు నీవే రాజా నీకే నమస్కారములు
ముఖ్యముగను మూలరాయి కోట్లకొలది శరణం శరణం ॥
4. నీదు సేవకుల పునాది జ్ఞానమునకు మించిన తెలివి
అందముగను కూడు కొనుచు వేడెదము శరణం శరణం ॥
5. రాజ నీకే స్తుతిస్తోత్రములు గీతముల మంగళధ్వనులు
శుభము శుభము శుభము నిత్యముహల్లెలూయ ఆమేన్ ఆమేన్॥

## 16.

కొనియాడ దరమె నిన్ను - కోమల హృదయ - కొనియాడ
దరమే నిన్ను= దనరారు దినకరు - బెనుతారలను మించు -
ఘనతేజమున నొప్పు - కాంతి మంతుడ వీవు ॥కొనియాడ॥

1. ఖెరుబులు సెరుపులు - మరి దూతగణములు= నురుతరంబుగ గొలువ - నొప్పు శ్రేష్ఠుడ వీవు ॥

2. సర్వలోకంబుల - బర్వు దేవుడ వయ్యు = నుర్వి స్త్రీ గర్భాన - నుద్భవించితివి వీవు ॥

3. విశ్వమంతయు నేలు - విశ్వాధిపతి వయ్యు = పశ్వాళితో తొట్టిం - పండియుంటివి వీవు ॥

4. దోసంబులను మడియు - దాసాళి గరుణించి - యేసు పేరున జగతి - కేగుతెంచితి వీవు ॥

5. నరులయందున గరుణ - ధర సమాధానంబు= చిరకాలమును మహిమ - పరగ జేయుదు వీవు ॥

## 17.

రండి యుత్సహించి పాడుదము రక్షణ దుర్గమున మన ప్రభువే

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధి కేగుదము సత్ప్రభునామము కీర్తనలన్ - సంతోషగానము చేయుదము॥

2. మన ప్రభువే మహాదేవుండు - ఘన మహాత్మ్యము గలరాజు భూమ్యాగాధపు లోయలును - భూధర శిఖరములాయనవే ॥

3. సముద్రము సృష్టించె నాయనదే - సత్యుని హస్తవేభువిజేసెన్ ఆయన దైవము పాలితుల - మాయన మేపెడి గొఱ్ఱెలము ॥

4. ఆ ప్రభు సన్నిధి మోకరించి ఆయన ముందర మ్రొక్కుదము ఆయన మాటలు గైకొనిన నయ్యావి మనకెంతో మేలగును ॥



5. తండ్రి కుమార శుద్ధాత్మకును దగు స్తుతి మహిమలు కల్గుగాక ఆదిని నిప్పుడు నెల్లప్పుడు-నయినట్లు యుగములనౌను ఆమేన్॥

## 18.

నీతిగల యెహోవా స్తుతి మీ యాత్మతో నర్పించుడి - మీ యాత్మతో సేవించుడి - దాతయౌ మన క్రీస్తు నీతిని దాల్చుకొని సేవించుడి ॥

1. చదల బుడమియు రవియు జలధియు నదులు గిరులను జక్కగా సదమలంబగు దైవనామము సర్వదా నుతిజేయును॥

2. సర్వశక్తుని కార్యములకీ సర్వరాష్ట్రములన్నియు గర్వములు వీడి తలలు వంచుచు నుర్విలో నుతిజేయును ॥

3. పరమ దూతలు నరులు పుడమిని మొరలు బెట్టుచు దేవుని పరమునందున్నట్టి యేసుని పాదములు సేవింతురు ॥

4. ఇలను భక్తులు గూడుకొని యా బలముగల్గిన దేవుని వెలయుస్తుతి వేనోళ్ళ తోడను విసుగుజెందక చేయుడి ॥

5. ఆత్మ నీవిక మేలుకొని శుద్ధాత్మ యేసుని తండ్రిని త్రిత్వమగు నాయేక దేవుని హర్షమున సేవింపవే ॥

## 19.

సర్వశక్తుడ నిర్మలాత్ముడ సర్వజన సంరక్షకా మా సర్వపాపము బరిహరింప నీ సర్వమహిమను విడితివా ॥

1. నిత్య నాశనమగ్నులగు మా నిత్య శాపము బాపి నీ నిత్యజీవము మాకు నీయను మృత్యుబాధలు పడితివా ॥

2. పాపమరణపు బంధకములను దెంపిమమువిడిపించుటకు-మా
పాపమును భరించి మాకై యాపదల పాల్పడితివా ॥

3. మెట్టుకీబలు దుష్టులను చేబట్టి జీవము నిచ్చితివి-కా
బట్టి యిక నీ కట్టడలలో దిట్టముగ బలపరచుమీ ॥

4. సత్యవిధులలో నడువనే నశక్తుడనో రక్షకా - నీ
భృత్యునికి శక్తి నిత్యమిడి నడిపింపు నీ ఘన సేవలో ॥

5. నీదు నామము మహిమపరచను నాదు జీవితకాలమున
బహుసాధునిగ నను జేసి సాయము నాధుడా నా కీయుమా ॥

6. ప్రస్తుతము పరదేశినై ప్రచురంబుజేతు నీ స్తోత్రముల్ - పర
వస్తు ఘనరాజ్యంబు కొరకై వాస్తవముగ నిరీక్షింతున్ ॥

7. ముక్తి నుంచి నీవు రాగా శక్తితో ప్రభుయేసువా - యా
సక్తితో నినుగూడుకొని బహుయుక్త స్తోత్రముల్ జేతుము ॥

## 20.

**మాధుర్యమైన యేసు నామము**

యేసు నీ నామామృతము మాకెంతో రుచియయ్యా దేవా-
మా దోషములను హరించి మోక్షని - వాసులుగ జేయుటకు
భాసుర ప్రకాశమైన ॥

1. వేడు కలరగగూడి నినుగొని-యాడు వారికి-దేవ-యెంతో
కీడుజేసిన పాడువైరుల-గోడు గోడనంగవారి దాడనము
జేసితివి ॥

2. పాపములు హరింపన నీవే - ప్రాపు మాకయ్యా - దేవ
నీదాపుజేరిన వారికందరి - కాపదలు బాపి నిత్యకాపు గతి
జూపినావు॥



3. అక్షయ కరుణేక్ష భువనా రక్షకా నీవే-దేవ-మమ్ముబక్షముగ
రక్షించి మోక్షను - రక్షణకు దీక్షగొని వీక్షితులమైన మాకు ॥

4. అందమగు నీ మందిరమున బొందుగామేము - దేవ-నీ
సుందర కరుణామృతము - మాడెందములయందు
వెలుగొంద బ్రార్థింతుము ॥

## 21.

శ్రీ యేసుని స్తోత్రగీతము పాడుమా సునాద సువార్త
గీతము పాడుమా యేసునాధుని నమ్ముకొని జీవించుమా
జీవితములో జీవమార్గము నొందుమా
నీ జీవితములో జీవమార్గము నొందుమా ॥

1. యేసుక్రీస్తు సమస్త పాపము బాపగ
సిలువ బాధలు అనుభవించెను ఓర్మితో
రక్షణను కలిగించే సర్వజనాళికి
మోక్షరాజ్యపు దివ్యమార్గము నొందుమా ॥

2. యుగయుగాలుగా జగతిలో జనులెందరో
రక్షణను సాధించలేక గతించిరి
యేసుక్రీస్తు స్వరక్త ధారల బలముచే
నీవు పాపమునుండి విడుదల నొందుమా ॥

## 22.

యెహోవాను గానము చేసెదము ఏకముగా
మనకు రక్షకుడాయెనే - ఆయన మహిమ పాడెదము
ఆయనను వర్ణించెదము ఆయనే - దేవుడు మనకు ॥

1. యుద్ధ శూరుడెహోవా నా బలము నా గానము
నా పితరుల దేవుడు ఆయన పేరు యెహోవా ॥

2. ఫరో రథముల సేనలను తన శ్రేష్టాధిపతులను
ఎర్రసముద్రములోన ముంచివేసె నేహోవా ॥

3. నీ మహిమాతిశయమున కోపాగ్ని రగులజేసి
చెత్తవలె దహించెదవు నీపై లేచువారిని ॥

4. ఇశ్రాయేలీయులంతా ఎంతో సురక్షితముగా
సముద్రము మధ్యను ఆరిననేలను నడచిరి ॥

5. వేల్పులలో నీ సముడెవడు పరిశుద్ధ మహనీయుడా
అద్భుతమైన పూజ్యుడా నీ వంటి వాడెవడు ॥

## 23.

యెహోవా నా బలమా యథార్థమైనది
నీ మార్గం - పరిపూర్ణమైనది నీ మార్గం ॥

1. నా శత్రువులు నను చుట్టినను నరకపు పాశములరికట్టినను
వరదవలె భక్తిహీనులు పొర్లిన విడువక నను ఎడబాయని దేవా॥

2. దయగలవారిపై దయచూపించును కఠినుల యెడల వికటము
జూపును - గర్విష్టుల యొక్క గర్వము నణచును సర్వము
నెరిగిన సర్వాధికారి ॥

3. మరణపుటురులలో మరువక మొరలిడ ఉన్నత దుర్గమై
రక్షణ శృంగమై - తన ఆలయములో నా మొరవినెను
అదరెను ధరణి భయకంపముచే ॥



4. పౌరుషముగల ప్రభుకోపింపగ పర్వతముల
పునాదులు వణకెను తననోట నుండి వచ్చిన యగ్ని
దహించివేసెను వైరులనెల్లన్ ॥

5. మేఘములపై ఆయన వచ్చును మేఘములను తన
మాటుగ జేయును ఉరుములు మెరుపులు మెండుగజేసి
అపజయమిచ్చును అపవాదికిని ॥

## 24.

### యేసు పరిశుద్ధ నామము

యేసు పరిశుద్ధనామమునకు ఎప్పుడు అధిక స్తోత్రమే

1. ఇహపరమున మేలైన నామము - శక్తి గల్గినట్టి నామమది
పరిశుద్ధులు స్తుతించు నామమది - పరి ॥

2. సైతానున్ పాతాళమును జయించు-వీరత్వము గల నామమది
జయమొందెదము ఈ నామమున - జయ ॥

3. నశించు పాపుల రక్షించ లోకమున - కేతెంచిన నామమది
పరలోకమును జేర్చు నామమది - పర ॥

4. ఉత్తమ భక్తులు పొగడి స్తుతించు - ఉన్నత - దేవుని నామమది
లోకమంత ప్రకాశించె నామమది - లోక ॥

5. శోధనగాధల కష్టసమయాన - ఓదార్చి నడుపు నామమది
ఆటంకము తీసివేయు నామమది - ఆటంక ॥

## 25.

శృతిచేసి నే పాడనా స్తోత్రగీతము భజియించి
నే పొగడనా స్వామి శృతిచేసి నే పాడనా స్తోత్రగీతం
హల్లెలూయ హల్లెలూయ - హల్లెలూయ హల్లెలూయ

1. దానియేలును సింహపు బోనులో - కాపాడినది నీవేగద
జలప్రళయములో నోవాను కాసిన బలవంతుడవు నీవే కదా
నీవేకద, నీవేకద, నీవేకద హల్లెలూయ ॥
2. సమరయ స్త్రీని కరుణతో బ్రోచిన సచ్చరితుడవు నీవేకద
పాపులకొరకై ప్రాణమునిచ్చిన కరుణామయుడవు నీవేకద
నీవే కద నీవే కద హల్లెలూయ ॥
3. పరమ నివాసము మాకై ఉంచిన ప్రేమామయుడవు నీవేకద
మరణము గెల్చి మాకై లేచిన మహిమాన్వితుడవు నీవేకద
నీవే కద నీవే కద హల్లెలూయా ॥

## 26.

రేయిపగలు నీపద సేవే జీవదాయక చేయుట మేలు
సాటిలేని దేవుడ నీవే నాదుకోట కొండయు నీవే ॥

1. జిగటమన్నే మానవులంతా పరమ కుమ్మరి ప్రభుడవు నీవే
సృష్టికర్తను మరచి జనులు సృష్టినే పూజింపతగునా ॥
2. పెంటకుప్పల నుండి దీనుల పైకిలేపు ప్రభుడవు నీవే
గర్వమణచి గద్దెలు దింపి ఘనులనైనా మేపవా గడ్డి ॥
3. అగ్ని వాసన నంటకుండా అబెద్నగోలతో నుండిన దేవా
దానియేలును సింహపు బోనులో ఆదుకున్న నాధుడ నీవే ॥



4. పరమగురుడవు ప్రభులకు ప్రభుడవు పరము జేర్చే పధమునీవే
అడుగుజాడలో నడిచిన హనోకు పరముచేరే ప్రాణము తోడ॥
5. మృతుల సహితము లేపినావు మృతినిగెల్చి లేచినావు
మృతులనెల్లా లేపేవాడవు మృత్యువును మృతిజేసితి నీవు ॥

## 27.

అన్ని కాలంబులనున్న యెహోవా నిన్నెన్న దరంబయో
కన్న తండ్రి - వన్నె కెక్కిన మోక్షవాసాళీ
సన్నుతు లున్నతమై యుండ మున్నె నీకు ॥

1. నిన్ను బ్రకటనజేయ నిఖిలలోకములను బన్నుగ జేసిన బలుడ
నీవే ఉన్న లోకంబుల నుడుగక కరుణాపంపన్నతతో నేలు
ప్రభుడ నీవే - అన్ని జీవుల నెరిగి ఆహారమిచ్చుచు నున్న
సర్వజ్ఞుండవు నీవే ఎన్న శక్యము గాక ఉన్న లక్షణముల
సన్నుతించుటకు నేజాలుదునా ॥
2. పుట్టింప నీవంచు బోషింప నీవంచు గిట్టింప నీవంచు
గీర్తింతును వట్టి పనికిమాలినట్టి మానవులచే పట్టి రక్షింప
బాధ్యుండవంచు దట్టమైన కృపను దరిజేర్చ నాకిచ్చి పట్టయ్
నిలిచియుండు ప్రభుడవంచు గట్టడచేగడ ముట్టుదనుక నా
పట్టుకొలది నిన్ను బ్రస్తుతింతు ॥
3. కారుణ్యనిధి నీవు కఠినాత్ముడను నేను భూరిశుద్ధుడ నీవు
పాపినేను సారభాగ్యుడ నీవు జగతిలో నాకన్న దరిద్రుడేలేడు
తరచిచూడ సారసద్గుణముల సంపన్నుడవు నీవు ఘోర దుర్గుణ
సంచారి నేను ఏరీతి స్తుతియింతు ఏరీతి సేవింతు
నేరమెన్నకప్రోవ నెరనమ్మితి ॥

## 28.

తరతరాలలో యుగ యుగాలలో - జగజగాలలో
దేవుడు....... దేవుడు ...... యేసే దేవుడు ॥

1. భూమిని పుట్టింపక మునుపు లోకపు పునాది లేనప్పుడు
దేవుడు ..... దేవుడు ...... యేసే దేవుడు ॥

2. పర్వతములు పుట్టక మునుపు నరునికి రూపము లేనప్పుడు
దేవుడు ..... దేవుడు ...... యేసే దేవుడు ॥

3. సృష్టికి శిల్పకారుడు జగతికి ఆది పురుషుడు
దేవుడు ..... దేవుడు ...... యేసే దేవుడు ॥

## 29.

ఆరాధనలందుకో, ఆరాధనలందుకో - పాపక్షమాపణ
జీవము నిచ్చిన కరుణామయా అందుకో ॥

1. అబ్రహాము ఇస్సాకు యాకోబుల దేవా - మోషేతో అన్నావు
ఉన్నానని-అల్ఫాయు నీవే ఓమేగయును అద్యంత రహితుడవు నీవేనని
ఘనత మహిమ నీకేయని - హల్లెలూయ గానము చేసెదము
॥పాప॥

2. పాపంబున జీవించి నశియించితిని - లోకంబు
నాదంచు ఆశించితిని - అయినా నీవు రక్షణ నివ్వ
ప్రేమించి పంపితివి యేసు ప్రభుని ॥ఘనత॥

3. తెలిసికొంటిని నా యేసు నిన్ను - సర్వశక్తిగల
ప్రభువనియు - రానున్నావు మరలనాకై
ఆనందదేశములో నన్నుంచుటకై ॥ఘనత॥



4. అంద సౌందర్యములు వ్యర్థంబనీ - ఆశించితి
ముత్యంబుగా నుంచుటకై - నిన్న నేడు నిరంతరము
మారని మా ప్రభు నీకే స్తుతులు ॥ఘనత॥

## 30.

### యేసే సర్వము

సర్వమేసువే నాకు సర్వమేసువే సర్వదుఃఖ పరిహార
సర్వమేసువే జీవమున్ సజీవమున్ సర్వమేసునికి
దాయమే - భావశుద్ధి భాగ్యమొసగు భాస్కరుండేసుడే ॥

1. సర్వమేసువే నాకు సర్వమేసువే మాయాలోకమందు మాకు
మాన్యుడేసుడే మాయాయువు కాలమందు జీవమందు శోధనన్
నిందబాధలందు విజయమొసగు వంద్యుడేసుడే ॥

2. పావనాత్ముడే యేసు పరంధాముడే పావనచరితుండు యేసు
పతీతపావనుడే-పాపము హరించు పరమపావనుండుయేసుడే
పంచగాయమొందిన పరమావతారుడేసుడే ॥

3. ఘోర పాపినే నేను ఘోర పాపినే ఘోరపాప నిర్యాణంబు
లందింపజేసెన్-పారగా నీ జీవరక్తం గోరి మమ్ము నందరిన్
పాప పవిత్రుల జేయ ప్రాపు గోరి యుంటిమి ॥

## 31.

### క్రీస్తు ప్రేమ

దేవుని ప్రేమ యిదిగో - జనులారా భావంబునం దెలియరే
యేసుక్రీస్తును నమ్ముకొనిన - పరలోక జీవంబు మన కబ్బును

1. సర్వలోకము మనలను - తన వాక్యసత్యంబుతో జేసెను
సర్వోపకారుడుండే - మనమీద జాలిపరుడైయుండెను ॥
2. మానవుల రక్షింపను - దేవుండు తన కుమారుని బంపెను
మన శరీరము దాల్చెను-ఆ ప్రభువు మన పాపముకు దూరుడే॥
3. యేసుక్రీస్తు పేరున- రక్షకుడు వెలసినాడిల లోపల
దోసకారి జనులతో - నెంతో సుభాషలను బల్కినాడు ॥
4. పాపభారంబుతోడ - నేప్రొద్దు ప్రయాసముల బొందెడి
పాపులందరు నమ్మిన - విశ్రాంతి పరిపూర్ణమిత్తు ననెను ॥
5. సతులైన పురుషులైనన్ - యాకర్త సర్వజనుల యెడలను
సత్ప్రేమగనడిచెను - పరలోక సద్బోధలిక జేసెను ॥
6. చావునొందిన కొందరిన్ - యేసుండు చక్కగా బ్రతికించెను
సకల వ్యాధుల రోగులు-ప్రభునంటి స్వస్థంబు తామొందిరి ॥
7. గాలి సముద్రపు పొంగులన్ - సద్దణపి నీళ్ళపై నడిచినాడే
మేలుగల యద్భుతములు - ఈలాగు వేలకొలదిగ జేసెను ॥
8. చేతులు కాళ్ళలోను - రారాజు చేరమేకులు బొందెను
పాతకులు గొట్టినారే - పరిశుద్ధ నీతి తామోర్వలేకన్ ॥
9. ఒడలు రక్తము గారగ - దెబ్బలు చెడుగులందరు గొట్టిరి
వడిముళ్ళు తలమీదను - బెట్టిరి ఓర్చెనో రక్షకుండు ॥
10. ఇన్ని బాధలు బెట్టుచు - దను జంపుచున్న పాపనరులను
మన్నించుమని తండ్రిని- యేసుండు సన్నుతితో వేడెను ॥
11. రక్షకుడు శ్రమబొందగా - దేశంబు తక్షణము చీకటయ్యెను
రక్షకుడు మృతినొందగా - తెరచినిగి రాతికొండలుపగిలెను॥



12. రాతి సమాధిలోను - రక్షకుని నీతిగల దేహంబును
పాతి పెట్టిరి భక్తులు - నమ్మిన నాతులందరు జూడగా ॥
13. మూడవ దినమందున - యేసుండు మృతిగెల్చి లేచినాడు
నాడు నమ్మిన మనుజులు-చూచిరి నలువది దినములందున్॥
14. పదునొకండు మారులు - వారలకు బ్రత్యక్షుడాయె నేసు
పరలోకమున కేగెను - తన వార్త ప్రకటించుమని పల్కెను ॥
15. నమ్మి బాప్తిస్మమొందు - నరులకు రక్షణ మరికల్గును
నమ్మనొల్లకపోయెడు - నరులకు నరకంబు సిద్ధమనెను ॥

## 32.

యేసూ నన్ను ప్రేమించినావు పాపినైన నన్ను ప్రేమించినావు ॥

1. నన్ను ప్రేమింప మానవరూపమెత్తి దానముగా జీవము
సిల్వపై నిచ్చి కన్న తల్లిదండ్రి యన్న దమ్ముల
ప్రేమకన్న మించిన ప్రేమతో ॥
2. మంచినాలో పుట్టదంచు నీవెరిగి నన్ మించ బ్రేమించినావు
ఆహా యెంచ శక్యముగాని మంచి నాలో బెంచ నెంచి
ప్రేమించినావు ॥
3. నన్ను ప్రేమింప నీకున్న కష్టములన్ని మున్నె యెరిగి యుంటివి
యెరిగినన్ను బ్రేమింప నీకున్న కారణమేమోయన్న
తెలియదు చిత్రము ॥
4. నావంటి నరుడొకడు నన్ను ప్రేమించిన నావలన ఫలము
గోరు - ఆహా నీవంటి పుణ్యునికి నావంటి పాపితో
కేవలంబేమిలేక ॥

## 33.

ఈలాటిదా యేసుప్రేమ నన్ను దూలనాడక
తనదు జాలి జూపినాదా ॥

1. ఎనలేని పాపకూపమున నేను తనికి మినుకుచును నేదరి
గానకుండన్ కనికరము బెంచి నాయందు
వేగగొని పోవ నా మేలు కొరకిందువచ్చె ॥

2. పెనుగొన్న దుఃఖాబ్ధిలోన నేను మునిగి కుములుచు నేడు
పునగుందునపుడు నను నీచుడని త్రోయలేక తనదు నెనరు
నాకగుపరచి నీతి జూపించె ॥

3. నెమ్మిరవ్వంతైనా లేక చింత క్రమ్మి పొగలుచునుండగా నన్ను
జూచి సమ్మతిని నను బ్రోవదలచి కరము జూచి
నాచేయిపట్టి చక్కగా బిలిచె ॥

4. పనికిమాలిన వాడనైన నేను కనుపరచు నా దోషకపట
వర్తనము మనసు నుంచక తాప పడక యింత ఘనమైన
రక్షణమును నాకు జూపె ॥

5. నాకోర్కెలెల్ల సమయములన్ క్రింది లోకవాంఛల భ్రమసి
లొంగెడు వేళన్ చేకూర్చి దృఢము చిత్తమునన్ శుభము
నాకొసగె జీవింప నా రక్షకుండు ॥

6. శోధనలు నను జుట్టినపుడు నీతి బోధ నా మనసులో
బుట్టించి పెంచి బాధలెల్లను బాపిమాపి
యిట్టి యాదరణ జూపెనాయహహ యేమందు ॥



## 34.

### హృదయ ద్వారము నొద్ద యేసు

హృదయమనెడు తలుపునొద్ద యేసునాథుండు నిలిచి
సదయుడగుచు దట్టుచుండు సకల విధములను ॥

1. పరునిబోలి నిలుచున్నాడు పరికించి చూడ
నతడు పరుడుగాడు రక్షకుండు ప్రాణ స్నేహితుడు ॥

2. కరుణాశీలుండతడు గాన గాచియున్నాడు యేసు
కరుణ నెరిగి గారవింప గరము న్యాయంబు ॥

3. ఎంతసేపు నిలువబెట్టి యేడ్పింతురతని నాత
డెంతో దయచే బిలుచుచున్నాడిప్పుడు మిమ్ములను ॥

4. అతడు మిత్రుండతడు మిత్రుడఖిల పాపులకు మీర
లతని పిలుపు వింటిరేని యతడు ప్రియుడగును ॥

5. జాలిచేత తన హస్తముల జాపియున్నాడు మిమ్ము
నాలింగనము సేయగోరి యనిశము కనిపెట్టు ॥

6. సాటిలేని దయగలవాడు సర్వేశసుతుడు తన
మాటవినెడు వారనెల్ల సూటిగ రక్షించు ॥

7. చేర్చుకొనుడి మీ హృదయమున శ్రీ యేసునాథు నతడు
చేర్చుకొనుచు మీ కిచ్చును చిరజీవము గృపను ॥

## 35.

### What a friend we have in Jesus

1. ప్రీతిగల మన యేసుడెంతో గొప్పమిత్రుడు మితిలేనిదయచేత
హత్తుచు బ్రేమించును క్రీస్తు నొద్ద మన భారమంత
నప్పగించినన్ శక్తిగల యేసుచేత మోతలెల్ల వీడును ॥

2. నీతి గల మన యేసు ధృతిగల మిత్రుడు మృతినొంది కృపతో
విశ్రాంతి కలిగించెను భీతినొందు బాపులైన చింతక్రాంతు
లైనను క్రీస్తుయొక్క దీప్తిచేత క్రొత్తగతి జూతురు ॥

3. దయగల మన యేసు ప్రియమైన మిత్రుడు మాయలోకమందు
నిజాశ్రయుడై కాపాడును భయ దుఃఖ శ్రమలాది మోయరాని
బాధలన్ జయమొప్ప నోర్చి యేసు స్థాయి వృద్ధి చేయును ॥

4. ధారుణిలో యేసు గాక వేరు గొప్ప మిత్రుడా ! పరలోకమందు
యేసే వీరుడౌ రక్షకుడు నారకుల గావ వేగ గ్రూర
హింసబొందెను కరుణించి నిచ్చి ప్రతి ప్రార్ధన నాలించును ॥

## 36.

దైవసుతుని ప్రేమకన్న - మిన్న యేమున్నది
ఆ ప్రభుని కంటె వేరే - దైవమేమున్నది

1. మనకు సత్యమాయనే - మనకు దైవమాయనే
మనకు మార్గమాయనే - మనకు సర్వమాయనే ॥

2. ధరణిలో న పాపమున్ - కరుణతోడ బాపగన్
మానవునిగా వెలసెగా - మహిమరాజు ఆయనే ॥

3. దయను సత్యమెన్నడు - నిన్ను విడువనీయకు
ఆయనే నీ త్రోవను - సరళముగను చేయును ॥

## 37.

ఏమని వర్ణింపను నిన్ను - నా జీవదాతవు నా కంటి
వెలుగువు నా ఆశ జ్యోతివి - నా యేసు ప్రభువా.... నేనేమని



1. ఎనలేని భాగ్యము - విడనాడి నీవు కనరాని
దూరము - అరుదెంచినావు దైవాన్ని బాసి -
దాసునిగా మారి దీనుడై జన్మించిన దేవుని సుతుడా ॥

2. దూషింపబడియు - దూషింపలేదు
శ్రమపెట్టబడియు - బెదిరించలేదు సహియించె శ్రమలను
శాంతంబు తోడనే ప్రార్థించినావు - పావన మూర్తి ॥

3. ఈలాంటి శాంతము - ఈలాంటి ప్రేమ భూలోకమంతయు
గాలించి చూచినా కనరారు నొకరైన- మానవ కోటిలో
ఘన దేవా నీ కన్నా - గంభీర చరితుని ॥

## 38.

రక్షకుడా యేసుప్రభో స్తోత్రము దేవా
స్వచ్ఛమైన నిత్యప్రేమ చూపిన దేవా

1. దేవుడే నా పక్షమైన విరోధెవ్వడు దూతలైనను ప్రధానులైనను
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరు చేయునా ? ॥

2. నరరూపమెత్తి ప్రభువు రిక్తుడాయెను, కరువైనను, ఖడ్గమైనను,
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?

3. సర్వలోక రక్షణకై సిలువనెక్కెను శ్రమయైనను బాధయైనను
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?

4. ఎంచలేని యేసు నాకై హింస పొందెనే హింసయైనను హీనతైనను
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?

5. మరణమున్ జయించి క్రీస్తు తిరిగిలేచెను మరణమైనను జీవమైనను
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?

6. నిత్యుడైన తండ్రితో నన్ను జేర్చెను ఎత్తయినను లోతైనను
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?

7. ఎన్నడైన మారని నా యేసుడుండగా ఉన్నవైనను రానున్నవైనను
ప్రభువు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?
క్రీస్తు ప్రేమ నుండి నన్ను వేరుచేయునా ?

## 39.

కూడుకొనియున్నాము - సంఘప్రభో! - కూడుకొనియున్నాము
= తోడ నుండెద వనుచు నమ్ముచు - దొడ్డదగు
నీ పాద సన్నిధి ॥

1. ఎచట నా ప్రియభక్తు - లెలమి గూడియున్న-నచటికే నేతెంతు
- నని బల్కితి = విచట నుండుమమ్ము - వీక్షించి కృపచేత -
నిపుడు దీవింపుమీ - యేసుక్రీస్తునాధ

2. గతకాలమందున-గాని చేతలచే దు-ర్గతి నొందియుండగా
- గనుగొంటివి= శతసంఖ్యగల పాప - చయ మీవు క్షమియించి
- యతి శాంతి నిడితివి - యాత్మ స్వరూపా ॥



3. నిరతము నీ ప్రేమ - నెనరున ధ్యానించి - పరమ ధర్మము
లందు - బరతగల్గి = యరులకు శుభములు నిరతంబు
జేయంగ - స్థిరత మా కొసగుము - దేవుని ప్రియ తనయ ॥

4. అన్ని శోధనముల - నన్ని విపత్తుల - నన్ని కాలములందు -
నాదరించి - నిన్ను నమ్మిన జనుల - నీ సందిటను జేర్చి -
పన్నుగ గాపాడు - ప్రభువా యేసుక్రీస్తు ॥

## 40.

సర్వశక్తుని స్తోత్రగానము సల్పరే జగమెల్లను
నిర్వహించును దాసభారము నిత్యమెద రాజిల్లను ॥

1. ముదముతో నిర్మాణకుండగు మూలకర్తను బాడరే
వదన మీక్షాణ్వంచి దేవుని వందనముతో వేడరే ॥

2. వేదపారాయణము సేయుచు విశ్వమంత జయింపరే
సాదరముగా దేవునిక మీ స్వాంతమున బూజింపరే ॥

3. ఎదను విశ్రాంతిన్ బరేశుని హెచ్చుగా నుతిచేయరే
సదమలంబగు భక్తితో మీ సర్వమాయన కీయరే ॥

4. చావుపుట్టుక లేనివాడుగా సంతతము జీవించును
ఈవులిచ్చుచు దన్ను వేడు మహేష్టులను రక్షించును ॥

5. దాసులై దేవునికి నెదలో దర్పమును బోగాల్పరే
యేసుక్రీస్తుని పుణ్యవస్త్రము నేమరక మైదాల్పరే ॥

## 41.

భీకరుండౌ మా యెహోవా పీఠమెదుటం గూడరే
యేకమై సాష్టాంగపడి సర్వేశ్వరుని గొనియాడరే ॥

1. మట్టితోనె మమ్మునెల్ల మానవులుగ సృజించెను
ఇట్టి శక్తుండౌ ప్రభున్మే మెచ్చుగా మదినెంతుము ॥
2. ఏరితోడు లేక మమ్ము సర్వేశ్వరుడు సృజించెను
ధారుణిందా నొక్కడే మా దైవమని పూజింతుము ॥
3. పుట్టగిట్టం జేయదానై నట్టి దేవుని శక్తిని
బట్టుగా లోకస్థులారా ప్రస్తుతింపరే భక్తిని ॥
4. మిక్కిలి కష్టంబులతో మిత్తికిని బాల్పొందను
దిక్కులేని గొఱ్ఱెలట్లు దిరుగజేర్పన్ మందను ॥

## 42.

### దేవుని దివ్య వాక్యము

దేవా నీ దివ్య వాక్యము - ఈవిగ మాకు దొరికెనా
హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా

1. పాపముతో నిండిన మమ్మున్ - దీపమువంటి వాక్యముతో
కల్వరికి నడిపించి - కలుషములను తొలగించి - మా
హృదయము వెలిగించుమా ॥
2. పాలవంటి వాక్యము - తేనెకంటె మధురము - వెండి
బంగారములవెల ఎంతయైనను - తుల తూగవు నీ
వాక్యముతో ॥
3. నీ వాక్యము నీరై యుండెన్ - మా దాహము తీర్చుచుండెన్
ఆ నీరె మాకు స్నానము పానము నీ వాక్యము మాకీయుమా
4. నిర్మల క్షీరము వంటిది - నిత్యాహారము వంటిది నీ పాలతో
మము పెంచి - నీ తోటలో మము ఉంచి నీ
బలమును మాకీయుమా ॥



5. సుత్తియై మెత్తనచేయున్ - విత్తనమై ఫలియించును
ఖడ్గమువలె దూయుచు - కలుషములను కోయుచు
నీ రూపము మా కీయుమా ॥
6. అద్దమువలె దిద్దును మమ్మున్ - అగ్నియై కాల్చును చెత్తన్
నీ వాక్యము వివరించి - మా లోటును సవరించి నీ
మహిమను మా కీయుమా ॥

## 43.

ఎంత మధురమో - యేసుని ప్రేమ
ఎంత మధురమో నా యేసుని ప్రేమ ప్రేమా.... ప్రేమా....

1. అంధకార బంధము - నన్నావరించగా
అంధుడనై యేసయ్యను - ఎరుగకుంటిని
బంధముల్ తెంచెను - బ్రతికించెను నన్ను ॥
2. రక్షించువారులేక - పక్షినైతిని
భక్షకుడు బాణము - గురిపెట్టి యుండెను
బంధముల్ తెంచెను - బ్రతికించెను నన్ను ॥
3. ఎన్నో పాపములు చేసి - మూటకడితిని
ఎన్నో మోసములు చేసి - దోషినైతిని
బంధముల్ తెంచెను - బ్రతికించెను నన్ను ॥
4. పాపరోగినై నేను పడియుండగా
భ్రష్టుడనైన - నన్ను బ్రతికించెనుగా
బంధముల్ తెంచెను - బ్రతికించెను నన్ను ॥

## 44.

**(చాయ : సాక్ష్యమిచ్చెద)**

అనుసరించెద నేనను క్షణంబు సత్యవేదమనుసరించెద
అనుసరింపవలసినట్టి - యుగణిత బైబిలును విడచి
అనువుగాని విధులయందు కనులు మూసి మనగలేను ॥

1. ఎచట బైబిల్ పల్కుచుండు - నచట నేను పల్కుచుండు
నెచట బైబిల్ మౌనియౌనో - యచట నేను మౌనినగుదు

2. మానవకల్పితము లెన్నో - మతము జేరి కలతపరుప
పూనికతో గ్రంధమందు - లేనివాని దొలగజేసి ॥

3. దైవజనులు శక్తితోడ - తగరచించి నట్టివన్ని
దైవ ప్రేరితంబులంచు - దండిగాను విశ్వసించి ॥

4. పాతనిబంధనకు బదులు - నూతన నిబంధన మర
భాతిగ ప్రభు సంఘమొక్క - రీతినుండ గోరుకొనుచు ॥

5. ఒక్కడే ప్రభుండు జనుల - కొక్కటే విశ్వాసనియమ
మొక్కటే బాప్తిస్మమనుచు - నొక్కి దెల్పు సత్యసూక్తి ॥

6. సార్వత్రిక సంఘమనుచు - సకల పేరులను ధరించి
సహవసింపలేని మత - శాఖల సంకెళ్ళు గోసి ॥

7. క్రీస్తు సంఘమందు నన్ను - క్రీస్తు ప్రభువు చేర్చి నడుప
క్రీస్తు యేసు మహిమ కొరకు - క్రీస్తు రీతి బ్రతుకగోరి ॥



## 45.

నీ దివ్య చరణముల మ్రోల నేను సుమ మాలనై
భవ దివ్య ప్రేమ గాయములలోన నను చేరనీ
యేసూ రక్షకా, నా ప్రాణ నాధుడా ॥

1. అలసితిని కారడవులలో నీ పధము గానక
అరసితిని నిను చేరితిని నా ప్రాణనాధుడా
కలువరిలో కారెనుగా నీ ప్రేమా ధారలు ॥

2. శుద్ధుడని పరిశుద్ధుడని దూతాళీ పొగడగ
పరమునను వరసుతునిగను నీ మహిమ తేజము
వీడితివి చేరితివి నావంటి పాపిని ॥
॥ నీ దివ్య చరణముల మ్రోల నేను సుమ మాలనై
భవ దివ్య ప్రేమ గాయములలోన నను చేరనీ
నాదు యేసువా నజరేయుడేసువా
శ్రీకరుడా శుభకరుడా నా ప్రాణనాధుడా ॥

## 46.

నే సాగెద యేసునితో - నా జీవిత కాలమంతా
యేసుతో నడిచెద - యేసుతో గడిపెద
పరమున చేరగా నే వెళ్ళెద - హానోకు వలె సాగెద ॥

1. నను శత్రువులు వెంటాడినను
ముందు సముద్రము ఎదురొచ్చినా మోషేవలె సాగెద ॥

2. లోకపు శ్రమలు - నన్నెదిరించిన
కఠినులు రాళ్ళతో - హింసించిన స్తెఫను వలె సాగెద ॥

3. తల్లిమరచిన - తండ్రి విడిచిన
బంధువులే నన్ను - వెలివేసినా నా ప్రభువుతో సాగెద ॥

4. బ్రతుకుట క్రీస్తే - చావైతే మేలు
క్రీస్తుకై హతసాక్షిగా మారెద పౌలు వలె సాగెద ॥

## 47.

ప్రబలముగనే ప్రస్తుతించెద ప్రభుని కృపలన్నీ
ప్రతి దినము నిను ప్రచురపరచెద - ప్రతి దినము
నిను ప్రచురపరచెద ప్రభుడ నా విభుడా ॥

1. పొందుగోరినా యందు నిలిచిన బంధుమిత్రుడవూ
మందమతి కానంద మొసగిన - మందమతి కానంద
మొసగిన మహిమ తేజుడవూ ॥

2. నీతిగరపిన - జాతి మరపిన ఖ్యాతి యేసునిదే
నీరసుడనను గారవించిన - నీరసుడనను
గారవించిన నీతిరాజితడే ॥

## 48.

నేను వెళ్ళే మార్గము నా యేసుకే తెలియును
శోధించబడిన మీదట నేను సువర్ణమై మారెదను
హల్లెలూయ, హల్లెలూయ, హల్లెలూయ ఆమేన్

1. కడలేని కడలి తీరము - యెడమాయె కడకు నా బ్రతుకున
గురిలేని తరుణాన మెరువగా నా దరినే నిలిచేవా నా ప్రభూ॥

2. జలములలో బడి నే వెళ్ళినా - అవి నా మీద పారవు
అగ్నిలో నేను నడిచినా - జ్వాలలు నను కాల్చజాలవు ॥



3. విశ్వాస నావ సాగుచు - పయనించు సమయాన నా ప్రభు
సాతాను సుడిగాలి రేపగా - నాయెదటే నిలిచేవా నా ప్రభు ॥

## 49.

త్రాహి మాం క్రీస్తు నాథ - దయఁజూడ రావే = నేను - దేహి
యనుచు నీ పాదములే - దిక్కుగాఁజేరితి నిపుడు

1. గవ్వ చేయరాని చెడ్డ - కర్మేంద్రియాధీనుఁడనై - రవ్వ
పాలై నే నెంతో - నెవ్వఁబొందితిఁ - త్రవ్వుచున్న కొలది ఁ
పెరుగుఁ - దరగదు నా పాప రాశి - యివ్విధమున ఁ
జెడిపోతినే - నేమి సేతు నో హో హో హో ॥

2. నీ యందు భయభక్తులు లేని నిర్లజ్జాచిత్తముఁ బూని -
చేయరాని దుష్కార్యములు - చేసినాఁడను = దయ్యాల రాజు
చేతిలోఁజేయి వేసి వాని పనులఁజేయ సాగినే నిబ్బంగిఁ
జెడిపోయితి నే నయ్యయ్యయ్యో ॥

3. నిబ్బర మొక్కించుకైన - నిజము రవ్వంతైన లేక - దబ్బర
లాడుటకుము - త్రాత నైతిని = అబ్బురమైన ఘోర పా -
పాంధకార కూపమందు - దబ్బున బడిపోతి నయ్యో -
దారి చెడి నేనబ్బబ్బబ్బా ॥

4. నిన్నుఁజేరి సాటిలేని - నిత్యానంద మందఁబోవు -
చున్నప్పుడు నిందలు నా-కెన్ని చేరినా = చిన్నదనము
లేకుండా నీ-వే నా మదికి ధైర్యమిచ్చి - యన్నిట రక్షించి
తివి నా-యన్న నీకు స్తోత్ర మహహా ॥

## 50.

### క్రీస్తు మరణము

మనకై యేసు మరణించె మన పాపముల కొరకే
నిత్యజీవము నిచ్చుటకే సత్యుండు సజీవుండాయె ॥

1. తృణీకరింపబడె విసర్జింపబడెను
దుఃఖ క్రాంతుడాయె వ్యసనముల భరించెను ॥

2. మన వ్యసముల వహించెన్ మన దుఃఖముల భరించెన్
మన మెన్నిక చేయకయే మన ముఖముల త్రిప్పితిమి ॥

3. మన యతిక్రమముల కొరకు మన దోషముల కొరకు
మన నాధుడు శిక్షనొందె మనకు స్వస్థత కలిగె ॥

4. గొఱ్ఱెల వలె తప్పితిమి పరుగిడితిమి మన దారిన్
అరుదెంచె కాపరియై అర్పించె ప్రాణమును ॥

5. దౌర్జన్యము నొందెను బాధింపబడెను
తన నోరు తెరువలేదు మనకై క్రయధన మీయన్ ॥

6. ఎదిరింప లేదెవరిన్ లేదే కపటము నోట
యెహోవా నలుగ గొట్టెన్ మహావ్యాధిని కలిగించెన్ ॥

7. సిలువలో వ్రేలాడెన్ సమాధిలో నుండెను
సజీవుండై లేచెన్ స్తోత్రము హల్లెలూయ ॥

## 51.

నా ప్రభువా నా దేవా నా కొరకే మరణించితివా నా ప్రభువా ॥

1. నీ జననమున ఆకాశమందు - వెలుగు ప్రకాశించె
నీ మృతిలో ఈ విశ్వముపైని - చీకటి తెరలుదిగె ॥



2. నీ మరణమును గాంచిన ప్రకృతి ఎంతో విలపించే
నీతి సూర్యుడా నిను గనలేక సూర్యుడు మరుగాయే ॥

3. నీ సిలువే నా ఆత్మకు శాంతి అదియే నా కాంతి
నీ సిలువే నా జీవిత గ్యమం అదియే నా సహనం ॥

## 52.

### రాజులకు రాజైన యేసు

రాజులకు రాజైన యీ మన విభుని పూజసేయుటకు రండి
యీజయ శాలి కన్న మనకింక రాజెవ్వరును లేరని ॥

1. కరుణగల సోదరుండై యీయన ధరణి కేతెంచె నయ్యా
తిరముగ నమ్మికొనిన మన కొసగు బరలోక రాజ్యంబును॥

2. నక్కలకు బొరియలుండె నాకాశ పక్షులకు గూళ్ళుండెను
ఒక్కింత స్థలమైనను మన విభుని కెక్కడ లేకుండెను ॥

3. అపహాసముల సేయుచు నాయన యాననముపై నుమియుచు
గృప మాలిన సైనికులందరు నెపములెంచుచు గొట్టిరి ॥

4. కరమునందొక్క రెల్లు పుడకను దిరముగ నునిచి వారల్
ధరణి పతి శ్రేష్టుడా నీ కిపుడు దండమనుచును మ్రొక్కిరి ॥

5. ఇట్టి శ్రమలను బొందిన రక్షకుని బట్టుదలతో నమ్మిన
నట్టహాసము తోడను బరలోక పట్టణంబున జేర్చును ॥

6. శక్తిగల రక్షకుండై మనకొరకు ముక్తి సిద్ధము జేసెను
భక్తితో ప్రార్థించిన మనకొసగు రక్తితో నా ముక్తిని ॥

7. త్వరపడి రండి రండి ఈ పరమ గురుని యొద్దకు మీరలు
దరికి జేరిన వారినీ ఈ ప్రభువు దరుమడెన్నడు దూరము ॥

## 53.

### క్రీస్తు విజయము

విజయగీతముల్ పాడరే క్రీస్తుకు జయ విజయగీతముల్
పాడరే వృజినమంతటి మీద విజయమిచ్చెడు దేవ
నిజకుమారుని నామమున్ హృదయములతో
భజన జేయుచు నిత్యమున్ ॥

1. మంగళముగ యేసుడే మనకు రక్షణ శృంగమై మరినిల్చెను
నింగిన్ విడిచి వచ్చెను శత్రుని యుద్ధరంగమందున గెల్చెను
రంగు మీరగదన రక్తబలము వలన పొంగు నణగ జేసెను
సాతానుని బల్ కృంగ నలిపి చీల్చెను ॥

2. పాపముల్ దొలగింపను మనలను దన స్వరూపంబునకు
మార్చను-శాపం బంతయు నోర్చెను దేవుని న్యాయకోపమున్
భరింయించెను - పాపమెరుగని యేసు పాపమై మనకొరకు
పాపయాగము దీర్చెను దేవుని నీతిన్ ధీరుండై నెరవేర్చెను ॥

3. సిలువ మరణమునొందియు మనలను దనకై గెలువన్ లేచిన
వానికి - చెలువుగన్ విమలాత్ముని ప్రేమను మనలో నిలువన్
జేసిన వానికి - కొలువు జేతుమేగాని ఇలను మరువక వాని
సిలువమోయుచు నీ కృపా రక్షణ చాలవిలువ గలదనిచాటుచు॥

## 54.

క్రీస్తే సర్వాధికారి - క్రీస్తే మోక్షాధికారి
క్రీస్తే మహోపకారి - క్రీస్తే ఆ సిల్వధారి ॥



1. ముక్తి విధాతనేత - శక్తి నొసంగు దాత
భక్తి విలాప శ్రోత - పరమందు వీడెగాన ॥

2. దివ్య పథంబు రోసి - దైవంబు తోడు బాసి
దాసుని రూపు దాల్చి - ధరణికేతెంచె గాన ॥

3. శాశ్వత లోకవాసి - సత్యామృతంపురాశి
శాపభారంబు మోసి - శ్రమల సహించెగాన ॥

4. సైతాను జవము గూల్చన్ పాతాళమునకు బంపన్
మర్త్యాళి భయము దీర్పన్ - మరణంబు గెలిచె గాన ॥

5. పరమందు దివ్యజులైన - ధరయందు మనుజులైన
ప్రతి నాలుక మోకాలు - ప్రభునే భజించు గాన ॥

6. ఈ నామమునకు మించు - నామంబు లేదటంచు
యెహోవా తండ్రి యేసున్ - హెచ్చించినాడు గాన ॥

## 55.

గీతం గీతం జయ జయ గీతం - ఎలుగెత్తి పాడెదము
యేసురాజు లేచెను హల్లెలూయ - జయమార్భటించెదము

1. చూడు సమాధిని మూసిన రాయి - దొరలింపబడెను
అందువేసిన ముద్ర కావలి నిల్చెనా - దైవసుతుని ముందు?

2. వలదు వలదు ఏడువ వలదు - వెళ్ళుడి గలిలయకు తాను
చెప్పిన విధమున తిరిగి లేచెను - పరుగిడి ప్రకటించుడి ॥

3. అన్న కయఫవారల సభయు - అదరుచు పరుగిడిరి
ఇంక దూతగణముల ధ్వనిని-వినుచు వణుకుచు భయపడిరి॥

4. హృదయముల్ తెరచి చక్కగ - కీర్తించుడి ప్రభువును
మీ ఆత్మ సత్యరాగము - లెత్తి ఆరాధించుడి ॥

## 56.

ప్రియయేసురాజ నీరాక కొరకై
నేనెదురు చూచుచుంటినో ఓ............ ఓ..........
నా ఆశతీర - నా కన్నులార నేనెపుడు నిను చూతునో

1. మేఘములపై యేసు బూరధ్వనితో పిలిచే
ఆ దినము ఎపుడొచ్చునో ఓ....... ఓ......... ధరణిలో నాయాత్ర
ముగియించే నే పరమపురి చేరే దినమెప్పుడో ॥

2. బంగారు వీధులలో శృంగారముగా తిరిగే
ఆ దినము ఎప్పుడొచ్చునో ఓ...... ఓ..... పండ్రెండు
గుమ్మముల పట్టణములో నా ప్రభుతో-హర్షించే దినమెప్పుడో॥

3. కోట్లదూతల మధ్య కొలువులో నా ప్రభుతో
కలిసుండే దినమెప్పుడో ఓ...... ఓ..... భక్తకోటి జనుల
బృందముతో నేజేరి స్తుతియించే దినమెప్పుడో ॥

## 57.

ప్రియయేసు నిర్మించితివి ప్రియమార నా హృదయం
ముదమార వసియించు నా హృదయాంత రంగమున ॥

1. నీ రక్త ప్రభావమున నా పాప హృదయంబును
పవిత్ర పరచుము తండ్రీ ప్రతిపాపమును కడిగి ॥

2. అజాగరూకడనైతి నిజాశ్రయమును విడచి
కరుణారసముతో నాకై కనిపెట్టితివి తండ్రి ॥



3. వికసించె విశ్వాసంబు వాక్యంబును చదువగనే
చేరితి నీదు దారి కోరి నడిపించుము ॥

## 58.

### దేవుని ఆశ్రయము

దేవుడే నాకాశ్రయంబు దివ్యమైన దుర్గము
మహావినోదు డాపదల సహాయుడై నన్ బ్రోచును
॥అభయ మభయ మభయ మెప్పుడానంద
మానంద మానందమౌగ॥

1. పర్వతములు కదిలిన నీ - యుర్విమారు పడినను
సర్వమున్ ఘోషించుచు నీ - సంద్ర ముప్పొంగినను ॥

2. దేవుడెప్డు తోడుగాక - దేశము వర్ధిల్లును - ఆ
తావు నందు ప్రజలు మిగుల - ధన్యులై వసింతురు ॥

3. రాజ్యముల్ కంపించిన - భూ - రాష్ట్రముల్ ఘోషించిన
పూజ్యుడౌ యెహోవా వైరి - బూని సంహరించును ॥

4. విల్లు విరుచు నాయన తెగ - బల్లెము నఱకు నాయన
చెల్ల చెదరజేసి రిపుల - నెల్లద్రుంచు నాయనే ॥

5. పిశాచి పూర్ణబలము నాతో - బెనుగులాడజడియును
నశించి శత్రుగణము దేవు - నాజ్ఞవలన మడియును ॥

6. కోటయు నాశ్రయమునై యా - కోబుదేవుడుండగ
ఏటికింక వెరవ వలయు - నెప్డు నాకు బండుగ ॥

**59.**

నీవుతోడై యున్న జాలు - యేసు నిత్యము నాకది మేలు
నీవు ధరణి నుండు - నీచపాపుల నెల్ల
గావ ప్రేమ వచ్చి - ఘన ప్రాణమిడినట్టి ॥

1. నినుబోలు రక్షకుండేడి - క్రీస్తునను బోలు పాతకుండేడి
నిను నమ్మువారలకు - నీ వొసగు చుందువు
దనర పాపక్షమ - దయచేత నిలలోన

2. నీపాటిబలవంతుడేడి - ప్రభు- నాపాటి దుర్భలుండేడి
కాపాడుచుందువు - కలకాలము నీవు
నీ పాద సేవకుల - నీ నేర్పు రంజిల్ల

3. నీవంటి యుపకారి - యేడి - కర్తనావంటి కడుదీనుండేడి
జీవులకును గల్గు - జీవంబు లిచ్చుచు
జీవాధారములొసగి - జీవుల బ్రోచెడి

4. నీవంటి ధనవంతుడేడి - యేసునావంటి ధనహీనుండేడి
ప్రోవులై యున్నవి - యీవులు నీయందు
నీవు వాని నొసంగి - నిరతంబు ననుగావు ॥

**60.**

యెహోవా నా కాపరి నేనాయన స్వాస్థ్యంబును
నాకు నేను చెందను, నా జీవమా నీకు దిగులేలనే ॥యెహోవా॥

1. నరులెల్ల నను చీల్చ ఏతెంచినా యెహోవాయే
నాదు శరణందును యెహోవా అరచేతిలో నేను దాగెదన్-
బ్రతుకంత యెహోవా ఘనకీర్తి పాడెదన్ ॥నా జీవమా॥



2. తను వెల్ల శ్రమచే చితికి పోయినా-నావైరులే నన్నుపహసించినా
త్వరలోనే ధర వీడి పరలోక మేగెదన్
నా స్వామినే నేను కనులార గాంతును॥నా జీవమా॥

**61.**

కాలాలు మారినగాని యేసు మారడు
తరతరాలు మారిన యేసుని ప్రేమ మారదు

1. గర్భమునా పుట్టిన మొదలు-తల్లివడిలో నున్నది మొదలు
కడవరకు మోసే ప్రేమది-ముదమార పిలిచే ప్రేమది ॥

2. నింగి నేల మారిన గాని-పర్వతాలు తొలిగినగాని
కడవరకు నిలిచే ప్రేమది- కలుషములు తుడిచే ప్రేమది ॥

**62.**

నా హృదయము చిన్నదోనె -చిన్నదోనే వంటిది
తిన్నగాను మోక్షమునకు- ప్రభువు నడిపించును

1. నాదు హృదయము నందు యేసు నావికుడైయుండగా
గాలివాన రేగి నప్పుడు - భయపడక నుందును ॥

2. దోనె త్రిప్పెడి చుక్కాని - ప్రభువు కప్పగింతును
నేను నడిపించలేను - దారి నేను ఎరుగను ॥

3. యేసు ప్రభువు దోనెలోనే - మునగనీయకుండును
ఎట్టికీడు నెపుడు నాకు - సంభవింపనీయడు ॥

## 63.

ఆత్మ స్వరూపియగు యెహోవా దేవుని
ఆత్మతో సత్యముతో ఆరాధింతుము
పూజ్యనీయుడు బహుకీర్తనీయుడు
పరిశుద్ధుడు స్తుతికి పాత్రుడు

1. సర్వసృష్టికి సొంతవాడాయెనే
సర్వజనులకు తండ్రియు ఆయనే
సకల ఆశీర్వాదములకు కర్తను
సన్నుతించుమో ప్రియ సంఘమా ॥

2. శాశ్వత రాజ్యమునకు రాజు ఆయనే
సర్వసైన్యములకు అధిపతి ఆయనే
సాటిలేని నిత్యుడైన సత్యదేవుని
స్తోత్రగీతముల్ పాడుమో సంఘమా ॥

3. దారితప్పి దూరస్థులమైన మనలను
క్రీస్తునందు సమీపస్తులను జేసెను
కరుణా సంపన్నుడైన దేవదేవుని
కీర్తించుము కొనియాడుమో సంఘమా ॥

## 64.

ప్రభుతన చెంతకు బిలచుచుండగా - పరుగునరా
ప్రియ సోదరుడా - ప్రభువే నీకు మార్గమురా ॥

1. మార్గము సత్యము జీవమైయున్న-ప్రభుని మదిలో
నిలుపుమురా పాపమునంత పారద్రోలును-
పరము నొసగి నినుగాచునురా ॥



2. కన్నతల్లి పాలిచ్చుట కొకవేళ - మరచిన మరుచును నిజమేరా
కంటికి రెప్పగా నినుగాచెడి ప్రభు-కలనైనా నినుమరువడురా॥

3. మన మందరము ఆయన మేపెడి-మందగొఱ్ఱెలమని
మరువకురా తప్పిపోయిన ఒక్క గొఱ్ఱెను-
వెదుకగా వచ్చిన దేవుడురా ॥

## 65.

నేడే రక్షణ ఆనందము నొందుదం
యేసు ప్రేమను కనులార చూచెదం
॥ హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ
హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ ॥

1. సమయం లేదనే - సాకుల మానెదం
చక్కని దేవుని ప్రక్కకు చేరెదం ॥

2. పాపం మానెదం - కోపం విడిచెదం
తిట్టులు మానెదం - తిరుగుడు ఆపెదం ॥

3. మలిన వస్త్రముల్ - మార్చబడును
మహిమ వస్త్రముల్ - ఆ యేసుడు మనకిచ్చున్ ॥

4. పాపపు జీవితము - పాతిపెట్టెదం
బాప్తిస్మము ద్వారా - రక్షణ పొందెదము ॥

## 66.

రండి యెహోవాను గూర్చి - ఉత్సాహ గానము చేసెదము
ఆయనే మన పోషకుడు - నమ్మదగిన దేవుడని

1. కష్టనష్టము లెన్నున్న పొంగు సాగరామెదురైన
ఆయనే మన ఆశ్రయం యిరుకులో ఇబ్బందులలో ॥

2. త్రోవతప్పిన వారలను చేరదీసె నాధుడని
నీతిసూర్యుడు ఆయనే - నిత్యము స్తుతి చేయుదము ॥

3. విరిగి నలిగిన హృదయముతో - దేవదేవుని సన్నిధిలో
అనిశము ప్రార్థించిన కలుగును ఈవులు మనకెన్నో ॥

## 67.

యెహోవా నీ నామము ఎంతో బలమైనది ॥

1. మోషే ప్రార్థించగా మన్నాను కురిపించితివి
యెహోషువ ప్రార్థించగా సూర్యచంద్రుల నాపితివి ॥

2. నీ ప్రజల పక్షముగా యుద్ధములు చేసిన దేవా
అగ్నిలో పడవేసినా భయమేమి లేకుండిరి ॥

3. సింహాల బోనైనను సంతోషముగా వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే రక్షించే నీ హస్తము ॥

4. చెరసాలలో వేసిన సంకెళ్ళు బిగియించినా
సంఘము ప్రార్థింపగా సంకెళ్ళు విడిపోయెను ॥

5. పౌలు సీలను బంధించి చెరసాలలో వేసిన
పాటలతో ప్రార్థింపగా చెరసాల బ్రద్దలాయెన్ ॥

6. మానవుల రక్షణకొరకై తన ప్రియ కుమారుని
లోకమునకు పంపించగా ప్రకటించే నీ వాక్యము ॥



## 68.

యేసు నామమే పావనము ప్రభుయేసే రక్షణ కారణము
మనుజాళి పాపము తీరగా మరణాబ్ధి తీరము చేరగా
శ్రీ యేసు మాకు దారికదా ॥

1. స్వామి యేసుమాలో తన ప్రేమ నిలుపగా
ఎనలేని ఈవిగా తన మేను బలియిడలేదా ॥

2. పాపఘోరతాప తతిబాపె కరుణతో
చేయిజూపె ప్రేమతో తన ప్రాపు మన కిడలేదా ॥

3. రక్తసిక్త బాట మన ముక్తి పథముగా
అనురక్తి జూపగా మనపాలి రక్షకుడాయె గదా ॥

4. నేడు యేసురాజు మనతోడు నడువగా
కొనియాడి వేడుచు దివి ప్రేమ నిలుపుము వేగ ॥

## 69.

**రక్షణ మార్గము**

క్రొత్త నిబంధన రక్షణ మార్గము - తత్తరపడకను వినరండి
ఉత్తమ మార్గము యుర్వీతలమున-చిత్తములలరగజేకొనుడి॥

1. యేసునిగూర్చిన వాక్యమే సత్యము-యేసు సువార్తను వినవలెను
వాసిగ సత్యము స్వతంత్రులుగా-జేసి ప్రశాంతిని జేకూర్చున్॥

2. వినిన సువార్తను విశ్వసించియు-వినయ విధేయత జూపవలెన్
విశ్వాసులు దేవుని కిష్టులుగా-విశ్వంబున వర్ధిల్లెదరు ॥

3. పాపముకై పరితాపము నొందియు-పాప విసర్జన చేయవలెన్
పాపహరణకై ప్రాణమొసంగిన-ప్రభుక్రీస్తునికృపబడయవలెన్॥

4. సూటిగ యేసు దేవుని సుతుడని-నోటితో నొప్పుకొనవలెను
నీటుగ రక్షణనిడు శ్రీయేసుని-నిరతము నోటబాడవలెన్ ॥

5. పాపక్షమాపణ కొరకై విధిగా-బాప్తిస్మమును పొందవలెన్
పరిశుద్ధాత్మను వరదానము ప్రతివిశ్వాసియు బడయదగున్॥

6. సరిగను క్రీస్తు సంఘమునందు-సభ్యులుగామని సాగవలెన్
తిరముగ క్రైస్తవ తీరునుదెల్పుచు-పరులకు రక్షణ గరపవలెన్॥

## 70.

### (చాయ : యేసునాథ కథాసుధారస మిదిగో)

యేసుక్రీస్తుని దివ్యవార్తన - యేదియని మీరడుగరే
వేద వాక్యములోనే గలదది - వెదకి చూడుము సోదరా ॥

1. నీతి మంతుడు లేడు నిలలో - నిజముగా మది దెలియరే
వేద వాక్యము జెప్పుచుండగ వాదమెందుకు సోదరా ॥

2. దైవ యాజ్ఞల మీర పాపము - దైవచింతన లేకయు
చేయవలసిన మేలు మానుట చాల పాపము తెలియరే ॥

3. పాపమునకు జీతంబు మరణము-ప్రాప్తమాయెను నిజముగా
దేహయాత్మలు రెండు నిస్సం- దేహముగా నశియించును ॥

4. వినుము శ్రద్ధగ దైవవాక్కులు విశ్వసింపను దేవుని - ప్రభుని
విశ్వసించు వారలె - ప్రియులు మెండుగా ధరణిలో ॥

5. మారుమనస్సును బొంది పాపము - జారవిడువుడి దేవుని
మాటలే వినమరలు హృదయము-మలినమంతటినుండియున్॥

6. పతితుల రక్షింప యేసుడు ప్రాణమిడి మరిలేచెను-మదిని
విశ్వసించి లోకము - యెదుట జెప్పుము నోటను ॥



7. నమ్మి బాప్తిస్మంబు నొందెడు నరుల కిడు ప్రభు రక్షణన్
నమ్మనొల్లని వారె నిజముగ నరకమున పాలౌదురు ॥

8. చావు భూస్థాపనయు క్రీస్తుతో సరిగ పునరుత్థానమే
సరసమగు భావంబు బాప్తిస్మములో గలదని దెలియరే ॥

9. క్రీస్తును ధరియింప బాప్తిస్మంబే - మార్గమని తెలియరే
క్రీస్తునందలి వాడు నూతన - సృష్టియని మది దెలియరే ॥

## 71.

### మనుజావతారుడైన క్రీస్తు

వినరే యో నరులారా వీనులకింపు మీర మనల రక్షింప
క్రీస్తు మనుజావతారుడయ్యె వినరే- అనుదినమును దేవుని
తనయుని పదవనజంబులు మనమున నిడికొనుచును ॥

1. నరరూపు బూని ఘోర నరకులారా రమ్మని దురితము
బాపుదొడ్డ దొరయౌ మరియా వరపుత్రుడు కర మరు దగు
కల్వరి గిరిదరి కరిగి రయంబున ప్రభు కరుణను గనరే ॥

2. ఆనందమైన మోక్ష మందరి కియ్య దీక్షబూని తన మేని సిలువ
మ్రాను నణచి మృతిబొందెను దీనదయాపరుడైన మహాత్ముడు
జానుగ యాగము సలిపిన తెరంగిది ॥

3. పొందుగోరిన వారి విందా పరమోపకారి యెందరెందరి బరమా
నందపద మొందగ జేసెను అందమునన్ దన
బొంది సురక్తము జిందెను భక్తుల డెందము గుందగ ॥

4. దురితము లణపవచ్చి మరణమై తిరిగి లేచి నిరత మోక్షానంద
సుందర మందిరమున కరుదుగ జనె బిరబిర మన
మందర మా కరుణా శరనిధి చరణమె శరణని పోదము ॥

## 72.

సాటిలేనిది యేసుని రక్తము పాపమును కడుగును
ప్రియుడా పాపమును కడుగును ॥

1. చూడుము సోదరా దేవుడు ఎంతో ప్రేమించె ఈ జగతిన్
ప్రియుడా ప్రేమించే ఈ జగతిన్ - సిలువలో ప్రాణము
నర్పించునట్లు యేసుని పంపెను ప్రియుడా యేసుని పంపెను॥

2. వినుము సోదరా ప్రభుయేసు క్రీస్తుని పరలోక వార్తను
ప్రియుడా పరలోక వార్తను - ఉన్నతమైన పరలోక
ప్రేమను చాటించుచుంటిమి ప్రియుడా చాటించుచుంటిమి॥

3. లోకమున కరుదెంచి క్రీస్తు ప్రభువు ప్రాణము బలిగా నిచ్చెన్
ప్రియుడా ప్రాణము బలిగా నిచ్చెన్ - లోకపాపమెల్ల సిలువలో
మోసి తొలగించె శాపము ప్రియుడా తొలగించె శాపమున్ ॥

4. యేసుని నీవు క్షమియించుమని వేడు విరిగిన హృదయముతో
ప్రియుడా విరిగిన హృయముతో - యేసుని అమూల్యరక్త
ధారలే కడుగును పాపమెల్ల ప్రియుడా కడుగును బాపమెల్ల ॥

5. గతించుచున్నది స్వల్ప జీవితము శీఘ్రముగా రమ్ము
ప్రియుడా శీఘ్రముగా రమ్ము - నమ్మి బాప్తిస్మము పొంది
నీవు రక్షణ పొందుము ప్రియుడా రక్షణ పొందుము ॥

## 73.

రండి సువార్త సునాదముతో రంజిలు సిలువ నినాదముతో
యేసుని జీవపు వాక్యముతో ప్రభుయేసు దయానిధి సన్నిధికి॥



1. యేసే మానవజాతి వికాసం - యేసే మానవ నీతి విలాసం
యేసే పతిత పావన నామం భాసుర క్రైస్తవ శుభనామం ॥

2. యేసే దేవుని ప్రేమ స్వరూపం - యేసే సర్వేశ్వర ప్రతిరూపం
యేసే ప్రజాపతి పరమేశం ఆశ్రిత జనముల సుఖవాసం ॥

3. యేసే సిలువను మోసిన దైవం - యేసే ఆత్మల శాశ్వత జీవం
యేసే క్షమాపణ అధికారం దాసుల ప్రార్థన సహకారం ॥

4. యేసే సంఘములో మనకాంతి - యేసే హృదయములో ఘన
కాంతి యేసే కుటుంబ జీవనజ్యోతి పసిపాపల దీవెనమూర్తి॥

5. యేసే జీవన ముక్తికి మార్గం యేసే భక్తుల భూతల స్వర్గం
యేసే ప్రపంచ శాంతికి సూత్రం వాసిగ నమ్మిన జనస్తోత్రం॥

## 74.

యేసయ్య నామం - ప్రీతిగల నామం
సాటిలేని నామం - మధుర నామం ॥

1. పాపము పోవును - భయమును పోవును
పరమ సంతోషము - భక్తుల కీయును ॥

2. పరిమళతైలము - యేసయ్యానామం
భువిలో సువాసన - వీచెడి నామం ॥

3. పరమ భువిలో - మేలైన నామం
సైన్యాధిపతియగు - యేసయ్య నామం ॥

4. నిన్న నేడు - మారని నామం
నమ్మినవారి - చెయ్యి విడువని నామం ॥

5. మోకాళ్ళన్నియు - వంచెడి నామం
సూటిగ ఒకటిగ - ప్రకాశించె నామం ॥

6. సాతాను సేనను - జయించిన నామం
పాప పిశాచిని - తరిమెడు నామం ॥

## 75.

ఎంతో మధురము - యేసు నామము
జుంటెతేనే ధారలుకన్నా మధురాతి మధురము

1. పాపిగా నీవుంటే తెలియదు ఆ మధురము
పరిశుద్ధులకే - ఆ అనుభవము సుమధురము
రుచిచూచి ఎరిగితిని - క్రీస్తు నామ మధురము
రక్షణానందమిచ్చు - రమ్యమైన నామము ॥

2. పరిమళ వాసనగాను మార్చేటి నామము
పాప దుర్వాసనను - పోగొట్టు నామము
ప్రాణమునే క్రయధనముగా నిచ్చిన ఘన నామము
పరమ పురము చేర్చును పావనుని నామము ॥

3. శాంతి సమాధానములు నిచ్చేటి నామము
సర్వకృపానిధియగు శ్రీ యేసుని నామము
రక్షణిచ్చు శక్తిగల బలమైన నామము
సత్యము మార్గము - జీవము గల నామము ॥

4. మేలిమి బంగారు కన్న - కోరదగిన నామము
మహిలో మహా మహిమలెన్నో చేసి చూపిన నామము



మృత్యువునే జయించిన మహిమాన్విత నామము
మరణభయము తొలగించును మన యేసుని నామము ॥

## 76.

హే ప్రభుయేసు హే ప్రభుయేసు హే ప్రభు దేవసుతా
సిల్వధరా పాపహరా శాంతికరా ॥

1. శాంతి సమాధానాధిపతి స్వాంతములో ప్రశాంత నిధి
శాంతి స్వరూపా జీవనదాతా శాంతి సువార్త నిధి ॥

2. పలుకులలో నీ శాంతికథ తొలకరివానగ కురిసెగదా
మలమల మాడిన మానవ హృదయము కలకలలాడెగదా ॥

3. కాననతుల్య సమాజములో హీనతజెందెను మానవత
మానవమైత్రిని సిల్వపతాకము దానము జేసెగదా ॥

4. ఖాళీ సమాధిలో మరణమును ఖైదిగ జేసిన నీవెగదా
ఖలమయుడగు సాతానుని గర్వము ఖండన మాయెగదా ॥

5. కలువరిలో నీ శాంతి సుధా సెలయేరుగ ప్రవహించెగదా
కలుషయెడారిలో కలువలు పూయుట సిలువ విజయము గదా॥

## 77.

యేసే మోక్షము యేసే మార్గము-యేసే జీవము యేసే దైవము॥

1. మానవజాతి పాపం - మాన్పెను యేసు రక్తం
ప్రభుయేసు తేజం - పరలోక రాజ్యం
ప్రతిపాపి హృదయం - వసియించు నిత్యం ॥

2. దేవుని తోడు బాసి - దేవుని మరచె మనిషి
నరకాగ్ని పాలై - నశియించు వారిన్

నజరేతువాడే - రక్షించునేడే ॥

3. చీకటి లోకమేల - లోకపు మోహమేల
ప్రియులారా రండి - ప్రభుయేసు చేర
ప్రాప్తించు సుఖము - పరలోక భాగ్యము ॥

78.

### ప్రేమ మూర్తియైన యేసు

ప్రేమామృతధారలు చిందిన మన యేసుకు సమమెవరు
ప్రేమయే తానై నిలిచి ప్రేమోక్తులనే పల్కి
ప్రేమతో ప్రాణము బెట్టి ప్రేమనగరికి చనియె ॥

1. నిశ్చలమైన ప్రేమ మూర్తికి ఇలలో తావేది
ప్రేమద్రోహులే గాని ప్రియమున జేరరువాని
చేరిన చెలికాడగురా సమయమిదే పరుగిడరా ॥

2. ఎంత ఘోరపాపాత్ముని యైన ప్రేమించును రారా
పాపభారముతో రారా పాదములపై బడరా
పాపుల రక్షకుడేసు తప్పక నిను రక్షించున్ ॥

3. ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేసెదవేలా
రక్షణ దినమిదియేరా తక్షణమే కనుగొనరా
ఇదియే దేవుని వరము ముదమారగ జేకొనుము ॥

79.

ఎన్ని తలచినా - ఏది అడిగినా జరిగేది నీ చిత్తమే
ప్రభువా జరిగేది నీ చిత్తమే నీ దీవెనకై వేచియుంటిని



నా ప్రార్థన ఆలకింపుమా ప్రభువా నా ప్రార్థన ఆలకింపుమా॥

1. నీ తోడులేక - నీ ప్రేమ లేక ఇలలోన ఏ ప్రాణి నిలువలేదు
అడవి పువ్వులే నీ ప్రేమ పొందగా మా ప్రార్థన ఆలకించుమా॥

2. నా యింటి దీపం నీవే అని తలచి నా హృదయం నీ కొరకు
పదిలపరచితి ఆరిపోయిన నా వెలుగు దీపము వెలిగించుము
నీ ప్రేమతో ప్రభువా వెలిగించుము నీ ప్రేమతో ॥

3. ఆపదలు నన్ను వెన్నంటియున్నా నా కాపరి నీవై నన్నాదుకొంటివి
లోకమంతయు నన్ను విడచిన నీ నుండి వేరుచేయవు
ప్రభువా నీ నుండి వేరుచేయవు ॥

80.

వందనం బొనర్తుమో ప్రభో ప్రభో వందనం బొనర్తుమో ప్రభో
ప్రభో - వందనంబు తండ్రి తనయ శుద్ధాత్ముడా
వందనంబులందుకో ప్రభో ॥

1. ఇన్ని నాళ్ళు ధరను మమ్ము బ్రోచియు
కన్న తండ్రి మించి యెపుడు గాచియు ఎన్నలేని దీవెన లిడు
నన్న యేసువా-యన్ని రెట్లు స్తోత్రము లివిగో ॥

2. దేవ మాదు కాలు సేతు లెల్లను - సేవ కాళి తనువు
దినము లన్నియు నీ వొసంగు వెండి పసిడిజ్ఞాన మంతనీ
సేవకై యంగీకరించుమా ॥

3. కోత కొరకు దాస జనము నంపుము
ఈతరి మాలోటు పాట్లు దీర్చుము
పాతకంబు లెల్ల మాపి భీతి బాపుము

ఖ్యాతి నొందు నీతి సూర్యుడా ॥

4. క్రీస్తు సంఘము పెద్ద చేసి పెంచుము
నీ సువార్త చెప్ప శక్తి నీయుము
మోసపుచ్చు అంధకార మంత ద్రోయుము
యేసు కృపన్ కుమ్మరించుము ॥

## 81.

యెహోవా నా మొరలాలించెను - దన మహాదయను
నను గణించెను అహర్నిశల దీనహీనుడగు నా దుహాయనెడు
ధ్వని గ్రహించి మనిపెను ॥

1. పిశాచి కడిమిబడగొట్టెను - దనవశాన నను నిలువబెట్టెను
ప్రశాంత మధుర సువిశేష వాక్కుల
నిశాంతమున జేర్చి సేద దీర్చెను ॥

2. మదావళముబోలు నామదిన్ -దన ప్రదీప్త వాక్యాంకుశాహతిన్
యధేచ్ఛలన్నిటి గుదించి పాపపు-
మొదల్ తుదల్ నరికి దరికి జేర్చెను ॥

3. అనీతి వస్త్రమెడలించెను - యేసునాధు రక్తమున ముంచెను
వినూత్న యత్న మెదనూనియెన్నడు -
గనన్ వినన్ ప్రేమ నాకు జూపెను ॥

4. విలాపములకు జెవినిచ్చెను - శ్రమ కలాపములకు సెలవిచ్చెను
శిలా నగము పైకిలాగినను సుఖ -
కళావళుల్ మనసులోన నిలిపెను ॥



5. అగణ్యపాపియని త్రోయక - నన్ను గూర్చి తన సుతుని
దాచక తెగించి మృతి కొప్పగించి పాపపు -
నెగల్ దిగుల్ సొగసుగా నణంచెను ॥

## 82.

### యేసు చాలును

పరమ జీవము నాకు నివ్వ - తిరిగి లేచెను నాతో నుండ
నిరంతరము నను నడిపించును
మరలవచ్చి యేసు కొనిపోవును ॥

**॥యేసు చాలును, యేసు చాలును - ఏ సమయమైన**
**ఏ స్థితికైన నా జీవితములో యేసు చాలును ॥**

1. సాతాను శోధన అధికమైన - సొమ్మసిల్లక సాగివెళ్ళెదను
లోకము శరీరములాగినను - లోబడక నేను వెళ్ళెదను ॥

2. పచ్చికబయలలో పరుండజేయున్ శాంతిజలము చెంత నడిపించును
అనిశము ప్రాణము తృప్తిపరచున్ మరలవచ్చి యేసు కొనిపోవును

3. నరులెల్లరు ననువిడచినను - శరీరము కృళ్ళి కృషించినను
హరించెనన్ నా ఐశ్వర్యము - విరోధివలె నను విడచినను ॥

## 83.

ఆత్మ స్వరూపి అనంతవాసి
అందుకో నా స్తుతి-సన్నుతింతు నీ కీర్తిన్ ॥

1. నీ సుతునిబోలి నేను జీవింప నిత్యత్వమందే

నీ సంకల్పమాయె నీ రూపమిచ్చి నన్ను నిర్మించితివి
అందుకే నేను పాడెదన్ - నీ ఘన నామ కీర్తిన్ ॥

2. నేను చెడిపడినపుడు నన్ను ఎడబాయక నీ సుతుని
పంపి - వెదకి రక్షించితివి నా యెడల నీ ప్రేమ కుమ్మరించితివి
అందుకే నేను పాడెదన్ నీ ఘన నామ కీర్తిన్ ॥

3. నీతి ఫలములు కలిగి నిన్ను ప్రచురింప నీ రూపముకు
మార్చి శుద్ధాత్మ నాకిచ్చి నీ రాజ్యవాసిగా యాజకునిగ చేసితివి
అందుకే నేను పాడెదన్ నీ ఘన నామకీర్తిన్

## 84.

ఎవరు భాగ్యవంతు లౌదు - రవనిలోపల = మోక్ష-వివరమైన
క్రీస్తు బోధ - చెవులొగ్గి వినువారి కన్న ॥

1. కవులు లాభ మరసి జేయు - కపటమంత్రముల్-విధులు -
దవుల బోవ దరిమి యేసు - తత్వము గొనువారి కన్న ॥

2. దీన మనస్కుల కిట్టి యుప - దేశమిచ్చెను - దివ్య = మైన
మోక్ష రాజ్యము వారి - దౌ నటంచు - ప్రభువు దెల్పె ॥

3. వృజినములకై దుఃఖించెడి - సుజనులెవ్వరో - వారు = నిజముగ
నోదార్పు బొంది - నిత్యసంతో - షితులని దెల్పె ॥

4. శాంతి నీతి కరుణల యం దా - సక్తిగలవారు - భూస్వ =
తంత్రులై పరితృప్తినొంది-దయ బడసెదరని-ప్రభువు దెల్పె॥

5. పరిశుద్ధ హృదయులు పరా - త్పరుని జూతురు -సర్వ =
నరుల సమాధాన పరచు-నరులె పరమ-జనకుని సుతులు ॥



6. నీతికొరక కాపదనొందెడి-నిశ్చలాత్ములు-వారు = ఖ్యాతిగ
పరలోక రాజ్య - ఘన సౌఖ్యము లెల్లను బడయుదురు ॥

## 85.

### పాపి ఒప్పుకోలు

పాపిని యేసుప్రభో నే పాపిని యేసుప్రభో
నీ రక్తపు ధారలచే నను కడుగుము యేసుప్రభో ॥

1. పాపము మోసితివే నా శాపము బాపితివే
నీ మహిమకు పిలిచితివే నీకు స్తోత్రము యేసుప్రభో ॥

2. చిందిన రక్తమున నేపొందితి స్వస్థతను
రానుంటిని నీదరికి మన్నించుము యేసుప్రభో ॥

3. మంటిని యేసుప్రభో కనుగొంటిని నీ కృపను
రానుంటిని నీదరికి ననుగావుము యేసుప్రభో ॥

## 86.

### పాపి మరలుట

నన్ను దిద్దుము చిన్న ప్రాయము - సన్నుతుండగు నాయనా
నీవు కన్న తండ్రి వనుచు నేను - నిన్ను జేరితి నాయనా ॥

1. దూరమునకు బోయి నీదరి - జేరనైతిని నాయనా నేను
కారు మూర్ఖపు పిల్లనై కారడవి దిరిగితి నాయనా ॥

2. మంచి మార్గము లేదు నాలో- మరణ పాత్రుడనాయనా-
నేను వంచితుండనైతినీ ప్రపంచమందున నాయనా ॥

3. చాల మారులు తప్పిపోతిని - మేలుగానక నాయనా - నా
చాల మొఱల నాలకించుము జాలిగల నా నాయనా ॥

4. జ్ఞానమంతయు పాడుచేసి - కానరైతిని నాయనా - నీవు
జ్ఞానము గల తండ్రివనుచు జ్ఞప్తి వచ్చెను నాయనా ॥
5. కొద్ది నరుడను దిద్ది నను నీ - యొద్ద జేర్చుము నాయనా - నీ
యొద్ద జేర్చి బుద్ధి జెప్పుము - మొద్దునైతిని నాయనా ॥
6. ఎక్కడను నీవంటి మార్గము - నెరుగనైతిని నాయనా - నీ
రెక్కచాటున నన్ను జేర్చి - చక్కపరచుము నాయనా ॥
7. శత్రువగు సాతాను నన్ను - మిత్రు జేయును నాయనా-ఎన్నో
సూత్రములు గల్పించెను నా నేత్రములకో నాయనా ॥
8. వాసిగానే బాపలోకపు - వాసుడనో నాయనా - నీ
దాసులలో నొకనిగా - నన్ను జేసి కావుము నాయనా ॥

## 87.

ఆరాధించెదము - ఆత్మతో నిరతము
యెహోవా దేవుని - మనమంతా
ఆనందగానము - మనసారా చేయుచు
అనుదినము కీర్తింతుము - రారాజును

1. అక్షయ నాధుడు - అద్వితీయుడు
పరిశుద్ధ దేవుడు - నిత్య నివాసియు
ఆద్యంతరహితుడు - అదృశ్య రూపుడు
అమరుడైయున్నవాడు - మన దేవుడు ॥
2. సత్య స్వరూపి సర్వోన్నతుడు
ప్రభువైన క్రీస్తుకు - తండ్రియైన దేవుడు



మహిమాన్వితుడు - మనకును తండ్రియే
పరమందు ఆశీనుడు - పూజార్హుడు ॥
3. సమస్తమునకు - జీవాధారుడై
శ్రేష్ఠ యీవులనిడు - జ్యోతిర్మయుడై
భువియందు కృపచూపు - కరుణా సంపన్నుడు
యుగములకు కర్తయే - శ్రీమంతుడు ॥

## 88.

### వాక్య శక్తి

నీ వాక్యమే - నన్ను బ్రతికించెను
బాధలలో నన్ను విడిపించెను
కృపాశక్తి - దయా శక్తి సంపన్నుడా
వాక్యమై యున్న యేసు - వందనమయ్యా

1. జిగటగల ఊబి నుండి లేవనెత్తెను
సమతల గల భూమిపై నన్ను నిలిపెను
నా పాదములకు దీపమాయెను
సత్యమైన మార్గమున నడుపుచుండెను ॥
2. పాలవంటిది - జుంటె తేనే వంటిది
నా జిహ్వకు - మహా మధురమైనది
మేలిమి బంగారుకన్నా - మిన్నయైనది
రత్నరాశులకన్నా - కోరతగినది ॥

## 89.

### తండ్రి యింటికి మరలుట

మార్గము చూపుము ఇంటికి నా తండ్రి ఇంటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము చూపించు కంటికి ॥

1. పాప మమతల చేత పారిపోయిన నాకు ప్రాప్తించే క్షామము
పశ్చాత్తాపము నొంది తండ్రి క్షమ గోరుదు పంపుము క్షేమము
ప్రభునీదు సిలువ ముఖము చెల్లని నాకు పుట్టించె ధైర్యము ॥

2. ధనమే స్వర్గంబనుచు సుఖమె సర్వంబనుచు తండ్రిని వీడితి
ధరణి భోగము లెల్ల బ్రతుకు ధ్వంసము చేసె దేవా నిను చేరితి
దేహియని నీ వైపు చేతులెత్తిన నాకు దారిని చూపుము ॥

3. దూరదేశములోన బాగుందు ననుకొనుచు తప్పితి మార్గము
తరలిపోయిరి నేను నమ్మిన హితులెల్ల తరిమె దారిద్ర్యము
దాక్షిణ్యమూర్తి నీ దయ నాపై కురిపించి ధన్యుని చేయుము ॥

4. అమ్ముకొంటిని నన్ను అధముడొకనికి నాదు ఆకలి బాధతో
అన్యాయమైపోయె పందులు సహ వెలివేయ అలవడెను వేదన
అడుగంటె అవినీతి మేల్కొనియె మానవత ఆశ్రయము చూపుము॥

5. కొడుకునే కాదనుచు గృహమే చెరసాలనుచు కోపించి వెళ్ళితి
కూలివానిగనైన నీ యింట పనిచేసి కనికరము కోరుదు
కాదనకు నా తండ్రి దిక్కెవ్వరును లేరు క్షమియించి బ్రోవుమా॥

6. నా తండ్రి ననుచూచి పరుగిడుతు ఏతెంచి నాపైబడి ఏడ్చెను
నవజీవనము గూర్చి ఇంటికి తోడ్కొని వెళ్ళి నన్ను దీవించెను
నాజీవిత కథయంత యేసుప్రేమకు ధరలోసాక్ష్యమైయుండును॥



## 90.

నిండు మనసుతో నిన్నే కొలిచేము దేవా
రెండు కనులలో నిన్నే నిలుపు కొంటిమయ్యా
పండు వెన్నెలే మాకు నీ కరుణ కాంతి ॥

1. పరిపక్వమైన మా పాపాల నెల్లబాపి
గురిలేని మా బ్రతుకునకు వెలుగు దారి చూపి
నీ ప్రేమయే జగతిని మోక్ష రాజ్యమందు నిలిపి
పోషించి సంరక్షించుము మా పాలిదైవమా ॥

2. నీ నీతి రాజ్యమును పాటింతుమయ్యా
నీ అడుగు జాడలలోన పయనింతుమయ్యా
నీ ప్రేమయే జగతిని మోక్ష రాజ్యమందు నిలిపి
పోషించి సంరక్షించుము మా పాలిదైవమా ॥

## 91.

కలుగును గాక - దేవునికి మహిమ - కలుగును గాక
కలుగు నున్నతమైన ఘన స్థలములందున - నిలకు
సమాధానం - నరుల కాయన దయ ॥

1. ప్రభువైన దేవా - పరమరాజా - సర్వపరిపాలా =
పరిపూర్ణ శక్తిగల - పరమ జనక నిన్ను - మహిని స్తుతించుచు-
మరిపొగడుచున్నాము ॥

2. మహిమపర్చుచు - ఆరాధించు - చున్నాము నిన్ను =
మహిమాతిశయమును - మదిఁదలంచియు నీకు- మహిని
మా స్తుతి కృతజ్ఞత నిచ్చుచున్నాము ॥

3. ఏక కుమారా - యేసు ప్రభువా - యెహోవా తనయా = లోక
పాపము మోయు - ఏక దేవుని గొర్రె పిల్ల - మమ్మును
కనిక - రించుము చల్లఁగ ॥

4. పరిశుద్ధుడఁవు - ప్రభుఁడవు నీవు - ప్రభువైన క్రీస్తూ =
పరిశుద్ధాత్మతో తండ్రియైన దేవుని యందుఁబరిపూర్ణ
మహిమతో బ్రబలుచున్నా నామేన్ ॥

## 92.

### Oh happy day that fixed my choice

1. హా యానంద సుదినము నా యేసున్ నమ్ము దినము
ప్రయాస మెల్లబోయిన దయా రక్షణ దినము
భాగ్యమౌ దినము ప్రభున్ గైకొన్న దినము
॥ భక్తి ప్రార్థన లేసుడు ప్రఖ్యాతి నాకు నేర్పిన
భాగ్యమౌ దినము ప్రభున్ గైకొన్న దినము ॥

2. ప్రభునితో నిరంతమౌ నిబంధన జేసికొంటి
నే బట్టితి నింపొందగ విభుని పాదపద్మముల్ ॥

3. నే యేసువాడనేసుడు నిత్యంబు నావాడయ్యెను
ఇదెంత గొప్ప భాగ్యము నే యేసు యొక్క మిత్రుడన్ ॥

4. నే జేసెడి యొప్పందము ఎల్లెడ నెరవేర్తును
నే జచ్చు వేళయందును నీదయ మెచ్చి పాడుదున్ ॥

## 93.

నా దేవా నీ కృప కొనియాడును నాతరమా యేసా ॥



1. పాప మరణముల బానిస నగ్నిని బడికాలిన కొరవి
నయ్యా బయటికి దీసితివే పాడగలను నీ
జయగీతము దగుసాటిగనో యేసా ॥

2. కోప నరకములకే పాత్రుడ నన్నిల నీ కొమరునిగా, తండ్రీ
నిలిపితివే వేగ - పాపము మన్నించితి వతి పరలోకపు
రుచి జూపితివే ॥

3. ఇంతటి నీ కృప నింతటి వరముల నేనిల మరచెదనా
తండ్రీ నేనిక మరచెదనా - ఇంతటి నీ సిలువను
నీ ప్రేమను అంతట జాటెదను ॥

4. పలువిధ పాపములిల జేసిన పాతకులారా రండు
యేసుని దగు రీతిని గనుడు - పాపుల వెదకి
వారల రక్షించుటకే ప్రభు వచ్చె నిల ॥

5. పాతకములలో బడికడు వేదనపడు సోదరులారా
రండు ప్రభు గాయము జొరుడు - రక్తము కారెడు
కర్త హృదయమున కలదు చోటందరకు ॥

## 94.

సిలువ చెంత చేరిననాడు - కలుషములను కడిగివేయు
పొలువలెను సీలవలెను - సిద్ధపడిన భక్తులజూచి ॥

1. కొండలాంటి-బండవంటి-మొండి హృదయంబు-మండించు=
పండియున్న - పాపులమైన - పిలుచుచుండె - పరముజేర ॥

2. వందగొర్రెల మందలోనుండి-ఒకటి తప్పి -ఒంటరియాయె=
తొంబది తొమ్మిది గొర్రెల విడిచి-ఒంటరియైనగొర్రెనువెదకెన్॥

3. తప్పిపోయిన కుమారుండు-తండ్రిని విడచి తరలిపోయి=
తప్పుదెలసి తిరిగిరాగా -తండ్రి యతని చేర్చుకొనెను ॥

4. పాపి రావా? పాపము విడిచి-పరిశుద్ధుల విందులో చేర =
పాపుల గతిని పరికించితివా? - పాతాళంబే వారి యంతం ॥

## 95.

నమ్మకమైన నా ప్రభు నిన్ను నే
స్తుతింతును నిన్ను నే స్తుతింతును

1. కరుణ తోడ పిల్చియు స్థిరపరచి కాపాడిన
స్థిరపరచిన నా ప్రభున్ పొగడినే స్తుతింతును ॥

2. నా కాశ్రయ శైలమై కోటగా నీవుంటివి
భంగపర్చు సైతానున్ గెల్చి విజయమిచ్చితివి ॥

3. సత్య సాక్షివైయుండి నమ్మదగినవాడవై నిత్యుడా
మా దేవుడా ఆమేననుచు పాడెదన్ ॥

## 96.

**(ఛాయ : నాకై చీలిన యుగ )**

పతిత పావన నామా - పరమ రక్షక యేసా - స్తుతియింతు
నీ నామము మృతి బొంది సిలువపై - నతి శక్తితో లేచి
యతులిత భాగ్యముల - నందజేసిన స్వామి

1. లోక రక్షణమూర్తీ - యేక దేవుని తనయా - నీకే స్తోత్రము
జేతును - నాక లోకపు సుఖము - నాకై విడనాడితివి
ప్రాకటంబుగ దనువు - బలిగానిడి బ్రోచితివి ॥



2. నరుల విమోచనకై - విరువబడిన నీదు - సురుచిరమగు
దేహమున్ - స్మరియించి రొట్టెను - విరచి భుజియించు నీ
తరుణమందున - నన్ను కరుణింప ప్రార్థింతు ॥

3. ముక్తిదాయకమౌనీ - రక్తధారల మహిమ
యుక్తముగదలపోయుచు భక్తిన్ ద్రాక్షారసము
పానంబు జేయంగ-శక్తిగల భవదీయ సన్నిధానమునిమ్ము ॥

4. ప్రతి యాదివారంబు - నతి భక్తితో రొట్టె - బ్రతుకంతటిలో
విరతును - క్షితిలో నీ మరణంబు - నితరుల కెరిగింతు
హితవుగ నీ పునరా - గతము వరకును ప్రభువా ॥

## 97.

ఎల్లవేళలందు కష్టకాలమందు వల్లభుండా యేసు
స్తుతింతున్ ఎల్లను నీవే నా కెల్లడల వల్ల పడదే వివరింప ॥

1. విమోచకుడా విమోచన నీవే రక్షకుడవు నా రక్షణ నీవే ॥

2. సృష్టికర్తవు సహాయము నీవే ఇష్టుడ నీవు త్రిత్వము నీవే ॥

3. జ్ఞానము నీవే నా పానము నీవే దానము నీవే నా గానమునీవే॥

4. జ్యోతియు నీవే నా నీతియు నీవే ఆదియు నీవే నా అంతము నీవే॥

5. నిత్యుడ నీవే నా సత్యుడ నీవే స్తోత్రము నీవే నా నేత్రమునీవే॥

6. జీవము నీవే నా దేవుడ నీవే పావన మీవే నా కావలి నీవే ॥

7. కాంతియు నీవే నా శాంతియు నీవే సంతసమీవే నాకంతయు నీవే ॥

## 98.

యెహోవా నా కాపరి నాకు లేమి లేదు
పచ్చికగల చోట్ల మచ్చికతో నడుపున్ ॥

1. మరణపు చీకటిలో తిరుగుచుండినను
ప్రభుయేసు నన్ను కరుణతో ఆదరించున్ ॥

2. పగవారి యెదుట ప్రేమతో నొకవిందు
ప్రభు సిద్ధము చేయున్ పరవశ మొందెదను ॥

3. నూనెతో నా తలను అభిషేకము చేయున్
నా హృదయము నిండి పొర్లుచున్నది ॥

4. చిరకాలము నేను ప్రభు మందిరములో
నివాసము చేతున్ సంతస మొందెదను ॥

5. క్రీస్తు సంఘములో క్రీస్తుతో చేర్చబడి
క్రీస్తు ప్రభు కొరకు ఫలములు ఫలియింతున్ ॥

## 99.

నడిపించు నా నావ నడి సంద్రమున దేవా
నవ జీవన మార్గమున నా జన్మ తరియింప ॥

1. నా జీవిత తీరమున నాయపజయ భారమున
నలిగిన నా హృదయమును నడిపించుము లోతునకు
నాయాత్మ విరబూయ నా దీక్ష ఫలియింప
నా నావలో కాలిడుము నా సేవ జేకొనుము ॥



2. ప్రభు మార్గము విడిచితిని ప్రార్థించుట మానితిని
ప్రభువాక్యము వదలితిని పరమార్థము మరచితిని
ప్రపంచ నటనలలో ప్రావీణ్యమును బొంది
ఫలహీనుడనై యిపుడు పాటింతు నీ మాట ॥

3. లోతైన జలములలో లోతున వినబడు స్వరమా
లోబడుటను నేర్పించి లోపంబులు సవరించి
లోనున్న ఊవులతో లోటైన నా బ్రతుకు
లోపించని యర్పణగా లోకేశ జేయుమయా ॥

4. ప్రభు యేసుని శిష్యుడనై ప్రభు ప్రేమలో పాదుకొని
ప్రకటింతును లోకములో పరిశుద్ధుని ప్రేమ కథ
పరమాత్మ ఫలములతో పరిపూర్ణ సమర్పణతో
ప్రాణంబును ప్రభుకొరకు పానార్పణము జేతు ॥

## 100.

యెహోవా సత్యదేవా - నీ శరణు గోరితి, నీ శరణు గోరితి
నీవెన్నడు నను విడనాడవని - నా రక్షణ కర్తనీవేయని ॥

1. నీవే ఆశ్రయ దుర్గమై నా కోటవై నాధుడవై
నన్ను కదలింపనీయవనీ - నాకు ఆశ్రయం నీవనీ ॥

2. నీదు సత్య సువార్తయే నా జీవమై మార్గమునై
నన్ను నడిపించు చుక్కానివై - నాకు ఆధారం నీవనీ ॥

## 101.

తరాలు మారిన - యుగాలు మారిన
మారని దేవుడు - మన దేవుడు

1. మారుచున్న లోకములో - దారి తెలియని లోకములో
మారని దేవుడు - మన యేసుడు ॥
2. సూర్యచంద్రులు గతించినా - భూమ్యాకాశముల్ నశించిన
మారని దేవుడు - మన యేసుడు ॥
3. నిన్న నేడు నిరంతరం - ఒకటైయున్న దేవుడు
మారని దేవుడు - మన యేసుడు ॥
4. నీతి న్యాయకరుణలలో - నిశ్చలమైన ప్రేమలో
మారని దేవుడు - మన యేసుడు ॥

## 102.

నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభము ॥
1. గుంపులు నన్ను చంపుము యనుచు కేకలు వేసి పొర్లినను
సౌలుగా నుండ మరి పౌలుగ మార్చబడన్
దేవుని వాక్యము పొందితిని ॥
2. చెరసాలలో మము బంధించినను కొరడా దెబ్బలు
కొట్టినను గానము చేయ మరి ప్రార్ధన చేయ బంధకములు
ఊడిన యపుడు ॥
3. ఉపవాసములలో జాగరణములలో అరణ్యమున ఆపదలలో
చాల మారులు మరి నిందలు వేలు వేసి హింస పరచినను ॥
4. వెనుకటి వన్నియు మరచి ముందున్న వాటిని తలచి వేగిర
పడుచు మరి ఓర్పుతో జనుచు గురియొద్దకు నే చేరెదను ॥



5. కరువైనను సరే ఖడ్గంబు మరి వస్త్ర హీనత యైనను
ఉన్నవియైనా రానున్నవియైనా ప్రభు ప్రేమను ఎడబాపవు ॥

## 103.

యెహోవా నాకు వెలుగాయె - యెహోవా నాకు రక్షణయె
నా ప్రాణ దుర్గమయె - నేను ఎవరికి ఎన్నడు భయపడను ॥
1. నా తల్లియు నా తండ్రియు - ఒకవేళ విడచినను
ఆపత్కాలమున చేయి విడువకను-యెహోవా నన్ను చేరదీయును॥
2. నా కొండయు నా కోటయు - నా ఆశ్రయము నీవే
నే నెల్లప్పుడు ప్రభు సన్నిధిలో - స్తుతిగానము చేసెదను ॥
3. నాకు మార్గమును ఉపదేశమును - ఆలోచన అనుగ్రహించి
నీ ఆజ్ఞలలో జీవించుటకు - కృపతో నింపి కాపాడుము ॥

## 104.

ఆయనే నా సంగీతము - బలమైన కోటయును
జీవాధిపతియు ఆయనే - జీవిత కాలమెల్ల స్తుతించెను ॥
1. స్తుతుల మధ్యలోన వాసం చేసి - దూతలెల్ల పొగడే దేవుడాయెనే
వేడుచుండు భక్తుల మొరలు విని-దిక్కులేని పిల్లలకుదేవుడాయనే॥
2. ఇద్దరు ముగ్గురు నా నామమున-ఏకీభవించిన వారి మధ్యలోన
ఉండెదననిన మన దేవుని స్వరములు ఎత్తి నిత్యం స్తుతించెదము॥
3. సృష్టికర్త క్రీస్తు యేసు నామమున - జీవిత కాలమెల్ల
కీర్తించెదము రాకడలో ప్రభుతో నిత్యముందుము
మ్రొక్కెదము స్తుతించెదము పొగడెదము ॥

## 105.

నే యేసుని వెంబడింతునని నేడేగా నిశ్చయించితిని
నే వెనుదిరుగన్ వెనుకాకడన్ నేడేసుడు పిల్చిన సుదినం ॥

1. నా ముందు సిలువ - నా వెనుక లోకాశల్ నాదే దారి ?
నా మనసులో ప్రభు - నా చుట్టు విరోధుల్ నా వారెవరు ?
నా యేసుని మించిన మిత్రుల్ నాకిలలో గాను పించరని

2. కరువులైనను - కలతలైనను కలసిరాని
కలిమిలేములు - కలవరంబులు కలిగినను
కదలనింక కష్టములైన వదలను నాదు నిశ్చయము

3. శ్రమయైనను - బాధలైనను హింసయైన
వస్త్రహీనత - ఉపద్రవములు ఖడ్గములైన
నా యేసుని ప్రేమ నుండినను ఎడబాపేటి వాడెవడు ?

## 106.

సర్వచిత్తంబు నీదేనయ్యా స్వరూపమిచ్చు కుమ్మరివే
సారెపైనున్న మంటినయ్యా సరియైన పాత్రన్ చేయుమయ్యా
సర్వేశ్వరా నేరిక్తుండను సర్వదా నిన్నే సేవింతును ॥

1. ప్రభూ సిద్ధించు నీ చిత్తమే ప్రార్థించుచుంటినీ సన్నిధిన్
పరికింపు నన్నీ దినసంబున పరిశుభ్రమైన హిమము కన్న
పరిశుద్ధున్ జేసి పాలింపుమా పాపంబు బోవ నను కడుగుమా॥

2. నీ చిత్తమే సిద్ధించు ప్రభూ నిన్నే ప్రార్థింతు నా రక్షకా
నీచమౌ గాయముల చేతను నిత్యంబు కృంగి అలసియుండ
నిజమైన సర్వశక్తుండవే నీ చేతబట్టి నన్ రక్షింపుమా ॥



3. ఆత్మ స్వరూప నీ చిత్తమే అనిశంబు చెల్లు ఇహపరమున
అధికంబుగా నన్నీ యాత్మతో ఆవరింపుమో నా రక్షకా
అందరు నాలో క్రీస్తుని జూడ ఆత్మతో నన్ను నింపుము దేవా॥

## 107.

ఉన్నపాటున వచ్చుచున్నాను నీపాద సన్నిధికో రక్షకా
యెన్న శక్యముగాని పాపములెన్ని మోపుగ వీపు పైబడి
యున్న విదెనడ లేక తొట్రిలు చున్నవాడను నన్ను దయగను॥

1. కారుణ్యనిధి యేసు నా రక్షకా నీ శరీర రక్తము చిందుట
భూరి దయతో నన్ను నీదరి చేర రమ్మని పిలుచుటయు ని
ష్కారణపు నీ ప్రేమ యిది మరి వేరె హేతువు లేదు నా యెడ॥

2. మసిబొగ్గువలె నా మానసమెల్ల గప్పెదోష సమూహములు
మచ్చలై అసితమగు ప్రతిడాగు తుడవను గసటుగడిగి పవిత్రపరచను
నసువులిడు నీ రక్తమేయని మసలకిప్పుడు సిలువ నిదెగని

3. వెలుపట బహుయుద్ధములు లోపటను భయము కలిగె నెమ్మది
దొలగెను పలువిధముల సందియంబుల వలన బోరాటములచే
నేనలసి యిటునటు గొట్టబడి దుర్బలుడనై గాయములతో నిదె॥

4. కడుబీద వాడ నంధుడను దౌర్భాగ్యుడను జెడిపోయి పడియున్నాను
సుడివడిన నా మదికి స్వస్థత జెడిన కనులకు దృష్టి భాగ్యము
బడయవలసినవన్ని నీచే బడయుటకు నా యొడయుడాయిదె॥

5. దరిలేని యానందకరమైన నీ ప్రేమ తరమే వర్ణన చేయను
తెరవు కడ్డంబైన యన్నిటి విరుగగొట్టెను గానసే నిపు
డరుదుగానీ వాడ నవుటకు మరి నిజము నీ వాడ నవుటకే ॥

## 108.

అందరి ప్రభువు ఆ యేసే సుందర రక్షకుడా యేసే
డెందమునందలి-మందిరమందే పొందుగ ప్రభువును ప్రతిష్ఠించుడి
॥హల్లెలూయ స్తుతిపాడుదాం హల్లెలూయ పూజించుదాం
హల్లెలూయ అర్పించుదాం ప్రభువైన యేసు క్రీస్తునకు ॥

1. కృప కనికరముల సంపన్నుడు నెపముల నెంచక రక్షించును
అద్వితీయుడు ఆ ప్రభువే అసమాన తేజోమయుడు ॥

2. ప్రతి మోకాలు వంగునుగా ప్రతి నాలుక ఘనపరచునుగా
ప్రభునామం శుభనామం విభుడేసు రక్షణ నామం ॥

3. ప్రభు చిత్తము చేయకయే ప్రభువా ప్రభువని పిలువకుము
ప్రభునాత్మ ప్రభువాక్యం అభయంబుతో బలమిచ్చును ॥

## 109.

తనువు నాదిదిగో గైకొనుమీ యో ప్రభువా నీ పనికి
ప్రతిష్ఠించుమీ దినములు క్షణములు దీసికొని యవి నీదు
వినతిన్ బ్రవహింప చేయను శక్తి నీయుమీ ॥

1. ఘనమైన నీ ప్రేమ కారణంబున నీకై పనిజేయ చేతులివిగో
యనయంబు నీ విషయమై సొగసుగా జురుకు
దనముతో బరుగెత్త వినయ పాదము లివిగో ॥

2. స్వరమిదిగో కొనుమా వరరాజ నిను గూర్చి నిరతంబు
పాడనిమ్ము మరియు పెదవులివిగో మహనీయమైన నీ
పరిశుద్ధ వార్తతో బరిపూర్ణముగ నింపు ॥



3. వెండి పసిడి యివిగో వీసమైనను నాకై యుండవలెనని
కోరను నిండైన నీ యిష్ట నియమంబు చొప్పున
మెండుగ వాడ బరిమితయౌ జ్ఞానంబిదిగో ॥

4. నా యిష్టమిదిగో నీ యిష్టముగ జేయ నా యిష్టమిక
గాదది నా యిచ్ఛ యున్నట్టి నా హృదయ మిదిగో నీకే
ఇయ్యది రాజకీయ సింహాసనమౌ ॥

5. ఉన్న నా ప్రేమనీ సన్నిధానమున నేనెన్నడు ధారబోయన్
నన్ను నీ వానిగ నాధా గైకొనుమపుడు
చెన్నుగ నీ వశమై స్థిరముగ నుండెద ॥

## 110.

ఆనందముగా ఇంపైన కానాన్ ఏగెదన్
పరిశుద్ధ తండ్రి మోమున్ దర్శించెదన్
అనుదినము అద్భుతముగా నన్నాదరించు
నాధుడు యేసు నాతోనుండును

1. బురదనుండి నన్ను లేవనెత్తి నూతన మనస్సును కలిగించెనే
కఠినమైన నా మనసును కరిగించి కల్వరిని కాంచి
కృతజ్ఞతతో చేరెదను ॥

2. యౌవ్వన ప్రాయమున యేసును గాంచితిన్ వాంఛతో
నిన్ను వెదకి వచ్చితిన్ పనికిమాలిన నన్ను వెదకి
రక్షించినా ప్రభుయేసు ప్రేమను యేమందును ॥

3. ప్రభు నీ చిత్తము చేయుటకు నిత్యము ప్రతిష్ఠించితిని
నన్నర్పించితిన్ యేసుగాక వేరే ఆశ భువియందు లేదు
ఆయనే నిత్యము నాకాదరణ ॥

## 111.

నావన్నీ యంగీకరించుమీ దేవా నన్నెపుడు నీవు
కరుణించుమీ నావన్నీ కృపచేత నీ వలన బొందిన
భావంబునను నేను బహు ధైర్యమొందెద ॥

1. నీకు నా ప్రాణము నిజముగా నర్పించి
నీకు మీదు గట్టి నీ కొరకు నిల్చెద ॥
2. సత్యంబు నీ ప్రేమ చక్కగా మదిబూని
నిత్యంబు గరముల నీ సేవ జేసెద ॥
3. పెదవులతో నేను బెంపుగ నీ వార్త
గదలక ప్రకటింప గలిగించు దృఢ భక్తి ॥
4. నావెండి కనకంబు నా తండ్రి గైకొనుమీ
యావంత యైనను నాశింప మదిలోన ॥
5. నీవు నాకొసగిన నిర్మల బుద్ధిచే
సేవచేయగ నిమ్ము స్థిరభక్తితో నీకు ॥
6. చిత్తము నీ కృపాయత్తంబు గావించి
మత్తిల్లకుండగ మార్గంబు దెలుపుము ॥
7. హృదయంబు నీకిత్తు సదనంబు గావించి
పదిలంబుగా దాని బట్టి కాపాడుము ॥

## 112.

**ఇవ్వండి మీ కివ్వబడును**

1. కానుకల పాత్ర - కరమును తాకంగ కలువరి ప్రేమను
కొలవేసి నీవు కడుప్రేమ నొలికించు - పెదవులనే గాక
కను పరచుము నీ ప్రేమ - కానుక రూపమున ॥



2. కలవారలేనా ? నిరుపేదలు - నిత్తురు కరువులో యిచ్చినది
సారెపతు స్త్రీయే కానుకలు యిచ్చినది - నిరుపేదలు కాదా
కడు దాతృత్వము గలదట - మాసిదోనియలో ॥
3. బలవంతము లేదు - సణుగులతో వలదు పిసినితనము లేక
విసుగక - యిమ్ము తక్కువగా గాక - ఎక్కువగా యిమ్ము
మక్కువతో యిచ్చినదే - లెక్కింపబడును ॥

## 113.

యేసుని ప్రేమను వేమారకను నెప్పుడు దలచవే యో మనసా
వాసిగ నాతని వరనామంబును వదలక పొగడవే యో మనసా

1. పాపుల కొరకై ప్రాణము బెట్టిన ప్రభునిల దలచవే యో మనసా
శాపమునంతయు చక్కగనోర్చిన శాంతునిపొగడవేయోమనసా॥
2. కష్టములలో మనకండగ నుండిన కర్తను దలచవే యో మనసా
నష్టములన్నియు నణచిన యాగురుశ్రేష్ఠునిపొగడవేయోమనసా
3. మరణ తరని మన శరణుగ నుండెడు మాన్యుని దలచవేయో మనసా
కరుణను మన కన్నీటిని దుడిచిన కర్తను పొగడవే యోమనసా॥
4. ప్రార్ధనలు విని ఫలములనొసగినప్రభునిలదలచవే యోమనసా
వర్ధన గోరుచు శ్రద్ధతో దిద్దిన వంధ్యుని పొగడవే యో మనసా॥
5. వంచన లేక వరముల నొసగిన వరుదుని దలచవే యో మనసా
కొంచెము కాని కూర్మితో దేవుని కొమారుని పొగడ వే యో మనసా॥

## 114.

నేనును నా యింటి వారును నీతి సూర్యుని గొలుతుము
దీన మనసును కలిగి - దేవుని దివ్య సేవను జేతుము

1. అనుదినంబును ప్రభుని దలచుచు-అలయకను ప్రార్థింతుము
అనవతరమా ప్రభుని చిత్తము-అనుకరింతుము పనులలో ॥
2. వేదవాక్య పఠనమందు-విసుగుజెందక నుందుము
ఆదరంబున దైవచిత్తము-ననుసరించుచు నడుతుము ॥
3. ఆశతోడను ప్రభుని దినమును - నాచరింతుము మరువక
విసుగుచెందక నాలయమునకు - పిన్న పెద్దల దెత్తుము ॥
4. సంఘ కార్యక్రమములందు - సహకరింతుము ప్రీతితో
భంగపరచెడి పనులనన్నిటి - కృంగదీసెద యనిశము ॥
5. ప్రేమ తోడను పొరుగువారిని - ప్రియులుగను భావింతుము
క్షమయు స్నేహము నేర్చి - ప్రభుకడ శాంతితో జీవింతుము ॥
6. శక్తికొలది శరీరబలమును - శ్రమను క్రీస్తుకు నిత్తుము
భక్తితో హృదయమును - పూర్తిగ ప్రభునికే యర్పింతుము ॥
7. జీవితంబున ప్రభుని ప్రేమాశీస్సులను ప్రచురింతుము
దివ్యజ్యోతుల రీతివెలుగుచు- దివ్య సన్నిధి నుందుము ॥

## 115.

నా హృదయము వింతగా మారెను - నాలో యేసు వచ్చినందున
సంతోషమే సమాధానమే చెప్ప నశక్యమైన సంతోషం ॥

1. తెరువబడెను - నా మనోనేత్రము యేసు నన్ను-ముట్టినందున॥
2. ఈ సంతోషము - నీకు కావలెనా? నేడే యేసునొద్దకు రమ్ము॥
3. సత్య సమాధానం -నీకు కావలెనా? సత్యుడేసునొద్దకు రమ్ము॥
4. నిత్యజీవము - నీకు కావలెనా? నిత్యుడేసు నొద్దకు రమ్ము ॥
5. మోక్ష భాగ్యము- నీకు కావలెనా? మోక్షరాజు నొద్దకు రమ్ము॥



## 116.

నా నోటన్ క్రొత్తపాట నా యేసు ఇచ్చెను
ఆనందించెదను ఆయననే పాడెదన్
జీవితకాలమంతా హల్లెలూయా ॥

1. పాపపు బురదనుండి లేవనెత్తెను
జీవ మార్గమున నన్ను నిలువబెట్టెను ॥
2. తల్లి తండ్రి బంధుమిత్ర జీవమాయెనే
నిందను భరించి ఆయన మహిమన్ చాటెదన్ ॥
3. వ్యాధి బాధలందు నన్ను ఆదుకొనెను
కష్ట నష్టముల్ తొలగించి శుద్ధీకరించెను ॥
4. ఇహలోక శ్రమల్ నన్ను ఏమిచేయును
పరలోక జీవితమునే వాంఛించెదన్ ॥

## 117.

ప్రభువు నీ మది కోరినే ఈ నేలపై దివ్యమైన కాంతిలో
ప్రతిరోజున, నవ్యమైన కాంతిలో ప్రతిరోజున ॥

1. మారునే నీ జీవితం - ఇల పేరు గాంచిన క్రీస్తులో
పాపినైన నిన్ను జూచి - నీ మదంతా మార్చునే
కరము జాచిన క్రీస్తు నిను సంధించునే
దివ్యమైన కాంతిలో ప్రతిరోజున ॥
2. తీరునే నీ ఆశలు - కలగాంచుటేల వేరుగా
భారమైన చెంతజేరి - భావియంతా మార్చునే
శరణు కోరిన పాపి నిను సంధించునే
దివ్యమైన కాంతిలో ప్రతిరోజున ॥

3. ప్రార్థనా ఖడ్గంబుతో - ఫలితంబు గోరివేడుమా
పయనమైన త్రోవయందు - నీ మదంతా ప్రభునిపై
పరము కోరిన పాపి నిను సంధించునే
దివ్యమైన కాంతిలో ప్రతిరోజున ॥

## 118.

యెహోవా నీకు స్తోత్రములే - మహనీయ నీకే స్తుతులే
సదా నీ పాద పద్మములే-ముదాహముతో నుతింతుములే ॥

1. కరుణశీల కరము జూడ - కనికరము కనిపించులే
నిరంతర ప్రేమ నెరిగించు - నిరుపమాన నిఖిలతేజ ॥
2. అనీతి వస్త్రమై మేము - నిశీధములో యుంటిమి
నిరంతర ప్రేమ నెరిగించు - నిరుపమాన నిఖిలతేజ ॥

## 119.

నే యేసుని వెలుగులో నడిచెదను
రాత్రింబగ లాయనతో నడిచెదను
వెల్గులో నడిచెదను వెంబడించెదను
యేసుడే నా రక్షకుడు ॥

**॥నడిచెద నే ప్రభు యేసునితో - నడిచెద నే**
**ప్రభు హస్తముతో - కాంతిలో నుండంగ**
**జయం గాంతును యేసునే నే వెంబడింతును ॥**

2. నే యేసుని వెలుగులో నడిచెదను - గాఢంబగు చీకటిలో
భయపడను - ఆత్మతో పాడుచు సాగిపోవుదును
యేసుడే నా ప్రియుండు ॥



3. నే యేసునే వెలుగులో నడిచెదను - నా దృష్టిని ప్రభుపై
నుంచెదను - సిల్వ ధ్వజము నే బట్టి వెళ్ళెదను
యేసుడే నా చెంత నుండును ॥

## 120.

యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా
నిన్నే, నిన్నే నే కొలుతునయ్యా నీవే, నీవే నా రాజువయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా ॥

1. కొండలలో లోయలలో - అడవులలో ఎడారులలో
నన్ను గమనించినావా -నన్ను నడిపించినావా ॥
2. ఆత్మీయులే నన్ను అవమానించగ అన్యులే నన్ను
అపహాసించగా అండనీవైతివయ్యా నా కొండ నీవే యేసయ్యా॥
3. మరణ ఛాయలో మెరిసిన నీ ప్రేమ నలిగిన బ్రతుకున కురిసిన
నీ కృప నన్ను బలపరచెనయ్యా నిన్నే ఘనపరతునయ్యా ॥
4. వంచన వంతెన ఒరిగిన భారాన ఒసగక విసిగిన విసరే
కెరటాల అలల కడతేర్చినావా నీ వలలో నను మోసినావా ॥

## 121.

ఏమని పొగడెదను, యేసయ్యా ఏమని పొగడెదను
ఓ పావనాత్మ పాప విమోచక ॥

1. ఓ మంచి కుమ్మరి మన్నుతోననుచేసి
ఊపిరిపోసావయ్యా, నీకిష్టమైన మనిషిగ జేసి
రమ్మని పిలిచావయ్యా, నన్ను రమ్మని పిలిచావయ్యా ॥

2. సిలువపై నీ ప్రేమ కనులార చూపించి
సిలువే ప్రేమేయని, కాలాలు మారిన
గతులెన్ని తప్పిన నీ ప్రేమే స్థిరమైనదని యిల ॥
3. నా ఆత్మ బంధమా, నా ఆత్మ బంధువా
స్తుతులన్నీ నీకేనయ్యా, ఓ జీవనాధా
ఓ క్రీస్తునాధా, పరమునజేర్చుమయ్యా
నన్ను, పరమున జేర్చుమయ్యా ॥

## 122.

అర్పించెదనుము హృదయమును - క్రీస్తేసుని
పాద సన్నిధిన్ నిర్మలుడేసుడు నిత్యుడాయెనే
సత్య స్వరూపుడు ప్రేమామయుడు ॥
1. పాప పంకిల హృదయమును-పరిశుద్ధ పరచెను తన రక్తమున్
పరిశుద్ధ ఆత్మయై నివసించెను పరమ స్వరూపము నను గ్రహించెన్॥
2. తనపనికై పిలుపిచ్చెను-వాగ్దానముల్ నెరవేర్చెను మహిమ
రాజ్యము నాకిచ్చెను, మహిమతో తండ్రితో నను జేర్చెను ॥
3. ఆదరించును బాధల యందు ఆవరించును అన్ని వేళలా
ఆనందగానము నాకిచ్చెను, ఆయనన్‌పాడుచుఆనందించెదన్॥
4. ఆత్మ శరీర ప్రాణములన్ - అర్పించెదను అందుకొనుమా
పానార్పణముగ పోయబడన్, సమస్తము నీకే అంకితమయ్యా॥

## 123.

షారోను పొలములో పూసినా పుష్పమా
అగాధ లోయలో దాగినా పద్మమా
ప్రియ సంఘమా, ప్రియ సంఘమా



1. ఆనంద భరితం నీ హృదయం నీ ప్రేమ అపారము
యేసునాధుడు - నిన్ను పిలువగా
సిద్ధపడుమా, ఓ సంఘమా ఓ సంఘమా, ప్రియ సంఘమా ॥
2. కొండలు దాటి బండలు దాటి యేసు నాధుడు
నిను చేరగా నీదు హృదయమునా నివసింప జేయుమా
సిద్ధపడుమా ఓ సంఘమా, ఓ సంఘమా, ప్రియ సంఘమా ॥

## 124.

ఓ సంఘమా సర్వాంగమా పరలోకరాజ్యపు ప్రతిబింబమా
మెస్సయ్యను ఎదుర్కొనగా నీతి నలకరించి సిద్ధపడుమా
ఓ సంఘమా వినుమా ॥
1. క్రీస్తే నిను ప్రేమించెనని తన ప్రాణమర్పించెనని స్పష్టపరచె
నిర్దోషముగా ముడత కళంకము లేనిదిగా మహిమయుక్తంబుగ
నిలుపగోరె యేసువా సహింతువా తీర్పునాడు ॥
2. చీకటిలో నుండి వెలుగునకు లోకములో నుండి వెలుపలకు
శ్రీ కర్త గుణాతిశయములను ప్రకటించుటకే పిలిచెనని
గుర్తించుచుంటివా క్రియలను గంటివా సజీవముగా నున్నావా॥
3. చల్లగనైన వెచ్చగను ఉండిన నీ కది మేలగును నులివెచ్చని
స్థితి నీ కుండిన బయటకు ఉమ్మివేయబడుదువేమో నీ
మనస్సు మార్చుకో తొలిప్రేమ కూర్చుకో ఆసక్తితోడ నుండుమా॥

## 125.

సిలువే నా శరణాయెను - రా-నీ-సిలువే నా శరణాయెను
రా=సిలువ యందే ముక్తి బలముఁ-జూచితి రా ॥నీ సిలువే॥

1. సిలువను వ్రాలి యేసు - పలికిన పలుకు లందు=
విలువలేని ప్రేమామృతముఁగ్రోలితి రా ॥నీ సిలువే॥
2. సిలువను జూచుకొలఁది - శిలసమానమైన మనసు =
నలిగి కరిగి నీరగు చున్నది రా ॥నీ సిలువే॥
3. సిలువను దరచి తరచితి - విలువ కందఁగ రాని నీ కృప
= కలుష మెల్లను బాపఁగఁ జాలను రా ॥నీ సిలువే॥
4. పలువిధ పథము లరసి - ఫలిత మేమి గానలేక=
సిలువ యెదుటను నిలచి నాఁడను రా ॥నీ సిలువే॥
5. శరణు యేసు శరణు శరణు - శరణు శరణు నా ప్రభువా
= దురిత దూరుఁడ నీ దరిఁజేరితి రా ॥నీ సిలువే॥

## 126.

అడవి వృక్షములాలో - జల్దరు వృక్ష మెట్లున్నదో
పరిశుద్ధుల మధ్యలో - అతి శ్రేష్ఠుడైన ప్రభుని

**పాడెదన్ నాదుప్రియుని - జీవిత్కాలమెల్ల అరణ్య**
**యాత్రలో కృతజ్ఞతతో పాడెదను॥**

1. నింద దూషణ ఇరుకులలో - నన్ను సుగంధముగా మార్చెను
నీ కృపలోనను నడిపి - నూతన జీవము నిచ్చెను॥
2. నా కష్ట తరంగములో - దుఃఖసాగరములో యుండగా
నీ కుడి హస్తము చాపి - భయపడకని పలికితివి ॥
3. ఆనంద భరితుడై నేను - నీ ప్రేమలోనుండుటకు
నీ స్వరము నా కతిమధురం - నీ ముఖము మనోహరము ॥
4. నీ చిత్తము చేయుటకు - నన్ను నీకు సమర్పించెదన్
నా పరుగును తుదముట్టించి - నీ సన్నిధిలో నిలిచెదన్ ॥



## 127.

భారతదేశపు క్రీస్తు సంఘమా - భువి దివి సంఘమా
ధరసాతానుని రాజ్యము కూల్చే - యుద్ధ రంగమా ॥

1. ఎవని పంపుదును నా తరపున-యిల ఎవరు పోవుదురు నాకై
నేనున్నాను నన్ను పంపుమని - రమ్ము సంఘమా
భారతదేశములో వెలిగే - క్రీస్తు సంఘమా ॥
2. అడవి ప్రాంతములు ఎడారి భూములు - ద్వీపవాసులను
కనుమా అంధకార ప్రాంతముల ప్రభుని-జ్యోతిని వెలిగింప
చనుమా భారతదేశములో వెలిగే - క్రీస్తు సంఘమా ॥
3. బ్రతుకులోన ప్రభుశక్తి లేని క్రైస్తవ - జనాంగమును కనుమా
కునుకు దివ్వెలను సరిచేయగ - ఉజ్జీవ జ్వాల గొని చనుమా
భారతదేశములో వెలిగే - క్రీస్తు సంఘమా ॥

## 128.

### Go, Preach the Gospel

1. చాటించుడి మనుష్యజాతి కేసు నామము చాటుంచుడి
యవశ్య మేసు ప్రేమసారము జనాదుల విశేష రక్షణ
సునాదము విను పర్యంతము ॥

**॥చాటుదము చాటుదము - చాటుదము చాటుదము**
**చాటుదము - చాటుదము శ్రీ యేసు నామము ॥**

2. కన్నీళ్ళతో విత్తెడు వారలానందంబుతో నెన్నడు గోయుదు
రనెడి వాగ్దత్తంబుతో మన్నన గోరు భక్తులారా నిండు మైత్రితో
మానవ ప్రేమతో

॥చాటుదము చాటుదము - చాటుదము చాటుదము
చాటుదము - చాటుదము చక్కని మార్గము ॥

3. సమీపమందు నుండునేమో చావుకాలము సదా నశించుపోవు
వారికీ సుభాగ్యము విధంబు జూపగోరి యాశతోడ నిత్యము
విన్పించు చుందము
॥చాటుదము చాటుదము - చాటుదము చాటుదము
చాటుదము - చాటుదము సత్యసువార్తను ॥

## 129.

### యువకులకు హెచ్చరిక

మారుచున్న సమాజములోన - మారని యువకులు లేవాలి
మారని యేసు మార్గములోన - మరలక నడవాలి ॥

1. చదువులలో పదవులలో - పెదవులలో
హృదయములో మాటలలోన పాటలలోన
పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి ॥

2. సేవలలో త్రోవలలో - వేడుకలో కూడికలో
యవనములోన కవనములోన
పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి ॥

3. మనుష్యులో మనసులలో - మార్గములో మాదిరిలో మంచిని పెంచి
మనసులలోన-పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి॥

4. కష్టములో నష్టములో దుఃఖములో సుఖములలో సహనముకలిగి
సాగుటలోన-పరిశుద్ధతయే కావాలి పరివర్తనయే రావాలి ॥



## 130.

క్రీస్తు సంఘయువకా కరము జాపు మిపుడే
ప్రభురాజ్య వ్యాప్తి చేయ ప్రయాస పడుమయా ... ఆ... ఆ ॥

1. రక్షింపబడ్డ నీవు రక్షింపబడని వారిన్
రక్షకుడేసునందు రక్షణ చాటరా ... ఆ... ఆ...

2. బహుదేవ తారాధన కలదు జగతిలోన
ప్రభుండు ఒక్కడంచు చాటించు సోదరా ..... ఆ... ఆ...

3. అసత్య సంఘమందు అణగి యున్న ప్రజలన్
సత్య సంఘమందు నడుపు సోదరా .... ఆ.... ఆ...

## 131.

యేసుతో ఠీవిగాను పోదమా - అడ్డుగా వచ్చువైరి గెల్వను
యుద్ధనాదంబుతో బోదము ॥

1. రారాజు సైన్యమందు చేరను - ఆ రాజు దివ్య సేవ చేయను
యేసురాజు ముందుగా ధ్వజము పట్టి నడువగా
యేసుతో ఠీవిగాను వెడలను ॥

2. విశ్వాస కవచమును ధరించుచు - ఆ రాజు నాజ్ఞ మదిని
నిల్పుచు అనుదినంబు శక్తిని బొందుచున్న వారమై
యేసుతో ఠీవిగాను వెడలను ॥

3. శోధనలు మనల చుట్టి వచ్చినా - సాతాను అంబులెన్ని
తగిలినా భయములేదు - మనకిక ప్రభువు చెంత నుందుము
యేసుతో ఠీవిగాను వెడలను ॥

4. ఓ యువతీ యువకులారా చేరుడీ - శ్రీ యేసురాజు వార్త
చాటుడీ లోకమంత యేకమై యేసునాథు గొల్వను
సాధనంబెవరు నీవు నేనేగా ॥

## 132.

నీ వాక్యమును వినిపించు ప్రభువా నీ దాసుడాలకించున్
నీ వాక్యమును నేర్పించు దానియందు నడుచునట్లు నీతో॥

1. ఉదయమునే లేచి నీ వాక్యము వినుట నాకు ఎంతో మధురము
దినమంతటి కొరకు నను సిద్ధపరచు రక్షించు ఆపదల నుండి
2. భయభీతులలో తుఫానులలో నీ వాక్యము వినిపించుము
ఆదరణ నిమ్ము ఓ గొప్ప దేవ ధైర్యపరచుము నన్ను ॥
3. నా హృదయములోని చెడుతలంపులను ఛేధించు నీ వాక్యము
నీ రూపమునకు మార్చుము నన్ను నీదు మహిమ కొరకేగా॥

## 133.

ఓ క్రైస్తవ యువకా నిజమంతయు గనుమా
నీ బ్రతుకంతా మారుట మేలు కోరుము జీవమునే ॥

1. పాపపు చీకటి బ్రతుకేలా శాపపు భారము నీకేలా
పావన యేసుని పదముల జేరుము జీవము నీకగుగా
2. మారిన జీవిత మాదిరిలో మానకు నీ ప్రభు సేవకురా
మహిమ కిరీటము మన కొసగును ఘనమే నీ కగుగా ॥
3. భయపడి వెనుకకు పరుగిడినా బలముగవైరిని గెలిచెదవా
బలమగు ప్రభుని వాక్యము నమ్మిన గెలుపు నీ దగుగా ॥



## 134.

శాశ్వతమైనది దేవుని రాజ్యము
నిశ్చల రాజ్యము నిరతము నిలుచును

1. నింగియు నేలయు దహించి పోవును పంచభూతములే
లయమైపోవును లోకపు నటనే గతించి పోవును నిశ్చల రాజ్యము
నిరతము నిలుచును ॥
2. సకల శరీరులు గడ్డిని పోలిరి వాడును అందము రాలును
పుష్పము కీర్తి ప్రతిష్టలే క్షణభంగురములు నిశ్చల రాజ్యము
నిరతము నిలుచును ॥
3. ధన ధాన్యంబులే తరుగుచు నుండును దేహ ప్రాణములే
క్షయమగు చుండును ధర విజ్ఞానమే నిరుపయోగము నిశ్చల
రాజ్యము నిరతము నిలుచును ॥

## 135.

### Sing them over again to me

1. దాపు జేరుచు బాడుము జీవపు మాటలన్ మాధుర్యంబగు
గానము మరల బాడుము జీవమైన పాటన్ త్రోవ జూపు
మాటన్ సుందరమా నందముగన్ సొంపుగ బాడుము ॥
2. నిత్యజీవము నిచ్చెడు నిపుణుడేసుడు సత్య ప్రేమనొసంగెడు
సదయు డేసుడు మితిలేని ప్రేమ మింటి కాకర్షించున్ ॥
3. ప్రచుర పర్చుడెల్లడన్ ప్రభుని రక్షణన్ దాచగూడని సత్యమున్
పూర్ణక్షమాపణన్ రక్షకుని చెంత ఆశతోడ రండు ॥

## 136.

యెహోవాను స్తుతియించుడి సర్వభూజనులార (ఘనపరచుడి)
అనుదినము రక్షణ సువార్తనే ప్రకటించుడి
వనవృక్షములు చేయు ఉత్సాహ ధ్వనితోడ పూర్ణతను
ఘోషించు సంద్రములు జతగూడ
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు యెహోవా ॥

1. ఆశ్చర్యక్రియలతో నీతికార్యములతో దాతృత్వమే ఆభరణమై
భక్తజనకోటిపై ప్రసరించు తన కృపా బాహుళ్యమే అలంకారమై
దుఃఖముల చెరనుండి ప్రాణమును విడిపించు
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు యెహోవా ॥

2. మహిమగల రాజుగా రాజులకు రాజుగా
మహిలోన తన నామ మహిమా
కరుణాతిశయముతో కఠిన శిక్షలను కలుగజేసెడి శక్తి గరిమా
శోధనల సుడిలోన రక్షణను కలిగించు
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు యెహోవా ॥

3. అపరాధములచేత చచ్చిపడియుండగా
కృపదానమొసగె తన ప్రేమా
మృత్యువును ఓడించి నిత్యత్వమును గెలిచె
సత్యసంధుడు క్రీస్తు ప్రభువే
నవనిబంధనములో నడయాడగ జేసే
పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభుడగు యెహోవా ॥



## 137.

స్తోత్రించి కీర్తింతుము - ఘనపరచెదము - కొనియాడెదము
ఆదరించి కాపాడువాడు యోడేర్చువాడు ॥

1. మనకింతవరకు సహాయపడెన్ తానప్పగించుకొనె మనకై
మనలను నడిపెను సుఖముగను తనదు సత్యము నేర్పించి కనుపాపగ కాచె॥

2. ఈ ధరలోని నరులలో-యదార్ధ హృదయులకు ముదమున
తన చిత్తము తెలుపున్ పదిలముగ ప్రభు కన్నులు పృధివిని పరుగెత్తు ॥

3. అన్ని సమయములలో-కన్నులతో బోధించును నన్ను మార్చెను
తప్పినన్ పన్నుగ హృదయము నాదరించె-అన్న గురుయేసు॥

4. నీతిమంతులజూచె-దాది వోలె కాచెను జ్యోతులవలె నుండును
అతిబలమిచ్చు అవసరతన్ క్షితి నిను విడువడు ॥

5. ఏడు కన్నులు కలవాడు - నేడు నాడు కాపాడును ఎడతెగని
చెడుగుల బాపున్ రేడుల నేర్పరచువాడు పాడుడిహల్లెలూయా॥

## 138.

తనువును నమ్మి తండ్రిని మరచి దినదినమును జీవించెదవా
కనికర హృదయుడు యేసుని నమ్మక కాలము వ్యర్ధపరచెదవా

1. అలనాడా ధనికుడు సుఖభోగముల ప్రేమించి మురియుచుండ
బలమగు దేవుడు ధనికుని అపుడే యిలలో నుండి పిలిచెగదా॥

2. రాజ్యము కొరకై రంకెలు వేసి రాజులు పదువులు కోల్పోయి
రాజ్యపు కాంక్షలచేతను మృతులై రాజగు యేసుని విడచిరిగా॥

3. అప్పగించితివి నీ అవయవములు తప్పుడు క్రియలకు పూర్వంబు
అప్పగించుము నీతి కొరకు నీ విప్పుడు ప్రభుని సన్నిధిలో ॥
4. దేహము దేవుడిచ్చెను నీకు దేవుని మహిమ కొరకే గదా
దేహము నందు దేవుని ఆత్మ దివ్యముగ నివసించునుగా ॥
5. ఆత్మయు తనువు ప్రాణము ప్రభుకై ప్రీతితో సమర్పించుకొని
పరిశుద్ధత పొందుము నీవీ క్షితిలో ధన్యుడ వయ్యెదవు ॥

## 139.

ప్రకటింతును నీ సువార్తను సకల జనులకు సహనముతో
సత్యవాక్యము ధ్యానింతును సమయమందు అసమయమునందు

1. లోకము నన్ను ద్వేషించినా లోకుల నన్ను దూషించినా
నా వారు నన్ను నిందించినా నావారు నన్ను విడనాడినా
నిందలు మోపి హింసలు పెట్టిన ప్రకటింతును నీ సువార్తను॥
2. తల్లిదండ్రులు తరిమేసినా అన్నదమ్ములు త్రోసేసినా
కదలక యేసుని అడుగులలో తడబడకుండా నడిచెదను
మరణము నన్ను వెంటాడినా ప్రాణము నాలో ఉన్నంతవరకు॥
3. ఆత్మల రక్షణ కొరకై నేను అలయక ముందుకు సాగెదను
అంతము వరకు ప్రకటింతును అశువులుబాసిన ప్రభుయేసును
హత సాక్షులలో చేరుటకై కలవర మొందెద సువార్తకై ॥



## 140.

పాపాల భారంబు మోసి పరితాపమొందేటి ప్రజల
ప్రభుయేసు రమ్మని పిలిచె పరిపూర్ణ విశ్రాంతి నీయ ॥

1. లోకాశలకు నీవు లొంగి లోలోన కుములుచు కృంగి
ఎదలోన ఎండి నశించి ఎదుగేమి లేక కృశించి
ప్రభుయేసు బిలచుచు నుండ పరితృప్తి నొందలేవా ॥
2. జీవించ నీవు వేసారి పయనించు ఓ బాటసారి
ఇంకెంత కాలమీ బ్రతుకు ఇకనైన తీరని బరువు
నీ భారమంతయు మోసి విశ్రాంతి నీయు నేసు ॥

## 141.

ఎన్నినాళ్ళ గమనమో - యెంత దూర పయనమో
ఈ ధరిత్రిలోన నీ - బ్రతుకు దినములెన్నియో ॥

1. గడ్డిపువ్వు వంటిది - భూ నివాస జీవితం
ఎంతలోన విరియునో - అంతలోనే వాడును ॥
2. నీటిమీద లేచిన - ఆవిరంటి బ్రతుకయో
క్షణము కూడ నిలువదు - గాలిలోన కలియును ॥
3. చేదనుండి జారెడి - నీటి బిందు బ్రతుకయో
జారుతున్న బిందువు - యెవరి తరము నిలుపగ ॥
4. త్రాసు మీద ధూళిలా - యెగిరిపోవు జీవితం
కలలు కన్న జీవితం - కలిసిపోయె నేలలో ॥
5. నీటిమీద తేలిన - బుడగ వంటి బ్రతుకయో
ఎపుడు పగిలిపోవునో - యే నరునికి తెలియదు ॥

6. యేసే సత్య మార్గము - యేసే నిత్యజీవము
యేసు నమ్మువారికి - నిత్యజీవ మొసగును ॥

## 142.

నా ప్రాణమా నా సర్వమా - ఆయన చేసిన
మేళ్లన్ మరువకు - మరువకుమా ॥

1. నా జీవిత గమనము - నా జీవన గమ్యము
నా ఎత్తైన శైలము నా రక్షణ శృంగము
అందులకై యెహోవాకు - స్తుతిగానము చేసెదను ॥

2. నా ఆలోచనా కర్త - నా ఆదరణ కర్త
నా ఆశ్చర్య దుర్గము - నా ఆనంద మార్గము
అందులకై యెహోవాకు - స్తుతిగానము చేసెదను ॥

## 143.

ఫలముల నాశించిన పరలోక తండ్రీ తేరి చూచుచున్నాడు
నీవైపు - ప్రేమతో నిను పెంచిన ప్రియతోట మాలి
పరీక్షించుచున్నాడు నీ కాపు - ఫలియింపకుండుట నీకు
న్యాయమా యజమాని సహనముతో చెలగాటమా ॥

1. ఐగుప్తునుండి పెరికి తెచ్చినాడు సంఘ ద్రాక్షతోటలో నిన్ను
నాటినాడు చుట్టుత్రవ్వి ఎరువు వేసి నీరు పోసినాడు తన
స్వాస్థ్యముగా నిను ప్రత్యేక పరచినాడు ॥

2. వెదకి నపుడు నీ యొద్ద ఫలము లేకయుంటే ఆకులతో
నిను చూచి తండ్రి సంతసించునా ఇవ్వబడిన సమయములో
వర్ధిల్ల కుంటే మోడు లాంటి నిన్ను ఇంక నరికివేయ కుండునా॥



## 144.

దేవా వెంబడించితి నీ నామమున్ - జీవితేశ్వర
నా జీవితాశ నీవే - రావే నా భాగ్యమౌ యేసువా

1. యేసూ! నీదు ప్రేమను నేవింటిని - భాసురంబగు
నీ సిలువనే గంటినీ - యేసువాడను నేనంటిని ॥

2. స్వామీ! నీదు ప్రేమను నేగంటిని - సంఘమందును
నా పొరుగువారికి నీ సత్యసువార్తనే జాటుదున్

3. ప్రభో! ప్రారంభించితి ప్రయాణమున్ - పరలోక
యెరూషలేము పురికిన్ - పావనా జూపుము మార్గము

4. నాధా! ఈదలేను యీ ప్రవాహమున్ - నీదరిన్ గాననీ
కెరటాల ధాటిచే - నావికా రమ్మునన్ బ్రోవుము

5. రాజా! నీదు రాజ్యములో చేరితి - రమ్యమౌ రాజ్య
మందున నన్ వాడుము - రక్షణా నందము గూర్చుము ॥

## 145.

ఈ దినం అనుకూలపు సమయం
అన్నిటిలో మధురం యేసుడిచ్చేటి ఈ తరుణం ॥

1. తప్పి చెదరిన కుమారుని - తప్పులన్ని మన్నించు జనకుని
చెంత జేరగా చింత దీరగా - వంతలన్ని తీరే దినం ॥

2. పాపి పశ్చాత్తాప పడ - పరమందలి దూత లబ్బుర పడ
సంతసమున వింత పాటల - నెంతగానో పాడే దినం ॥

3. పాపపు బ్రతుకులు తీరే దినం - పాపి క్రీస్తుతో స్నేహమందే దినం
పాపము బోయెనే శాపము దీరెనే కాపరి నన్ను గాచె దినం॥

**146.**

ఈ దినమో మరెప్పుడో యేసుని రాకడ తెలియదు
ఈ దినమే మార్పునొందుడి నూతన జీవిత మరయుడి ॥

1. చెట్టులు మిమ్మును చేర్చవు పుట్టలు మిమ్మును పిలువవు
పిలుచువాడు శ్రీ యేసుడే నూతన జీవిత మరయుడి ॥

2. వెండి బొమ్మలు మిమ్ము వెలిగించవు రాతి బొమ్మలు
మిమ్ము రక్షించవు - రక్షించువాడు శ్రీ యేసుడే నూతన జీవిత మరయుడి॥

3. పాపపు గుంపు విడువుడీ పాపపుటాశలు మరువుడీ
పాప క్షమాపణ బొందుడి పరిపూర్ణ భక్తితో జీవించుడి ॥

4. ఎంతకాలము మీకు పంతము చింత లేదా మీకు కొంచెము
చింతించుచున్నాడు శ్రీ యేసుడు సిగ్గుమాలిన పనుల మానుడి॥

**147.**

ఓ మానవుండ నీ గతి ఏమౌనో తెలియునా
ఏమేమి చేయుచుంటివో తప్పించుకొందువా?

1. ఆ... ఆ... అంత్య తీర్పునందున యేసు నీ రక్షకుడే
మహాభయంకరమౌ సింహంబుగానుండు ॥

2. లోకాలు పుట్టినప్పటి నుండి మృతులైన
ఏ కులాజుడైన నాటికి తీర్పులో నిలుచును ॥

3. మృతులైన ఘనులు హీనులు యేసయ్య యెదుటను
ప్రతివారు నిలిచి యుందురు బ్రతికిన రీతిగనే ॥

4. గ్రంధాలు విప్పబడగ గ్రంధాలలో వారి
గ్రంధంబు బట్టబయలై పొందెదరు తీర్పును ॥



5. నరులెల్ల క్రియలచొప్పున మరి తీర్పు పొందుదురు
మరణము మృతుల లోకము గురియౌను అగ్నికి ॥

6. ఈనాడు నీవు కూడను యేసుని విడచినచో
ఆనాడు నీవు కూడను అందుండి యేడ్చెదవు ॥

7. దేవుని జీవగ్రంధము దేవుడు తెరచును
ఎవ్వాని పేరందుండదో వాడగ్నిలో బడును ॥

**148.**

స్తుతియాగము చేయుదము - స్తుతి గీతము పాడెదము
స్తుతులందు మా యెహోవా - స్తోత్రార్హుడా ఘనుండా ॥

1. సర్వజగతికి కర్తవు - సర్వజనులకు తండ్రివి
సర్వజ్ఞానము కల్గినట్టి - సర్వశక్తి సంపన్నుడా ॥

2. నిత్యజీవ ప్రదాతవు నీతి కల్గిన రాజువు
నిత్య జీవము కల్గినట్టి నిత్య సత్యదేవుడా ॥

3. ప్రేమయై వెలుగొందు వాడవు పూర్ణ శుద్ధ పవిత్రుడా
దీర్ఘశాంతము కల్గినట్టి న్యాయమూర్తివి నీవేగా ॥

4. ఆత్మయై వెలుగొందు వాడవు అది అంతము
లేని వాడవు దివ్యకాంతులు కల్గినట్టి తేజోమూర్తివి నీవేగా॥

**149.**

ఏ గుంపులో నుంటివో యెరిగి తెలుసుకో, గుర్తెరిగి
తెలుసుకో - జాగుచేయక వేగమేలుకో ॥

1. మరణ మనెడు మొదటి గుంపు మారని గుంపు
నిర్జీవపు గుంపు దురాత్మ బలముతో తిరిగెడు గుంపు ॥

2. మెచ్చుకొనుట కిచ్చకంబులాడెడి గుంపు నులివెచ్చని
గుంపు - చచ్చి యుండిన సమాధుల గుంపు ॥

3. కరుణలేక కఠినమైన కరుగని గుంపు గుర్తెరుగని
గుంపు - కరకు కల్గిన కఠోరపు గుంపు ॥

4. యేసువాక్య మనగనేమో ఎరుగని గుంపు విననియ్యని
గుంపు - ముద్రవైచిన మూర్ఖుల గుంపు ॥

5. ధరణి నరుల తరిమికొట్టు దయ్యపు గుంపు అదే
కయ్యపు గుంపు - పరమ తండ్రిని ఎదిరించెడు గుంపు ॥

## 150.

యేసునాథ కథా సుధా రసమిదిగో పానము సేయరే
దోసకారి జనంబులారా దురిత భావముల బాయరే ॥

1. ఇహ పరంబుల ఎవనిచే సృజియింపబడియెనో చూడరే
యహహ యా విభుడవతరించెను అతని గుణముల బాడరే॥

2. దురిత భరితుల దుష్ట చరితుల నరయ వచ్చెను జూడరే
స్థిరముగ మది నమ్మి యా ప్రభు కరుణ మది గొనియాడరే॥

3. పనికిమాలిన వేలుపుల దెస పరుగలెత్తుట మానరే
తనువు మీ కొరకిచ్చు క్రీస్తుని దయకు బాత్రత బూనరే ॥

4. మరణ బలి రక్తమున మన యందరిని బ్రోవను వచ్చెను
గరుణతో బాపుల బిలుచు గురు దరికి బోవుద మిచ్చను ॥

5. పరమ తత్వ విధాన బోధలు బాగుగా బ్రకటించెను
చిరసుఖాస్పద పదము గోరిన జీవులకు వినిపించెను ॥



6. మరణ మొందిన కొందరికి దా మరల బ్రాణము లిచ్చెను
పరమహాద్భుత కార్యముల నిద్ధర ననేక మొనర్చెను ॥

7. కుటిల బుద్ధుల ద్రోచి సజ్జన గోష్టి నుండుట గోరరే
దిటముగను నెమ్మదిని మీరొందుటకు క్రీస్తుని జేరరే ॥

## 151.

సీయోను పాటలు - సంతోషముగ
పాడుచు సీయోను - వెళ్ళుదము

1. లోకాన శాశ్వతానంద మేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు
పొందవలె నీ లోకమునందు కొంతకాల మెన్నో శ్రమలు ॥

2. ఐగుప్తును విడచినట్టి మీరు - అరణ్యవాసులే యీ ధరలో
నిత్య నివాసము లేదిలలోన - నేత్రాలు కానానుపై నిల్పుడి ॥

3. మారాను పోలిన చేదైన స్థలముల - ద్వారా పోవలసి యున్ననేమి
నీ రక్షకుండగు యేసే నడుపును-మారని తనదు మాటనమ్ము॥

4. ఐగుప్తు ఆశలన్నియు విడచి - రంగుగ యేసుని వెంబడించి
పాడైన కోరహు పాపంబు మాని - విధేయులై విరాజిల్లుడి ॥

5. ఆనందమయ పరలోకంబు మనది - అక్కడ నుండి వచ్చునేసు
సీయోను గీతము సొంపుగ కలసి-పాడెదము ప్రభుయేసుకుజై॥

## 152.

నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును
ఏడాది కోడెలనా? వేలాది పొట్టేళ్ళనా ?

1. వేలాది నదులంత విస్తారతైలంబు - నీకిచ్చినా చాలునా?
గర్భఫలమైన నా జ్యేష్ఠపుత్రుని - నీకిచ్చిన చాలునా? ॥

2. మరణపాత్రుడనై యున్న నాకై - మరణించితివా సిలువలో
కరుణ చూపి నీ దివ్యమార్గాన - నడిపించుమో యేసయ్యా॥

3. విరిగి నలిగిన బలియాగముగను - నా హృదయమర్పింతును
రక్షణ పాత్రను చేబూని నిత్యము - నిను వెంబడించెదను॥

**153.**

ప్రేమా యేసుని ప్రేమ - అది ఎవ్వరు కొలువలేనిది
నిజము - దీనిని నమ్ముము - ఇది భువి యందించలేనిది ॥

1. తల్లిదండ్రుల ప్రేమ - నీడవలె గతియించును
కన్నబిడ్డల ప్రేమ - కలలా కరిగిపోవును

**॥ఎన్నడెన్నడు మారనిది నా యేసుని దివ్యప్రేమ**
**ఎన్నడెన్నడు మారనిది - నా యేసుని నిత్యప్రేమ ॥**

2. భార్యభర్తల మధ్య - వికసించిన ప్రేమ పుష్పము
వాడిపోయి రాలును త్వరలో - గూడులా మిగిలిపోవును ॥

3. ధరణిలోన ప్రేమలన్నియు - స్థిరముకావు తరిగిపోవును
క్రీస్తు యేసు కల్వరి - ప్రేమ కడవరకు ఆదరించును ॥

**154.**

1. సీయోను రాజు వచ్చును మదిన్ సిద్ధపడు
మీ తనువుల్ శుద్ధి చేయుడి మీ రాజు వచ్చును ॥

2. అన్యులు ప్రశ్నింతురు మీ హృదయరాజు యెవరని
ఆ ప్రభుని స్వరము విన్నవారు ప్రభుని మహిమ పరతురు ॥
క్రీస్తే మన రారాజని ఉత్సహించెదము ॥



3. త్వరగా వచ్చు నా ప్రభు నా పేరు పిల్చు నా ప్రభు నీ
హృదయ ద్వారము తెరువుము ఆ ప్రభుని చెంత చేర్చుకో
తృణీకరించు వారలు నశింతురేకమై ॥

4. మారుమనస్సు నొందుడి ఆ ప్రభుని సేవ చేయుడి
తృణీకరించు వారలు నశింతురు నిజంబుగా
నీ హృదయమున్ పరీక్షించు ఆ ప్రభుని చేర్చుకో ॥

**155.**

నన్ను గన్నయ్య రావె నా యేసు
నన్ను గన్నయ్య రావె నా ప్రభువా ॥

1. ముందు నీ పాదర విందము - లందు నిశ్చల భక్తి ప్రేమను
బొందికగాజేయ రావే నా డెందమానంద మనంత మైయుప్పొంగ॥

2. హద్దులేనట్టి దురాశల - నవివేకినై కూడియాడితి మొద్దులతో
నింక కూటమి - వద్దయ్య వద్దయ్య వద్దయ్య ఓ తండ్రి ॥

3. కాలము పెక్కు గతించెను - గర్వాదులెడతెగవాయెను ఈలోక
మాయ సుఖేచ్ఛలు - చాలును చాలును చాలునయో తండ్రి॥

4. దారుణ సంసార వారధి-దరిజూపి బ్రోవ నీ కన్నను కారణ
గురువు లింకెవ్వరు-లేరయ్య లేరయ్య లేరయ్య ఓ తండ్రి ॥

5. నావంటి దుష్కర్మ జీవిని - గేవలమగు నీదు పేర్మిని దీవించి
రక్షింప నిప్పుడే - రావయ్య రావయ్య రావయ్య ఓ తండ్రి ॥

**156.**

పరలోకమే మా స్వాస్థ్యము ఎప్పుడు చూచెదమో
మా యింపైన యేసుని ఎప్పుడు చూచెదమో ॥

1. ఆకలి దప్పులు చింతలు మనో దుఃఖము లేదక్కడ
మహిమ కిరీటం బొంది ప్రియుని పాడెదం వేడెదమ్ ॥

2. సిలువ వేయబడితిమి ఇక జీవించుట యేసు
ప్రభుని మహిమయే మాదు లక్ష్యము

3. యేసే మా నమ్మకము ఈ భూమి మా సొంతం కాదు
పరిశుద్ధ మనస్సుతో యేసుని వెంబడింతుం

4. పరుగును జయముతో మా పరుగును తుద ముట్టింతుం
విశ్వాసత్రోవలో అలయక పరుగిడెదం

5. క్రీస్తే మా రక్షకుడు శాఖలు మము రక్షింపవు
ఆయన సంఘములో సంతోషము నొందెదం ॥

**157.**

నూతన యెరూషలేము పట్టణము పెండ్లికై అలంకరింపబడు
చున్నది-దైవ నివాసం మనుష్యులతో కూడియున్నది వారాయ
నకు ప్రజలై యుందురు-ఆనంద మానంద మానందమే ॥

1. ఆదియు నేనే అంతము నేనై యున్నాను
దుఃఖములేదు మరణము లేదు - ఆనంద ॥

2. దప్పిగొను వారి దాహము తీర్చుటకై
జీవజలముల బుగ్గయు కలదు - ఆనంద ॥



3. అసహ్యమైనది నిషిద్ధమైనది చేయువారు
ఎవ్వరు దానిలో లేనేలేరు - ఆనంద ॥

4. జనముల స్వస్థపరచుటకై వినియోగించు
జీవ వృక్షము యొక్క ఆకుల గలవు - ఆనంద ॥

5. సూర్యాచంద్రులు దానికక్కరలేదు
పరలోక దీపం గొఱ్ఱెపిల్లయే - ఆనంద ॥

**158.**

పరలోకము నా దేశము - పరదేశినేనిల మాయలోకమే గదా
యాత్రికుడను - నేను యాత్రికుడను ॥

1. ఎంతో అందమైనది-పరలోకము అసమానమైనది - నా దేశము
ఎల్లప్పుడు విశ్వాసముతో -యాత్రను సాగింతును ॥

2. దూతలు పాడుచుందురు-పరమందునా దివారాత్రములందు
పాడుచుందురు పావనుని చూచి నేను-హర్షింతును నిత్యము॥

3. రక్షకుని చెంతకు-యెప్పుడేగెదన్ వీక్షించెదనెప్పుడు నాదు
ప్రియుని కాంక్షించెద నామదిలో-ఆయన చెంత నుండ ॥

4. అద్దరికి యెప్పుడు-నేను వెళ్ళెదన్ అగుపడుచున్నది - గమ్య
స్థానము అచ్చటనే చూచెదను - పరిశుద్ధులెల్లరిన్ ॥

5. నిత్యానందముండును-పరమందున నీతి సమాధానము
ఉండునచ్చట పొందెదను విశ్రాంతిని-శ్రమలన్నియు వీడి ॥

**159.**

గాఢాంధకారములో నేనడిచిన వేళలలో కంటిపాపవలె నన్ను
కునుకక కాపాడును ప్రభువైన యేసునకు-జీవితమంతా
పాడెదన్ జడియను బెదరను, నాయేసు నాతో నుండగా ॥

1. అలలతో కొట్టబడిన-నా నావలో నేనుండగా ప్రభు యేసు కృప
నన్ను విడవక కాపాడును అభయమిచ్చి నన్ను-అద్దరికిచేర్చును॥

2. మరణపు లోయలలో-నే నడిచిన వేళలలో నీ దుడ్డుకర్రయు
నీ దండము ఆదరించును శుద్ధాత్మతో నింపును-నా గిన్నె పొర్లుచున్నది

3. పర్వతములు తొలగినను-గెడ్డలు తత్తరిల్లినను నీ కృప నన్ను
విడువదు నీ నిబంధన తొలగదు నీ సత్య సమాధానమే-నన్ను నడుపును

**160.**

**The Rol Call**

1. అంత్యదినమందు దూత బూరనూదుచుండగా నిత్య
వాసరంబు తెల్లవారగా రక్షణందుకొన్నవారి పేర్లు
పిల్చుచుండగా నేను కూడ చేరియుందు నచ్చటన్
॥నేను కూడ చేరియుందున్ నేను కూడ చేరియుందున్
నేను కూడ చేరియుందున్ నేను కూడ చేరియుందు నచ్చటన్॥

2. క్రీస్తునందు మృతులైన వారు లేచి క్రీస్తుతో పాలు పొందునట్టి
యుదయంబునన్, భక్తులార, కూడి రండియని పిల్చుచుండగా
నేను కూడ చేరియుందు నచ్చటన్॥



3. కాన యేసుసేవ ప్రత్యహంబు చేయుచుండినే
క్రీస్తు నద్భుతంబు ప్రేమ చాటుచు కృపనొందువారి
పేర్లు యేసు పిల్చుచుండగా నేను కూడ చేరియుందు నచ్చటన్॥

**161.**

సంఘమా - మేలుకొనుమా - ప్రేమ భావాలు నింపుకొనుమా॥

1. ధనము - బలమని తలపోయక - కలహం, ద్వేషం విడనాడుమా
రక్షకుడేసుని-ఆశించుమా-కలుగును క్షేమము-కలకాలము ॥

2. కలదు విలువ ప్రభుసేవకు - కలిసి మెలసి - నడయాడుమా
చెలిమి కలిగి జీవించగా-కలతవెలత ఎడబాయును॥

3. మనసు నిలుపు - న్యాయానికి - నిజము పలుకు-ప్రతివానితో
కలదు జయము - సత్యానికి-సాగిపొమ్ము ప్రభుదారిలో ॥

**162.**

1. నేనీ వాడనై యుండగోరెదన్ యేసు ప్రియరక్షకా
నీవు చూపు ప్రేమను గాంచితిన్ నను జేర్చునీదరిన్ ॥

॥నన్ను చేర్చు చేర్చు చేర్చు రక్షకా నీవు పడ్డ సిల్వకున్
నన్ను జేర్చు చేర్చు చేర్చు రక్షకా గాయపడ్డ ప్రక్కకున్ ॥

2. నన్ను ప్రతిష్ట పర్చు మీ నాధా నీదు కృపవల్లనే
నాదు నాత్మ నిన్ను నిరీక్షించు నీ చిత్తంబు నా దగున్ ॥

3. నీదు దివ్య ప్రేమాతిశయము ఇహ బుద్ధికందదు
పరమందున దాని శ్రేష్ఠత నేననుభవించెదన్ ॥

**163.**

1. జీవమిచ్చు దేవుడా మమ్ము - జీవ మార్గమందు నడుపుము
జీవజలము పారు ఊటలు - జీవమిచ్చి మమ్ము నడుపుము
॥నీవే మా రక్షణ నీవే మా కేడెము నీవే మా దుర్గము నీవే మా ఆశ్రయం
జీవజలము పారు ఊటలు - జీవమిచ్చి మమ్ము నడుపుము॥

2. జ్ఞానహీనులైన మమ్మును - అంధులమై యున్న మమ్మును
శుభ్రపరచు సీయోనులో - దూరపరచు అంధకారము ॥

3. క్రీస్తు యేసు వచ్చినప్పుడు - చీకటంత తొలిగిపోవును
క్రీస్తు రాజు సన్నిధిలో - పొందెదము నిత్యజీవము ॥

**164.**

**దేవుని యందు నిరీక్షణ**

దేవుని యందు నిరీక్షణ యుంచి
ఆయనను స్తుతించు నా ప్రాణమా

1. ఏ అపాయము రాకుండ నిన్ను దివారాత్రులు కాపాడువాడు
ప్రతిక్షణం నీ పక్షముండు రక్షకుడు ॥

2. చీకటిని వెలుగుగా చేసి ఆయనే నీ ముందు నడచువాడు
సత్యమగు జీవమగు మార్గమేసే ॥

3. తల్లి తన బిడ్డను మరచినను మరువడు నీ దేవుడు నిన్ను
తల్లి కన్న తండ్రి కన్న ఉత్తముడు ॥

4. నీకు విరోధముగా రూపించిన ఏవిధ ఆయుధము వర్థిల్లదు
శత్రువులు మిత్రులుగా మారుదురు ॥



5. స్తుతి మహిమలు నీకే ప్రభు నిత్యము నిన్నే కొనియాడెద
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ॥

**165.**

రండీ, రండీ వినిపించుదాము - ప్రభుయేసు ప్రేమగీతం
రండీ రండీ సాగించుదాము - శ్రీ యేసు శాంతి సమరం ॥

1. శ్రీ యేసు మనకు యజమానుడు - ఆయన శాంతి కరుడు
స్తోత్రార్హుడు - స్తుతిపాత్రుడు-మనుజాళికే ప్రాణప్రియుడు॥

2. దైవసుతుడై జనియించినాడు - పరలోకమును వీడినాడు
మన పాపములకై బలియైనాడు - చావును జయించినాడు॥

3. న్యాయాధిపతిగా రానున్నవాడు - రాజాధిరాజు ఘనుడు
నవజీవన ప్రాప్తి జరిగించువాడు - క్రీస్తేసు కరుణామయుడు॥

4. అపవాది క్రియలు లయపర్చువాడు - అపురూప దైవసుతుడు
ఆశ్చర్యకరుడు అసమానరేడు-అసలైన సంఘ వరుడు ॥

**166.**

ఆనందం మహానందం నా ప్రియుని స్వరం మధురం
ముఖము మనోహరం ప్రియుని ముఖము మనోహరం ॥

1. నశియించిన పాపిని నాకు శాశ్వతమైన కృపజూపి
నా యేసుడేగా రక్షించెను గా నా ప్రభువును నే సేవింతునుగా॥

2. వేడుకతో విందు శాలకును తోడుక వెళ్ళును నా ప్రియుడు
కోరిన ఫలములు తినిపించును కూరిమితో నా ప్రియ ప్రభువు॥

3. ఆనంద భరితనై నేను అతని నీడను కూర్చుందును
వాడబారను యేనాటికిని నే వరదుని బాడుచు నుండెదను॥

4. ఎంతో ప్రేమతో ప్రేమించే వింతగను ప్రభు దీవించె
అంతము వరకు యేసునిచెంత నేనుందును ఆనందముతోను॥

## 167.

ప్రభు యేసు నా రక్షకా నొసగు కన్నులు నాకు
నిరతమునే నిన్ను జూడ - అల్ఫయు నీవే ఒమేగయు నీవే ॥

1. ప్రియుడైన యోహాను పత్మాసులో ప్రియమైన యేసు నీ
స్వరూపము ప్రియమార జూచి బహు ధన్యుడయ్యె ప్రియ ప్రభు
నిను జూడ నిమ్ము ॥

2. లెక్కలేని మార్లు పడిపోతిని దిక్కులేని వాడ నే నైతిని
చక్కజేసి నా నేత్రాలు దెరచి గ్రక్కున నిన్ను జూడ నిమ్ము ॥

3. ఎరిగి ఎరిగినే చెడిపోతిని యేసూ నీ గాయము రేపితిని
మోసపోతిని నేను దృష్టి దొలగితి దాసుడ నిన్ను జూడనిమ్ము॥

4. ఎందరేసుని వైపు చూచెదరో పొందెదరు వెల్గు ముఖమున
సందియంబు లేక సంతోషించుచు ముందుకు పరుగెత్తెదరు॥

5. విశ్వాస కర్తా ఓ యేసుప్రభూ కొనసాగించువాడా యేసుప్రభూ
వినయముతో నేను నీ వైపు జూచుచు విసుగక పరుగెత్త నేర్పు॥

6. కంటికి కనబడని వెన్నియో చెవికి వినబడని వెన్నియో
హృదయ గోచరము కాని వెన్నియో సిద్ధపరచితివా నాకై ॥

7. లోకభోగాలపై నా నేత్రాలు సోకకుండునట్లు కృప జూపుము
నీ మహిమ దివ్య స్వరూపము నిండార నను జూడ నిమ్ము॥



## 168.

బండల నుండి మెండుగ ప్రవహించుచున్నది మెండుగ నింపు
చున్నది-సజీవ జలనది జీవ జలనది సజీవ జలనది

1. దాహము గొన్న వారికి దాహము తీర్చుచున్నది
పానము సేయది గానము నీకది ఆగు, త్రాగు, సాగు...జీవ జలనది

2. ఎండినమూ ఎడారిని బండలనైన గుండెను పండించుచున్నది
మండించుచున్నది రండి, రండి, రండి ..... జీవ జలనది

## 169.

1. సాగెదను నేను యేసు తోడను - లోకమంతా యేసుకై
గెల్వ సాగెదన్-ఆటంకబులెన్ని శోధనంబు లుండినన్ ॥
వెనుక తట్టు చూడకుండ సాగిపోవుదున్ - సాగెదన్ ముందుకే॥
గెల్వసాగెదన్ - చాటిస్తూ పాప ఫలితము, ఆ ఘోర నరకము
శ్రీ యేసు ప్రేమను - పరలోక రాజ్యము

**॥ఆనందమే, ఆనందమే సిల్వ వార్త చాటుట ఆనందమే
ఎంత సుందరంబులైనవి యా పాదములు
సిద్ధమనుసు తోడ సేవకెళ్ళినప్పుడు ॥**

2. పాప వ్యసనములలో పడి చెడియున్న - దుష్ట లక్షణములతో
నశించిపోయినా - నామకార్థ క్రైస్తవంతో జీవిస్తూ వున్న
పలువిధ మతంబులందు సాగిపోతున్న - అయ్యయ్యో
చూడుము దేశప్రజలను - చావుకై పట్టుబడితిరి
విడిపింపరెవ్వరు, పోయెదవా నీవు - రక్షింపవారిని ॥

3. ఈ సువార్త సేవకొరకు పిలువబడితిమి - చాటుటకు
ఎంతయో ఋణస్థులమేగా - ప్రకటించెడి భారం మోప
బడియున్నది - ప్రకటింపనిచో అయ్యో నాకు శ్రమయేగా
వెళ్ళెదన్ సర్వలోక ప్రజల యొద్దకు - సువార్త సేవ విషయంలో,
సిగ్గేమి లేకుండ, శిష్యులుగా చేద్దాం సమస్త జనులను ॥

## 170.

ప్రేమ శాశ్వతకాలముండును - ప్రేమ అన్నిటిలో శ్రేష్ఠము
ప్రేమ విలువను సిలువజూపె - ప్రేమ ఎట్టిదో ప్రభువు నేర్పె
ప్రేమ చూపు నరుల యెడల - ప్రేమ కలిగియుండు ప్రియుడా

1. ప్రేమలో దీర్ఘశాంతము - ప్రేమలో దయాళుత్వము
ప్రేమ సహింప నేర్పును ప్రేమ కలిగియుండు ప్రియుడా॥
2. ప్రేమలో డంబముండదు - ప్రేమ ఉప్పొంగదెప్పుడు
ప్రేమలో తగ్గింపున్నది - ప్రేమ కలిగియుండు ప్రియుడా ॥
3. ప్రేమించు సహోదరుని - ప్రార్థించు శత్రువుకై
ప్రేమ యేసుని మనస్సు - ప్రేమ కలిగియుండు ప్రియుడా ॥
4. ప్రేమలో సత్యమున్నది - ప్రేమ సంతోషమిచ్చును
ప్రేమయే సమాధానము - ప్రేమ కలిగియుండు ప్రియుడా॥
5. విశ్వాసము నిరీక్షణ - ప్రేమ ఈ మూడు నిలుచున్
వీటిలో శ్రేష్టమైనది - ప్రేమయే, ప్రేమ ॥



## 171.

అర్పింతు స్తుతుల్ - నీ సిలువలోన చూపిన నీ ప్రేమకై
మరణమొంది సమాధినుండి మరల లేచితిని ॥

1. తలను ముండ్ల కిరీటము పొంది కాళ్లు చేతుల్ గ్రుచ్చబడీ
బలియైతివీ గొఱ్ఱె పిల్లవలె నా కొరకే ఓ ప్రభువా ॥
2. నీ చింత వలన నాకు శాంతి కల్గె నీ సిలువ వలన కిరీటం
నీ మరణమే నా జీవమాయె నీ ప్రేమ గొప్పదెంతో ॥
3. నేను జూచెడి మహిమ స్వర్గము నీ వలన కలిగెను
ఆనంద భాష్పముల తోనే స్తుతియింతు ఈ దినము నీ కొరకే॥
4. నీ సిలువలో తొలిగె నా నీచ పాపము నే ద్వేషింతు నన్నియును
నీ సింహాసనమే నాలోన యుంచుము నిన్ను నే స్తుతియింతును॥

## 172.

వెదకని నాకు దొరికితివి - నను రక్షింప వెదకితిని

1. నీ మార్గంబును - తొలగితిని నిన్నెరుగకయే -మెలిగితిని
కన్నులు గానక - తిరిగితిని మంటిని నేనని - మరచితిని ॥
2. ఎంతగానో నను-ప్రేమించి ఈ లోకమునకు అరుదెంచి
దాసుని రూపము-ధరియించి నా పాపములను-భరియించి॥
3. నాకై ప్రాణము బెట్టితివి మధ్యపుగోడ పడగొట్టితివి
నీ మందిరముగ కట్టితివి నీ కొమరునిగ నిలబెట్టితివి ॥
4. నీ శక్తితో నను నింపుము నీ పనికై నను పంపుము
నిత్యము నను నడిపించుము నీ శిష్యునిగా నుంచుము ॥

**173.**

హల్లెలూయ స్తుతి మహిమ ఎల్లప్పుడు
దేవుని కిచ్చెదము ఆ ... హల్లెలూయ

1. అల సైన్యములకు అధిపతి ఆయనే ఆ దేవుని స్తుతించెదము
అల సంద్రములను దాటించిన ఆ యెహోవాను స్తుతించెదము॥

2. ఆకాశము నుండి మన్నాను పంపిన దేవుని స్తుతించెదము బండ
నుండి మధురజలమును పంపిన ఆదేవుని స్తుతించెదము॥

**174.**

వినరమ్మ యేసునాధుడ నా మనవిని యిప్పుడు
ఘనమైన నీదు నెనరుచే నను గావుయెప్పుడు ॥

1. ఎక్కడిద్దరు ముగ్గురు నీ యొక్క పేరటన్
జేరు టెక్కడో నేనక్కడ కేతెంతునంటివి ॥

2. మరియెవరు దిక్కు ధరణిలోన వేరులేరుగా
దుర్నరుల కెల్లదెరవు దెల్పినావు నీవెగా ॥

3. మరణమైతి వాహాహా నా కొరకు సిల్వపై
నీ కరుణ కల్గె యీ దురాత్ముని నాపై ॥

4. సకలంబు నీదటంచు మదిని సంతసించెద
వేరొకని కించు కంతయైన నుర్విలేదుగా ॥

5. కోరితి నిను దారిగ నను దూరపర్చకు
నీ కూరిమి నా కొసగి నడుపు మరణావధికి ॥

6. వినయంబు సద్గుణంబు చిత్తమునను గూర్చవే
ఘనమైన నీతి యనుభవంబు గలుగజేయవే ॥



7. దేవ దేవ రావే నిన్ను సేవజేయుదు
నను బావనునిగ జేయవే నే పాపనరుడను ॥

**175.**

ప్రార్ధన వినెడు పావనుడా ప్రార్థన మాకు నేర్పుమయా ॥

1. శ్రేష్టమైన భావము గూర్చి శిష్య బృందముకు నేర్పితివి పరముడ
నిను ప్రణుతించెద ప్రియముగ ప్రభుయేసు ప్రార్ధన నేర్పుమయా॥

2. పరమ దేవుడవని తెలిసి కరము లెత్తి జంటగ మోడ్చి
శిరమును వంచి సరిగను వేడిన సుంకరి ప్రార్థన నేర్పుమయా॥

3. దినములోన చేసిన సేవ దైవచిత్తముకు సరిపోవ
దీనుడవయ్యా ఒంటిగ కొండను చేసిన ప్రార్ధన నేర్పుమయా॥

4. శ్రమలు యేసువా చుట్టగను శత్రుమూక నిను బట్టగను
శాంతముతో శరణునివేడిన గెత్సమనే ప్రార్ధన నేర్పుమయా॥

**176.**

**Sweet Hour of Prayer**

1. ఓ ప్రార్ధనా సుప్రార్ధనా నీ ప్రాభవంబున్ మరతునా
నా ప్రభువున్ ముఖాముఖిన్ నే బ్రణుతింతు నీ ప్రభన్
నా ప్రాణమౌ సు ప్రార్థనా నీ ప్రేరణంబుచే గదా
నీ ప్రేమధార గ్రోలుదున్ ఓ ప్రార్ధనా సుప్రార్ధనా ॥

2. పిశాచి నన్ను యుక్తితో వశంబు జేయ చూచునో
నీ శాంతమైన దీప్తియే నాశంకలెల్ల మానుపున్
నీ శక్తి నేను మరతునా నా శైలమైన ప్రార్ధనా
నా శోక మెల్లదీర్చెడు విశేషమైన ప్రార్ధనా ॥

3. నీ దివ్యమైన రెక్కలే నా దుఃఖ భారమెల్లను
నా దేవుడేసు చెంతకు మోదంబు గొంచు పోవును
సదా శుభంబు లొందను విధంబుజూప నీవేగ
నా ధైర్యమిచ్చు ప్రార్థనా సుధా సుధార ప్రార్థనా ॥
4. అరణ్యమైన భూమిలో నారమ్యమౌ పిస్గానగంబు
రంగు గాను నెక్కినా చిరగృహంబు జూతును
శరీరమున్ విదల్చినే బరంబుపోవు వేళలో
కరంబు నిన్ను మెచ్చెదన్ బరేశుధ్యాన ప్రార్థనా ॥

## 177.

దేవుని ప్రియమగు జనాంగమా సువార్త సేవలో సాగుదమా
జీవం మార్గం యేసేయని - ప్రభుతో సహవాసం చేయుదమా॥
1. వాక్య ఖడ్గమును చేబూని - విశ్వాస కవచమును దొడుగుకొని
సతతము పోరాడుయోధులుగాసాతానుని ఓడించి నిలచెదమా॥
2. పృధివిని వాక్యము విత్తెదమా - ప్రభు తట్టు హృదయమును
ఎత్తెదమా నిరంతరం కృషి చేయుదమానూరంతలుగాపంటకోయుదమా॥
3. క్రియలతో వచ్చు పాపఫలం - జీవించి చచ్చినా భూప్రజలం
ఉచితముగా వచ్చుజీవజలం-రుచిచూచితరింతముచిరకాలం॥
4. సకల పాపముల పరిహారం-ఆకలిని తీర్చు జీవ వరం
మనసున శోభిల్లు మణిహారం-మనయేసు నొసంగెడు
దివ్యాహారం ॥
5. సిలువ మరణము పొందెనుగా - సమాధినుండి మరి లేచెనుగా
జీవన దాతగ నిలచెనుగా - నిత్య జీవమార్గమును జూపెనుగా॥



6. యేసుని చెలిమిని కోరుదుమ-ప్రభు క్రీస్తు సంఘముగ
కూడదము నిరతము క్రీస్తు సంఘములో-
మన తండ్రి దేవుని కొలిచెదమ ॥

## 178.

రాజులు మన కెవ్వరు లేరు
శూరులు మన కెవ్వరు లేరు సైన్యములకు
అధిపతియైన యెహోవా మన అండ

**యుద్ధము యెహోవాదే - యుద్ధము యెహోవాదే.... (2)**

1. బాధలు మనలను కృంగదీయవు
వ్యాధులు మనలను పడద్రోయవు
విశ్వాసమునకు కర్తయైన యేసయ్యే మన అండ ॥
2. యెరికో గోడలు ముందున్నా
ఎర్రసముద్రము ఎదురైనా
అద్భుతదేవుడు మన కుండ భయమేల మనకింక ॥
3. అపవాదియైన సాతాను
గర్జించు సింహమువలె వచ్చినా
యూదా గోత్రపు సింహమైన యేసయ్య మన అండ ॥

## 179.

### సాయం ప్రార్థన

ఈ సాయంకాలమున - యేసుప్రభో వేడెదము
నీ సుదయ రసమొల్క - నిత్యంబు మము గావు ॥

1. చెడ్డకలల్ రాకుండ - నడ్డగించుమి ప్రభో
బిడ్డలము రాత్రిలో - భీతి బాపుము తండ్రీ ॥

2. దుష్టుండౌ శోధకుని - ద్రొక్కుటకు బలమిమ్ము
భ్రష్టత్వమున మేము - పడకుండ గాపాడు ॥

3. నీయేక పుత్రుండౌ - శ్రీ యేసు నామమున
సాయం ప్రార్థన లెల్ల - సరిగ నాలించుమా ॥

4. జనకసుత శుద్ధాత్మ - ఘనదేవా స్తుతియింతుం
అనిశము జీవించి - రాజ్యంబు జేయు మామేన్ ॥

## 180.

యెహోవా నీ కృపను బట్టి - నిత్యము నేను కీర్తించెదను
తరతరములకు నీ విశ్వాస్యతను - నా నోటితోతెలియజెసెదను॥

1. ఫలముల నొసగెడి పావన పూజ్యుని
పూజింతు నేనిల మానకను ॥

2. పాపము బాపెడి పరిశుద్ధ దేవుని
కీర్తింతు నేనిల విడువకను ॥

3. రక్షణ నొసగెడి దివ్య సువార్తను
చాటింతు నేనిల నిరతమును ॥

## 181.

**There is a land that is fairer than day**

1. రవి కాంతిని మించినదౌ
ఒక దేశము దూరమున



వర భక్తులు చూచెదరు
తండ్రి యాశ్రయ మిచ్చునటన్
**“అహహా! త్వరలో మేము చేరుదు మా స్థలమున్**
**అహహా! త్వరలో మేము చేరుదు మా స్థలమున్”**

2. దుఃఖ బాధలు లేక సదా
పూర్ణ శాంతిని బొందుచును
పరిశుద్ధుల కీర్తనలు అందు నెప్పుడు బాడుదుము॥

3. ప్రేమ సాగరుడౌ జనకున్
మాకు నిచ్చిన మేలులకై
మా కృతజ్ఞత జూపుచును
నిత్యమున్ స్తుతియించెదము ॥

## 182.

ఎండినా యెడారి వీచె వడగాలి ఎడతెగని యాత్ర
నడతునెందాకా శ్రీ యేసు నాయక

1. మితిలేని ఎండ - కన రాదు నీడ నీరాయెయాశ రగిలే పిపాశ
యీ కొలిమియందే బలము నొంది
చేతు యాత్ర నిను చేరుదాక ॥

2. బలముడిగిపోయె బరువాయె యాత్ర తడబడగ యానం
కొడిగట్టే ప్రాణం నీ పదములంటి శిరము వంచి
కన్ను మూసి తుది ఘడియ దాక ॥

3. అతి వృద్ధచాయ బలురక్కసైన ఆదరణ లేక పృధి వికలమైనా
నిను వీడనయ్యా ప్రాణ ప్రియుడా
యేసునాధా విడుతు తుదిశ్వాస ॥

## 183.

చూచుచున్నాము నీవైపు - మా ప్రియ జనక -
చూచుచున్నాము నీవైపు = చూచుచు నీ ప్రేమ - సొంపు
సువార్తను - జాఁచుచుఁగరములు-చక్కఁగా నీవైపు ॥చూచు॥

1. మే మరులమై యుంటిమి - మార్గము వీడి - మేమందరము
పోతిమి= ప్రేమచే నప్పుడు - ప్రియ తనయు నంపించి -
క్షేమ మార్గము మాకుఁబ్రేమను జూపితివి ॥

2. నిను నమ్ము పాపులకు - వారెవ్వ రైన - నీ శరణుఁ
జొచ్చువారలకు = ఇనుఁడవు కేడెంబు - నీ జగతిలో
నగుచుఁ-గనుపరచుచుందువు - ఘనమైన నీ కృపఁ ॥

3. దయఁజూచి మము నెప్పుడు - మంచివి యన్నిదయచేయు
మెల్లప్పుడు దయచేరానివి దయచేయుమని కోరదయజూపి
మన్నించు - దయగల మా తండ్రి ॥

## 184.

యెహోవా తండ్రి నామము - పరిశుద్ధమైనది
ఆ పరిశుద్ధుడు నా కాపరి నాకు లేమి కలుగదు ॥

1. నీ శ్రేష్ఠమైన పథకము క్రీస్తేసులో ధ్యానించి
నిరంతము స్తుతింతుము మా రాజువైన దేవా ॥

2. క్రీస్తేసు నందు మమ్ములన్ నీ నీతి నలంకరించి
నిర్దోషమైన జనముగా మా తండ్రి ఇంటికి చేర్చున్ ॥



3. నీ రాజ్యము నీ సంఘము నీ ఆలయమే మేము
ప్రభు యేసుతో మా పయనము నీ పాలనలో సాగ ॥

4. పరిశుద్ధాత్మ బలముతో రూపాంతరమును పొంది
నీ రాజ్యము నీ జీవము మా స్వాస్థ్యము గను పొందన్ ॥

## 185.

ఏ పాప మెరుగని యో పావన మూర్తి పాప విమోచకుండ
నాపాలి దైవమా నా పాపముల కొరకీపాట్లు నొందినావా ॥

1. ముండ్లతో కిరీట మల్లి నీ శిరముపై జల్లాటమున మొత్తిరా
ముళ్లపోట్లకు శిరము తల్లడిల్లగ సొమ్మసిల్లి పోతివా రక్షకా ॥

2. కలువరిగిరి దనుక సిలువ మోయలేక కలవరము నొందినావా
సిలువ నీతో మోయ తులువలు వేరొకని దోడుగా నిచ్చినారా॥

3. చెడుగు యూదులు బెట్టుపడరాని పాట్లకు సుడివడి నడచినావా
కడకు కల్వరిగిరి కడకేగి సిల్వను గ్రక్కున దించినావా ॥

4. ఆ కాలకర్ములు భీకరమ్ముగా నిన్ను నా కొయ్యపై నుంచిరా
నీ కాళ్ళు చేతులు నా కొయ్యకే సూది మేకులతో గ్రుచ్చినారా॥

5. పలువిధంబుల శ్రమలు చెలరేగ తండ్రికి ఎలుగెత్తిమొరలిడితివా
సిలువపై బలుమారు కలుగుచుండెడి బాధవలనదాహమునాయెనా॥

6. బల్లి దుండగుబంటు బల్లెమున నీ ప్రక్క చిల్లిబడ బొడిచినాడా
యుల్లోలములవలె నల్ల నీరుబుకంగ జల్లారెగద కోపము॥

7. కటకటాపాప సంకటము బాపుట కింత పటుబాధ నొందినావా
ఎటువంటిదీ ప్రేమ యెటువంటిదీ శాంతమెటుల వర్ణింతు స్వామీ॥

## 186.

చూడుము ఈ క్షణమే కల్వరిని - ప్రేమ ప్రభువు నీకై
నిలుచుండెను గొప్ప రక్షణ నివ్వ శ్రీ యేసుడు-
సిలువలో వ్రేలాడే పాపులకై ॥

1. మానవులెంతో చెడిపోయిరి మరణించెదమని తలపోయక
ఎరుగరు మరణము నిక్కమని నరకమున్నదని వారెరుగరు॥
2. ఇహమందు నీకు కలవన్నియు చనిపోవు సమయాన వెంటరావు
చనిపోయినను నీవులేచెదవు తీర్పున్నదని యెరుగు
ఒక దినమున॥
3. మనలను ధనవంతులుగ చేయను దరిద్రుడాయెనుమనప్రభువు
రక్తము కార్చెను పాపులకై అంగీకరించుము శ్రీ యేసుని ॥
4. సిలువపై చూడుము ఆ ప్రియుని ఆ ప్రేమకై నీవు యేమిత్తువు
అర్పించుకో నీదు జీవితము ఆయన కొరకై జీవించుము ॥

## 187.

చూడుము గెత్సెమనే తోటలో నా ప్రియుడు
పాపి నాకై విజ్ఞాపన చేసెడు ధ్వని వినబడుచున్నది ॥

1. దేహ మంతయు నలిగి శోకము చెందినవాడై
దేవాది దేవుని ఏక సుతుడు పడు వేదనలు నా కొరకే ॥
2. తండ్రీ ఈ పాత్ర తొలగున్ నీ చిత్తమైన యెడల
ఎట్లయినను నీ చిత్తము చేయుటకు నన్నప్పగించితివనెను ॥
3. రక్తపు చెమట వలన మిక్కిలి బాధనొంది
రక్షకుడేసు హృదయము పగులగ విజ్ఞాపనము చేసెను ॥



## 188.

అపరాధిని యేసయ్యా కృప జూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయె నీ కృపలో నపరాధములను క్షమించు ॥

1. సిలువకు నిను నే గొట్టితిని తులవలతో జేరితిని
కలుషంబులను మోపితిని దోషుండ నేను ప్రభువా ॥
2. ప్రక్కలో బల్లెపుపోటు గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని మక్కువ జూపితివయ్యా ॥
3. ముళ్ళతో కిరీటంబునల్లి నీ శిరమున నిడితి
నా వల్ల నేరమోయె చల్లని దయగల తండ్రి ॥
4. దాహంబు గొనగా చేదు చిరకను ద్రావ నిడితి
ద్రోహుండనై జేసితి నీ దేహంబు గాయంబులను ॥
5. ఘోరంబుగా దూరితిని నేరంబులను జేసితిని
క్రూరుండనై గొట్టితిని ఘోరంపు పాపిని దేవా ॥
6. చిందితి రక్తము నాకై పొందిన దెబ్బల చేత
నిందలు పెట్టితినయ్యా సందేహ మేలనయ్యా ॥
7. శిక్షకు పాత్రుడనయ్యా రక్షణ దెచ్చితి వయ్యా
అక్షయ భాగ్యము నియ్య మోక్షంబు జూపితివయ్యా ॥

## 189.

అదిగదిగో అల్లదిగో కల్వరి మెట్టుకు దారదిగో
ఆ ప్రభువున వేసిన సిలువదిగో ॥

1. గెత్సెమనె ఒక తోటదిగో - ఆ తోటలో ప్రార్థన స్థలమదిగో
ఇచటనే యుండి ప్రార్థించుడని - పలికిన క్రీస్తు మాటదిగో॥

2. శిష్యులలో ఇస్కరియోతు- యూదా యను ఒక ఘాతకుడు
ప్రభువును యూదుల కప్పగింప-పెట్టిన దొంగ ముద్దదిగో ॥
3. ఈ లేఖనము నెరవేరుటకై - ఈ లోకపు పాపము పోవుటకై
పావనుడేసుని రక్తము గల - ముప్పది రూకల-మూటదిగో ॥
4. చలికాచుకొను గుంపదిగో - ఆ పేతురు బొంకిన స్థలమదిగో
మూడవసారి బొంకిన వెంటనే - కొక్కొరొకో యనే కూతదిగో॥
5. గొల్గొతా స్థల అద్దరిని - ఆ తల్లికి చెప్పిన మాటదిగో
సాక్షాత్తు యెహోవా తనయుని - సిలువను వేసిరి చూడదిగో॥
6. గొల్లున యేడ్చిన తల్లదిగో - ఆ తల్లికి చెప్పిన మాటదిగో
యూదుల రాజా దిగిరమ్మనుచు -హేళన చేసిన మూకదిగో॥
7. దాహము గొనుచున్నా ననుచు - ప్రాణము విడిచెను పావనుడు
పరిశుద్ధుడు మనరక్షకుడేసు - మన మది యేమో గమనించు॥

## 190.

నీ రక్తమే నీ రక్తమే నన్ శుద్ధీకరించున్
నీ రక్తమే నా బలము

1. నశించు వారికి నీ సిలువ - వెర్రితనముగా యున్నది
రక్షింపబడుచున్న పాపికి - దేవుని శక్తియై యున్నది ॥
2. నీ సిలువలో కార్చినట్టి - విలువైన రక్తధారచే
పాపము విముక్తి జేసితివి - పరిశుద్ధ దేవా తనయుడ ॥
3. స్తుతి మహిమ ఘనతయు - యుగ యుగంబులకును
స్తుతి పాత్ర నీకే చెల్లును - స్తోత్రార్హ నీకే తగును ॥



## 191.

1. సురూపమైన సొగసైన లేదు త్రుణీకరింపబడెను
విసర్జించిరి - మనుజులెల్లరును దైవమే చేయి వీడెనూ
పదివేలలోన అతి సుందరుండు రూపునెకోల్పోయెనుఆహా...హా॥

**॥పరిశుద్ధమే యేసుని రక్తం ప్రవహించెను కల్వరిలో కడుగ
బడితిన్ పావన రక్తంతో ప్రభుయేసునే ఆరాధింతున్॥**

2. వ్యసనాక్రాంతుడుగా-వ్యాధిగ్రస్తుడుగా కనిపించే నా ప్రియుడు
మనము చూడనొల్లని స్వరూపుడాయె మనమెన్నిక చేయలేదు
పదివేలలోన అతి శ్రేష్టనీయుడు దీనునిగా చేయబడెను॥
3. మన దోషములకై గాయములనొందె స్వస్థత నిచ్చే ప్రియుడే
మన సమాధానార్థ శిక్షాభరియించి నలుగగొట్టబడెను
పదివేలలోన అతి మనోహరుడు రక్తపు ముద్దాయెను ॥
4. తన వేదన గాంచిరి - మృతుడాయెను ప్రియరక్షకుండు యేసు
తిరుగు బాటును చేసిన మనకై విజ్ఞాపన చేసెను ప్రభువు
పదివేలలోన తండ్రికి ప్రియుసుతుడు మృతిబొందియు జీవించెను॥

## 192.

నాదు హృదయపు ద్వారము తెరచెదను
యేసు పాపపు రోగికి నీవే గతి ॥

1. యేసు చచ్చినవారిని లేపితివే-మరి కుంటికి కాళ్ళను యిచ్చితివే
నేను పాపిని రోగిని నీవే గతి - నాకు దిక్కిక లేదిక వేరెక్కడ ॥
2. ప్రభు కుష్ఠును ప్రేమతో ముట్టితివి-మరిదుష్టుల చెంతను చేరితివి
నాదు పాపపు కుష్టును పారద్రోలి-పరిశుభ్రత నియ్యుము నీవేగతి॥

3. యేసు యాయిరు కుమార్తెను లేపితివి-మరి మృతుడగు
లాజరు బ్రతికెనుగా నేను చచ్చిన పాపిని శరణు ప్రభు
నాకు వేరొక మార్గము లేదికను ॥

4. ప్రభు మార్గము ప్రక్కన కూర్చొనిన ఆ ఆంధుని ధ్వనిని
వింటివిగా నేను పాపిని అంధుని యేసుప్రభు- నను దాటకు
దిక్కికలేదు ప్రభూ ॥

## 193.

నా యేసుని ప్రేమకన్న మిన్న యేమున్నది
ఆ ప్రేమ కల్వరిగిరిలో సార్థకంబైనది ॥

1. నీదు ప్రేమయే నాకు జీవము నా సమస్తమును
వర్ణింపగలనా నీదు ప్రేమ ప్రాణ ప్రియుడా ॥

2. నీవు పొందిన శ్రమలన్నియును నాదుడెందములో
సాక్ష్య మిచ్చుచుండ నేను నిన్ను మరతునా ॥

3. నీవు కార్చిన రక్తమే నా ముక్తి మార్గమై
సిల్వలో స్రవించుచు నన్ శుద్ధిచేయుము ॥

4. అర్పింతును నే నా సమస్తము నాదు హృదయమును
నీదు ప్రేమ నన్ను తొందర చేయుచున్నది ॥

## 194.

### When I survey the wondrous Cross

1. మహోత్కృష్టమైన నా ప్రభు విచిత్ర సిల్వజూడనా
యాస్తిన్ నష్టంబుగా నెంచి గర్వంబణంగ ద్రొక్కుదున్ ॥

2. నీ సిల్వగాక యో దేవా దేనిన్ బ్రేమింప నీయకు



నన్నాహరించు సర్వమున్ నీ సిల్వకై త్యజింతును ॥

3. శిరంబు పాదహస్తముల్ సూచించు దుఃఖ ప్రేమలు
మరెన్నడైన గూడెనా విషాద ప్రేమ లీ గతిన్ ॥

4. ముండ్లన్ దుర్మార్గులల్లిన కిరీటమేసు కుండినన్
ఈ భూకిరీటములన్ని దానం దూగంగ జాలునే

5. లోకంబు నేనర్పించిన నయోగ్యమైన ఈవియౌ
వింతైన యేసు ప్రేమకై నాయావజ్జీవ మిత్తును ॥

6. రక్షింపబడ్డ లోకమా రక్షింపజావు బొందినన్
రక్షకుడేసు నిన్ సదా రావంబు తోడ గొల్వుమా ॥

## 195.

నా ప్రాణ ప్రియుడా నా యేసు ప్రభువా
నా జీవితం అంకితం - నీకే నా జీవితం అంకితం ॥

1. నీ సత్యము సమాజములో నీ నీతిని నా హృదయములో
దాచియుంచలేను ప్రభూ స్తుతి యాగముగా
నూతన గీతము నే పాడెద నే పాడెద ॥

2. జ్ఞానులకు నీ సందేశం మత కర్తలకు నీ ఉపదేశము
అర్థము కాకపోయెనే పతితులెందరో
నీ జీవ జలముల త్రాగితిరే, త్రాగితిరే ॥

3. నా యెడ నీకున్న తలంపులు బహు విస్తారములై యున్నవి
వాటిని వివరించి చెప్పాలనే అవన్నియును
లెక్కకు మించినవై యున్నవి, అయ్యున్నవి ॥

## 196.

సిలువలో సిలువలో - సిలువలో నా ప్రభువా
శ్రమలలో శ్రమలలో - శ్రమలలో నలిగేవా ॥

1. సిలువలో నీ మేను - నిలిచెను మేకులతో
బరువుతో నీ తనువు - ఒరిగెను వేదనతో ॥

2. ముళ్ళతో నీ మకుటం - అల్లెను నీ తలపై
చిరకతో నీ దాహం - తీర్చెను ఈ లోకం ॥

3. ప్రక్కలో బళ్ళెముతో - గ్రక్కున పొడిచేరా
రక్తమే చిందెను - శాంతమే మిగిలెను ॥

4. సిలువలో యేసుప్రభు - శ్రమలలో క్రీస్తు మహా
జాలిలేని మా కోసం - యేలనో ఈ సహనం ॥

## 197.

### Jesus, Keep me near the Cross

1. సిల్వచెంత నేసువా చేర్చి నన్ను నుంచు
కల్వరిన్ స్రవించెడు కాల్వలో నన్ముంచు ॥
**॥ సిల్వకే సిల్వకే చెల్లునా విముక్తి**
**కల్వ మొప్ప నద్దరిన్ చేర నాకు ముక్తి**

2. కంపితాత్మ నంధనై కానలేక యుండ
సొంపు మీర బ్రోచితి సూర్య తేజస్కుండ

3. దేవ గొఱ్ఱెపిల్ల నీ దీప్తి నాకు జూపు
నీ వధ ప్రభావమున్ పావనుండ నేర్పు ॥



4. నే నిరీక్షణంబుతో నెప్డు వేచియుందున్
భూ నితాంత వారధిన్ బూని యీదిన మన్దున్ ॥

## 198.

### "Have you been to Jesus"

1. శుద్ధిచేసే యేసుశక్తి బొందినావా యేసురక్తాన
కడుగబడితివా యేసు కృపయందు
నీవు నమ్ము చుంటివా - యేసు రక్తాన కడుగబడడితివా ॥
**॥యేసు రక్తాన కడుగబడితివా ఆత్మ శుద్ధిచేయు రక్తము**
**నీదు జీవితం మచ్చలేని జీవితంబుగా-యేసు రక్తాన**
**కడుగబడితివా ॥**

2. పాపమందు కట్టబడిన పాత జీవితం-యేసు రక్తానశుద్ధి
చేయుము-శుద్ధిలేని ఆత్మకొరకు రక్త ఊటలు యేసు రక్తాన
శుద్ధి చేయుము ॥

3. ప్రతిదినంబు క్రీస్తు వెంబడించుచుంటివా - యేసు రక్తాన
కడుగబడితివా - యేసు మరణమందు శాంతి పొందు
చుంటివా- యేసు రక్తాన కడుగబడితివా ॥

## 199.

### There is a fountain filled with blood

1. ఇమ్మానుయేలు రక్తము ఇంపైన యూటగు
ఓపాపి యందు మున్గుము పాపంబు పోవును

॥యేసుండు నాకు మారుగా ఆ సిల్వ జావగా
శ్రీ యేసు రక్తమెప్పుడు స్రవించు నాకుగా ॥

2. ఆ యూట మున్గి దొంగయు హా! శుద్ధుడాయెను
నేనట్టి పాపి నిప్పుడు నేనందు మున్గుదున్ ॥

3. నా యొక్క పాపమట్టిదే నిర్మూల మౌటకు
రక్షించు గొఱ్ఱెపిల్ల నీ రక్తంబు చాలును ॥

4. నా నాథు రక్తమందున నే నమ్మి యుండినన్
నా దేవుని నిండు ప్రేమ నే నిందు చూచెదన్

5. నా యాయుష్కాల మంతట నా సంతసం - బదే
నా క్రీస్తు యొక్క రొమ్మునన్ నా గాన మిద్దియే ॥

## 200.

ఓ ప్రభువా ఓ ప్రభువా నీవే నా మంచి కాపరివి ॥

1. దారి తప్పిన నన్ను నీవు వెదకి వచ్చి రక్షించితివి
నిత్య జీవము నిచ్చిన దేవా నీవే నా మంచి కాపరివి ॥

2. నీవు ప్రేమించిన గొఱ్ఱెలన్నిటిని ఎల్లప్పుడు చేయి విడువక
అంతము వరకు కాపాడు దేవా నీవే నా మంచి కాపరివి ॥

3. ప్రధాన కాపరిగా నీవు మాకై ప్రత్యక్షమగు ఆ ఘడియలో
నన్ను నీవు మరువని దేవా నీవే నా మంచి కాపరివి ॥

## 201.

శృంగార నగరమది నా యాత్మ చూచుచున్నది
అందాల నగరము నాకున్నది - నా యేసు సన్నిధి నాది



1. కన్నీరే లేదు కష్టాలే లేవు శోధనా బాధలే లేవు
ఆనందగాన తరంగములో నా యేసుకే స్తుతి గీతములు ॥

2. కొండలన్ని ఎగసి తరలివచ్చు వాడు వరుడు ప్రియయేసుడు
బూర శబ్దము వినబడగా క్రీస్తు మహిమను పరికింతుము॥

3. నిత్య మహిమలోనికి పిలుచుచున్నవాడు ప్రియుడు మన
యేసుడు కొంతకాలమే ఈ ధరలో క్రీస్తువాడ నీ శ్రమలు॥

4. పరమతండ్రి దరికి నన్ను చేర్చువాడు కరుణగల యేసుడు
కొంతకాలమే ఈ పయనం చేరుకుందును నా గమ్యం ॥

## 202.

క్రీస్తు సంఘమా దైవరాజ్యమా
సృష్టికే సువార్త చాటు శిష్య బృందమా

1. విభజించుము - సత్యవాక్యమును విశ్వసించుము
లేఖనములను ఒక్కసారె అప్పగింపబడిన బోధ
ఎప్పటికి మారదని - ఎరిగి నడుపుము ॥

2. మతశాఖల పద్ధతులను - మనసు పెట్టకు
హిత వాక్యము వినుటకే - వీనులొగ్గుము
దేవుని చిత్తము కానిది లేనిది నీలో ప్రవేశింపనీయకుమా ॥

3. పృధివిని వాక్యము విత్తుచున్నచో హృదయములు ప్రభువు తట్టు
త్రిప్పెదవు యజమానుడు వచ్చువేళ - మెప్పు పొందగ
నిజముగా నీ తలాంతు వృద్ధి పరచుకో ॥

4. ఆత్మల సంపాదనే - నీ ఆశయము ఆత్మ ఖడ్గమేగదా
నీ ఆయుధము క్రీస్తు సిలువయే నీకు చెరగని ధ్వజము
ప్రభురాజ్య వ్యాప్తికిదే పరమ ధ్యేయము ॥

## 203.

### అంగీకరించుమా

ఆలకించుమా ఈ సమయమందు యేసువార్త
ఆలకించుమా ఈ స్థలమునందు యేసుమాట అంగీకరించుమా

1. ధరణిలో జన్మించినాడు-ధరను పాపజనుల గావ
ఘోర శ్రమల నొందినాడు - దురితములను పరిహరింప ॥
2. మూగవారికి నోరునిచ్చి-రోగులను స్వస్థపరచి
మహిమలెన్నో చూపినాడు - పాపిని నను మార్చినాడు ॥
3. కప్పుకొనక పాపములను - ఒప్పుకొనుము ప్రభునినామం
దూరపరచు దురితములను-గారవించు ప్రాణప్రియుని ॥
4. క్రీస్తు యేసువార్త నమ్మి - క్రీస్తులో బాప్తిస్మమొంది
క్రీస్తు సంఘమందు జేరి - క్రీస్తు మహిమనందు నిలువు ॥

## 204.

### ఆదరణ

నా ప్రియ యేసురాజా ఆదుకో నన్నెపుడు
శోధనలో వేదనలో నిను వీడిపోనియకు ॥

1. కలుషితమగు ఈ లోకం కదిలెను నా కన్నులలో మరణ
శరీరపు మరులే మెదిలెను నా హృదయములో
కల్వరిలో ఆదరించు ఆదరించు ఆదరించు ॥



2. నేరములెన్నో నాపై మోపెను ఆ అపవాది తీరని పోరాటములో
దూరముగా పరుగిడితి కల్వరిలో ఆదరించు ఆదరించు ॥
3. మరచితి నీ వాగ్దానం సడలెను నా విశ్వాసం
శ్రమల ప్రవాహపు సుడులే వడిగా నను పెనుగొనగా
కల్వరిలో ఆదరించు ఆదరించు ఆదరించు ॥

## 205.

ఆశ్చర్యమైన ప్రేమ కల్వరిలోన ప్రేమ మరణము
కంటె బలమైన ప్రేమది నన్ను జయించే నీ ప్రేమ ॥

1. పరమును విడిచిన ప్రేమ - ధరలో పాపిని వెదికిన ప్రేమ
నన్ను కరుణించి ఆదరించి సేదదీర్చి నిత్యజీవమిచ్చె
2. పావన యేసుని ప్రేమ - సిలువలో పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి జీవమిచ్చి జయమిచ్చి తన మహిమనిచ్చె ॥
3. నా స్థితి చూచిన ప్రేమ - నాపై జాలిని చూపిన ప్రేమ
విడనాడని ప్రేమది ఎన్నడు - ఎడబాయదు ॥

## 206.

మహిమ జీవనమే మాకు యేసేలే
మహిని చేదగు మరణ బాధలు మధురమాయెలే ॥

1. కృంగిపోయి యుంటివా కుమిలి పోతినంటివా కుమిలిపోయె
శ్రమలలోనే కొలిమిలో పుటమై కదలి యేసుని చేరినా
కలుగు భాగ్యము సోదరా ॥

2. అంధకార లోయలో అంతులేని యూబిలో అణగిపోతూ
పెనుగులాడే వణకు ఆపదలే ఆదరించును వాక్యమే
అంతులేని ఆనందమే ॥

3. పాప శోధనాదులే శాపవ్యాధి బాధలే పరితపించి దురితపించే
పరుని బాణములే కరుణ యేసుని గాంచుమా
శరణు జీవము గోరుమా ॥

4. వైరిపైకి రేగినా వాని మాటే సాగినా మరణ పాశపు భయము
లెన్నో ఉరిమిలాగినా జడియనెందుకు వేగమే సిలువ దరి
కరుదెంచుమా॥

5. యేసు భూనివాసియై దోషముల్ భరించెనే గాయములచే
మరణమొంది తిరిగి లేచెనులే యేసు జీవపు మాటయే
నిత్యజీవపు యూటయే ॥

## 207.

ఇశ్రాయేలు సైన్యములకు ముందు నడిచిన దైవమా
నేడు మాతో కూడ నుండి మమ్ము నడిపించుము ॥

1. సొలొమోను దేవాలయములో నీదు మేఘము రాగనే
యాజకులు నీ తేజ మహిమకు నిలువలేకపోయిరి ॥

2. పూర్వము ప్రవక్తలతో నరుల రక్షణ ప్రకటించి
నన్ను వెదకని వారికి నే దొరికితి నంటివి ॥

3. నరులయందు నీదు ప్రేమ క్రీస్తు ద్వారా బయలు పరచి
సిల్వ రక్తము చేత మమ్ము రక్షించియుంటిని ॥



## 208.

**కానుకలు**

**(చాయ : యేసు నామంబెత్తి పాడుదము)**

ధాతృత్వమును గలిగి పెరుగుదమ
ధనము ధాత్రి దేవునిదంచు వెలుగుదమ ॥

1. శక్తికొలది కాన్కలర్పింతమ
మన భుక్తి నుండి కొంత దీయుదమ ॥

2. సంతోషముగ నియ్య సాగుదమ
మనస్సంతటితో జేయ నేగుదమ ॥

3. గర్వ ఘనములు వీడి యర్పింతమ
యుర్వి సర్వ మాయనదనుచు నేర్పింతమ

4. సంఘ సేవకు సొమ్ము సమకూర్తమ
క్రీస్తు సంఘయక్కరలన్ని తీర్చుదమ ॥

5. ప్రతి ఆదివారమిది మది నుంతమ
దీని ప్రతి సంఘస్థుడు చేయ బోధింతుమ ॥

6. విధిదలచి దుర్బలుల రక్షింతమ
సంఘ విధవాళి దానముతో దర్శింతమ ॥

7. పుచ్చుకొనుట కంటె నిచ్చుదమ
మరల నిచ్చు తండ్రికి స్తుతుల నిచ్చెదమ ॥

8. వర్ధిల్లిన కొలది చెల్లింతమ
లోకవ్యర్థ ఖర్చులనెల్ల మళ్ళింతమ ॥

**209.**

యెహోవా సన్నిధిని - నీ స్తోత్రగానముతో
మహోపకారునకు - మానుగ నర్పణ సమర్పించుడి ॥

1. ప్రభువడుగు నర్పణలు - ప్రేమ కృతజ్ఞతలు
అభయ ప్రధానములు - విభునకు నియ్యుడి విరివిగను ॥

2. రిక్త హస్తములతో - రావలదు సన్నిధికి
భక్తవత్సలునకు - శక్తి కొలది మీ రర్పించుడి ॥

3. వరుమానముల చేత - వాంఛింప వలదండి
గురు నాజ్ఞచొప్పునను - విరివిగా హృదయము లర్పించుడి ॥

4. యెహోవా జనులారా - యియ్యండి మనసార
యెహోవా యిచ్చినది - యేసున కర్పణ చెల్లింతము ॥

**210.**

నీ ధనము నీ ఘనము ప్రభుయేసుదే
నీ శ్రేష్ఠ భాగము నీయ వెనుదీతువా ॥

1. ధరలోన ధన ధాన్యముల నీయగా- కరుణించి కాపాడి
రక్షింపగా పరలోక నాధుండు నీకీయగా
మరియేసు కొరకీయవెనుదీతువా ॥

2. పాడిపంటలు ప్రభువు నీకీయగా - కూడు గుడ్డలు నీకు
దయచేయగా వేడంగ ప్రభుయేసు నామంబును
గడువేల ప్రభుకీయ నో క్రైస్తవా ॥



3. వెలుగు నీడలు గాలి వర్షంబులు-కలిగించె ప్రభు నీకు
ఉచితంబుగా వెలిగించే ధరపైని ప్రభునామము
కలిమి కొలది ప్రభునకర్పింపవా ॥

4. కలిగించే సకలంబు సమృద్ధిగా-తొలగించె పలుబాధ
భరితంబులు బలియాయె నీ పాపముల కేసుడే
చెలువంగ ప్రభుకీయ చింతింతువా ॥

**211.**

**వివాహము**

మానవుల మేలుకొరకు - జ్ఞానియైన దేవుడు
మానుగ కళ్యాణ పద్ధతి - మహిని నిర్ణయించెగా ॥

1. కానా యను నూరిలో మన - కర్త చూచె పెండ్లిని
పానముగను ద్రాక్షారసము - దాన మొసగె బ్రీతిని ॥

2. యేసూ వీరిద్దరిని - ఏకముగా జేయుమీ
దాసులుగను జేసి వీరి - దోసములెడబాపుమీ ॥

3. కర్త వీరులకు భార్య - భర్తల స్నేహంబును
బూర్తిగా నీవిచ్చి వీరి - బొందుగాను నడుపుమీ ॥

4. భక్తియు విశ్వాస ప్రేమలు - భావమందు వ్రాయుమీ
ముక్తి సరణి వెదక వీరి - భక్తి మిగుల జేయుమీ ॥

**212.**

దేవర నీ దీవెనలు - ధారళముగను వీరలపై
బాగుగా వేగమె దిగనిమ్ము - పావన యేసుని ద్వారగను ॥

1. దంపతులు దండిగ నీ - ధాత్రిలో వెలయుచు సంపదలన్
సొంపుగ నింపుగ పెంపగుచు - సహింపున వీరు సుఖించుటకై॥
2. ఈ కవను నీ కరుణన్-ఆఖరు వరకును లోకములో
శోకము లేకయే యేకముగా-ప్రాకటముగను జేకొనుము ॥
3. ఇప్పగిది నెప్పుడును - గొప్పగ ప్రేమతో నొప్పుచు దా
మొప్పిన చొప్పున దప్పకను-మెప్పుగ బ్రతుకబంపు కృపన్ ॥
4. ఇద్దర వీరిద్దరును-శుద్ధులై నిన్ను సేవించుటకై
శ్రద్ధతో బుద్ధిగా సిద్ధపడన్ - దిద్దుము నీ ప్రియ బిడ్డలుగాన్॥
5. వాసిగ నీ దాసులము - చేసిన ఈ మెఅల్ దీసికొని
మాసకలేశ్వర నీ సుతుడౌ- యేసుని పేరిట బ్రోవు మామెన్॥

## 213.

### క్రీస్తు జననము

రక్షకుడుదయించినాడట - మనకొరకు బరమ రక్షకుడు
దయించినాడట-రక్షకుడుదయించినాడు రారె గొల్ల
బోయులారా తక్షణమునబోయి మన నిరీక్షణ ఫల మొందుదము॥

1. దావీదు వంశమందు - ధన్యుడు జన్మించినాడు
దేవుడగు యెహోవా మన - దిక్కు దేరి చూచినాడు ॥
2. గగనము నుండి డిగ్గి - ఘనుడు గాబ్రియేలు దూత
తగినట్టు చెప్పె వారికి - మిగుల సంతోషవార్త ॥
3. వర్తమానము జెప్పె దూత - వైభవమున పోవుచున్నాడు
కర్తను జూచిన వెనుక - కాంతుము విశ్రమంబప్పుడు ॥



4. పశువుల తొట్టిలోన - బట్టతోడ జుట్టబడిన
శిశువును గనుగొందురని - శీఘ్రముగను దూత దెల్పె
5. అనుచు గొల్ల లొకరికొకరు - ఆనవాలు చెప్పుకొనుచు
ననుమతించి కడకు క్రీస్తు - నందరికిని దెల్పినారు ॥

## 214.

చింతలేదిక యేసు పుట్టెను - వింతగను బెత్లేహేమందున
చెంత జేరను రండి సర్వజనాంగమా - సంతస మొందుమా॥

1. దూత దెల్పెను గొల్లలకు శుభ-వార్త నా దివసంబు వింతగా
ఖ్యాతి మీరగ వారు యేసును గాంచిరి-స్తుతులొనరించిరి ॥
2. చుక్కగనుగొని జ్ఞానులెంతో-మక్కువతో నా ప్రభుని గనుగొన
చక్కగ బెత్లేహేము పురమున జొచ్చిరి - కానుక లిచ్చిరి ॥
3. కన్యగర్భము నందు బుట్టెను - కరుణ గల రక్షకుడు క్రీస్తుడు
ధన్యులగుటకు రండి వేగమె దీనులై - సర్వమాన్యులై ॥
4. పాపమెల్లను బరిహరింపను - బరమ రక్షకుడవతరించెను
దాపు జేరిన వారికిడు కడు భాగ్యము - మోక్ష భాగ్యము ॥

## 215.

ప్రియ యేసురాజును నే చూచిన చాలు
మహిమలో నే నాయనతో నుంటే చాలు
నిత్యమైన మోక్ష గృహమునందు చేరి
భక్తుల గుంపులో హర్షించిన చాలు ॥

1. యేసుని రక్తమందు కడుగబడి - వాక్యంచే నిత్యం
భద్రపరచబడి - నిష్కళంక పరిశుద్ధులలో చేరెద నేను
బంగారు వీధులలో తిరిగెదను ॥

2. ముళ్ళమకుటంబైన తలనుచూచి - స్వర్ణకిరీటం బెట్టి
యానందింతున్ - కొరాడాలతో కొట్టబడిన వీపును
జూచి - ప్రతియొక్క గాయంబును చుంబింతును ॥

3. ఆహా ఆ బూర ఎప్పుడు ధ్వనించునో - ఆహా నా
ఆశ యెప్పుడు తీరుతుందో - తండ్రి నా కన్నీటిని
తుడుచునెపుడో - ఆశతో వేచియుండే నా హృదయము ॥

## 216.

**ముగింపు :**

పంపుము దేవా - దీవెనలతో - పంపుము దేవా
పంపుము దయచేత - పతిత పావన నామ
పెంపుగ నీ సేవ - బ్రియ మొప్ప నొనరింప ॥

1. మా సేవనుండిన - మా వెల్తులన్నియు - యేసుని
కొరకే వెసగ క్షమించుచు ॥

2. వినిన సత్యంబును - విమలాత్మ మది నిల్పి
దినదిన ఫలములు - దివ్యముగ ఫలియింప ॥

3. ఆసక్తితో ని-న్న నిశము సేవింప-భాసురం బగు
నాత్మ - వాసి కెక్కగనిచ్చి ॥



## 217.

ఆకాశమందున్న ఆసీనుడా - నీతట్టు కనులెత్తుచున్నాను
॥కరుణించుమా యేసు కాపాడుమా
నీ తట్టు కనులెత్తు చున్నాను ॥

1. చెదిరిపోయిన గొఱ్ఱెను నేను - దారిగానక తిరుగుచున్నాను ॥
2. గాయపడిన గొఱ్ఱెను నేను - బాగుచేయుమా పరమవైద్యుడా॥
3. పనికిరాని పాత్రను నేను - శుద్ధిచేయుమా వాడుకొనుమా ॥
4. పాప భువిలో పడియున్నాను - లేవనెత్తుమా బాగుచేయుమా॥

## 218.

**O God our help in ages past**

1. ఇన్నాళ్ళు మాకు సాయమై యీ ముందుకును మా
యున్నత గృహమండవై యొప్పెడు దైవమా ॥

2. ఏలాటి యీతి బాధయు నీ విచ్చు నేటిలో
కలుంగకుండ బ్రోవవే ఘనంపు ప్రేమతో ॥

3. నీ యాసనంబు నీడలో నిలుచు భక్తులు
భయంబు చింత బాధలన్ జయించి మన్దురు ॥

4. చరాచరంబు లెల్లను జనించు కంటెమున్
దరతరాల నుండియున్ నీ రాజ్యముండెడున్ ॥

5. ఇన్నాళ్ళు మాకు సాయమై యేలుచు గాచిన
యున్నత ప్రభు ప్రేమతో మన్నించు మింకనున్ ॥

## 219.

1. ఆశీరవంబుల్ మామీద వర్షింపజేయు మీశ
యాశతో నమ్మియున్నాము నీ సత్య వాగ్దాత్తము ॥
॥ఇమ్మహి మీద కృమ్మరించుము దేవా
క్రమ్మర ప్రేమ వర్షంబున్ కృమ్మరించుము దేవా ॥
2. ఓ దేవా పంపింప వయ్యా నీ దీవెన ధారలన్
మాదాహమెల్లను బాపు మాధుర్యమౌ వర్షమున్ ॥
3. మా మీద కురియించు మీశ ప్రేమ ప్రవాహంబులన్
సమస్త దేశంబు మీద క్షామంబు పోనట్లుగన్ ॥
4. ఈనాడే వర్షించు మీశ నీ నిండు దీవెనలన్
నీ నామ మందున వేడి సన్నుతి బార్థింతుము ॥

## 220.

### God be with you till we meet again

1. మనమింక గూడు దాకను క్షేమమిచ్చి నిన్ను గాచి
తన సంఘమందు నుంచి నిన్ను బ్రోచు గాక దేవుడు ॥
॥మనము మరియున్ యేసుపాద సన్నిధిని
చేరునందాకను నిన్ను బ్రోచు గాక దేవుడు ॥
2. మనమింక గూడు దాకనుతన పక్షమందు జేర్చి
మన్నా నీకు నిత్యమిచ్చి నిన్ను బ్రోచు గాక దేవుడు ॥
3. మనమింక గూడు దాకను ప్రాణహాను లెన్ని గల్గ
తన ప్రేమహస్త మిచ్చి నిన్ను బ్రోచుగాక దేవుడు ॥



4. మనమింక గూడు దాకను తన ప్రేమ నీకు జూపి
తానడంచి మృత్యుభీతి నిన్ను బ్రోచుగాక దేవుడు ॥

## 221.

ఇన్నేళ్ళు యిలలో ఉన్నాము మనము
చల్లని దేవుని నీడలో - గతించిపోయే కాలము
స్మరించు యేసు నామము సంతోషించు ఈ నవోదయం ॥
1. లోకమే నటనాలయం జీవితమే రంగుల వలయం
పరలోకమే మనకు శాశ్వతం పరలోక దేవుడే నిత్యజీవం
ప్రేమామయుడే ఆ పరమాత్ముడే పరిపూర్ణుడే పరిశుద్ధాత్ముడే
కరుణించునులే నిన్ను కలకాలం ॥

## 222.

నాదు జీవమాయెనే నా సమస్తము నా సర్వేశుడేసుకే
నాదు జీవము నాదు దైవము దివ్య తేజము ॥
1. కృంగిన వేళ భంగపడిన వేళ-అద్దరికి చేర్చును చుక్కానిలేని నావవలె
నుండ-అద్దరికి చేర్చును ఆత్మతో నింపెను ఆలోచన చెప్పెను॥
2. సాతాను బంధినై కుములుచున్నవేళ విడిపించె శ్రీ యేసుడే
రక్తమంతా కార్చి ప్రాణము బలిచేసి-విమోచన దయచేసెనే
సాతాను నణగద్రొక్క అధికార బలమిచ్చెనే ॥
3. కారుమేఘాలే క్రమ్మిన వేళలలో నీతి సూర్యుడు నడుపును
తుఫానులెన్నో చెలరేగి లేచినను నడుపును నా జీవిత నావ
త్వరలో ప్రభు దిగి వచ్చును - తరలి పోవుదు ప్రభునితో ॥

## 223.

### క్రీస్తు రాకకై నిరీక్షణ

క్రీస్తు రాక భావన-సంఘమునకు దీవెన తన ప్రియుల నిరీక్షణ॥

1. మేఘములపై యేసురాజు - ఆగమన ప్రకాశము
వేగముగను ప్రభుని చేర సిద్ధపడుమ సంఘమా ॥
2. బూరధ్వనులు విందుము - క్రీస్తు మోము గందుము
సిద్ధమాయె నీదు విందు సిద్ధపడుమ సంఘమా ॥
3. కాలమెల్ల దాటిపోయె - మేలు కొనుము సంఘమా
జాలి చూపి ఆత్మలెన్నో చేర్చు ప్రభుని చెంతకు ॥
4. ఇహము దాటిపోక ముందే అహము విడిచి నిలువుము
మహిమ రాజు యేసునందు బలము పొంది సాగుము ॥

## 224.

రాజాధిరాజా నీవే - రాజ్యమేలు రాజు యేసు రావే
రాజ్యం తండ్రికప్పగింప రావే రవికోటి తేజ యేసురావే
ఓ..... మేఘ వాహనంబు మీద వేగమే
ఓ..... మించు వైభవంబు తోడ వేగమే ॥

1. ఆ... ఆకసమున దూత లార్భటింపగా
ఆ... ఆది భక్త సంఘ సమేతంబుగా
ఆకసంబు మధ్య వీధిలోన - ఏకమై మహాసభ చేయ
లోకనాధ నీ మహిమలోన - మాకదే మాహానంద మౌగ ॥
2. ఓ... పరమ యెరూషలేము ! క్రీస్తు సంఘమా
ఓ..... గొఱ్ఱెపిల్ల క్రీస్తు పుణ్య సంఘమా - పరమ



దూతలారా భక్తులారా - పౌలు అపోస్తులారా, పెద్దలార
గొఱ్ఱెపిల్ల యేసురాజు పేర - క్రొత్త గీతమెత్తి పాడరారా ॥

## 225.

నీ చేయి నాకు నీడగా నీవే నాకు తోడుగా కలువరి దాక
సిలువన మోయ - నడిపించుమయ్యా నన్ను నడిపించుమయ్యా
యేసుప్రభో ॥

1. ప్రేమతో నీవె పిలువగా - ప్రీతితో నీకై నిలువగా
ఏక కుమారునైన గాని - నీకీయ వెనుదీయ అబ్రాహామునై ॥
2. ప్రతిమకు నుతి చేయను -రాతికి పూజ సల్పను
కొదమసింహాల బోనులోన - బ్రతికి యుందును దానియేలునై
3. ధనరాసులే నశించిన - తనయులే మరణించిన
తనువే తృణప్రాయమైన - నిను నేను వీడను, ఆ యోబునై
4. పలుగాకులెల్ల చేరగా - శిలలు నాపై రువ్వగా
ధ్యానింతు నీదు తోడుగా-లీనమౌదును ఆ స్తెఫనునై ॥

## 226.

### యేసు పిలుపు

రండీ రండీ యేసుని యొద్దకు రమ్మనుచున్నాడు
ప్రయాసపడి భారము మోయువారలు ప్రభుని చెంతకు
పరుగిడి వేగమే ॥

1. యేసుని పిలుపు వినియునింక యోచింపరేల అవనిలో
అగచాట్లపాలైన అబ్బదు శాంతి ఆత్మకు నిలలో ॥

2. ప్రభు యేసు నీ కొరకై తనదు ప్రాణము నిచ్చెగదా-సిలువను రక్తము చిందించియును బలియాయెను ఆ ఘనుడు మనకై॥
3. యేసుని నామమునందే పరమ నివాసము దొరకును ముక్తిని పాప విమోచనమును శక్తిమంతుడు యేసే యిచ్చును ॥
4. నేనే మార్గము నేనే సత్యము నేనే జీవమును - నేనేగా కింకెవ్వరు లేరని యెంచి చెప్పిన యేసుని యొద్దకు ॥

## 227.

ఇదియే సమయంబు రండి యేసుని జేరండి
ఇక సమయము లేదండి - రండి - రక్షణ నొందండి ॥

1. పాపులనందరినీ - తనదాపున జేర్చుటకై ప్రాణము దానముగ తన ప్రాణము నిచ్చెనుగ మరణపు ముల్లును విరిచి విజయము నిచ్చెనుగా ॥
2. నమ్మినవారికి క్రీస్తు - నెమ్మదినిచ్చునుగా - నమ్మనివారికి నిత్య నరకము తప్పదుగా - నిర్లక్ష్యము చేయకను రండి రక్షణనొందండి ॥
3. జాలము చేయకను మీరు హేళన చేయకను కులము స్థలమనుచు మీరుకాలము గడుపకను తరుణముండగనే మీరు త్వరపడిరారండి ॥

## 228.

### పాపిమార్పు

పాపినై యుంటిని యేసా - కరుణించి కాపాడవా ॥



1. పాపుల రాజా పావన యేసా పాపినై యుంటిని కరుణింపరావా ఇహమందు శ్రమలన్ని పరమందు లేవు పరలోక రాజ్యం చూపించరావా - నన్ను నీ రాజ్యమునకు నడిపించు స్వామి ॥
2. పాపమునకు జీతం మరణమే కదా పాపలోకం ఇంతేకదా నాకింక వేరేది దిక్కేది లేదు కాపాడరావా కరుణాలవాలా నన్ను నీ రాజ్యమునకు నడిపించు స్వామి ॥
3. దారి తప్పిన నన్ను దయచూడు దేవా నీతి పరుండ నిత్యనివాసా రక్షణ కర్తా పాపులరాజా రక్షించు జనకా త్రియేక దేవా నన్ను నీ సంఘమునకు నడిపించు స్వామీ ॥

## 229.

### Walking in Sunlight

1. యేసుతో నేను నడిచెదను జీవితమంతా వెలుగులో
కొండలపైన లోయలలోన యేసుతో నేను నడిచెదన్

**“దివ్యపు కాంతి దివ్యపు కాంతి**
**నా ఆత్మలో నేడే నిత్య ప్రశాంతి**
**హల్లెలూయ ఎంతో సంతోషం**
**స్తోత్రార్హుడైన యేసుకే గానం”**

2. చీకటియైనా మబ్బులెన్నయినా యేసుని ముఖము చూచుచుందున్
ఆయనే వెలుగు చీకటి లేదు యేసుతో నేను నడిచెదన్
3. నిత్య వెలుగులో ఆనందంతోను పరలోకయాత్రలో పయనింతును
స్తోత్రగీతముల్ పాడుచుందును యేసుతో నేను నడిచెదన్ ॥

**230.**

యేసుక్రీస్తు నిన్ను పిలిచెనుగా - రావేల
ఓ యువకా, రావేల ఓ యువతీ ॥

1. నీ యౌవన కాలమందే - ప్రభుకాడిని మోయుటచే
మేలొందెదవీ భువిలో - గమనించుము యువతరమా
నీ హృదయము ప్రభు కిమ్ము -ప్రభు జీవము నీ దగును ॥

2. గురిలేని నీ బ్రతుకు - అర ఆయెను విరోధికి
త్వరపడకుంటే నీకు - మరి తప్పదు నరకాగ్ని
నీ హృదయము ప్రభుకిమ్ము - ప్రభు జీవము నీ దగును

3. తన వనమున పనిచేయు పనివారలు కావలెను
వినలేవా ప్రభు స్వరము - కనలేవా ప్రభు ఫలము
నీ హృదయము ప్రభుకిమ్ము - ప్రభు జీవము నీ దగును ॥

4. నీ దేహము దేవునిది - శుద్ధాత్మకు నిలయమది
ప్రభుకర్పణ చేయనిదే పడగొట్టును అపవాది
నీ హృదయము ప్రభు కిమ్ము - ప్రభు జీవము నీదగును ॥

**231.**

1. యేసు యొక్క ప్రేమ యేసుయొక్క ప్రేమ
యేసు యొక్క ప్రేమ నన్ను రక్షించెను ॥

2. యేసు యొక్క దయ యేసు యొక్క దయ
యేసు యొక్క దయ నన్ను రక్షించెను ॥

3. యేసు యొక్క కృప యేసు యొక్క కృప
యేసు యొక్క కృప నన్ను రక్షించెను ॥



4. ఎంత గొప్ప ప్రేమ ఎంత గొప్ప దయ
ఎంత గొప్ప కృప నన్ను రక్షించెను ॥

**232.**

1. యెహోవా గద్దె ముందట జనంబులార మ్రొక్కుడి
యెహోవా దేవుడే సుమీ సృజింప జంప గర్తయే ॥

2. స్వశక్తి చేతనాయనే మమున్ సృజించే మట్టిచే
భ్రమించు గొఱ్ఱె రీతిగా దప్పంగ మళ్ళి చేర్చెను ॥

3. సుకీర్తి పాడి గుంపులై ప్రసిద్ధి చేతు మాయనన్
జగత్తు వేయినోళ్ళతో స్తుతించు దివ్యమౌ ధ్వనిన్ ॥

4. ప్రభుత్వ ముండునంతకున్ ఆగున్ నీ ప్రేమ నిత్యము
చిరంబు నీదు సత్యము వసించు నెల్లకాలము ॥

**233.**

నీలిమేఘాలు నా కొరకు రాగా - నేనెగసిపోదును
నా ఆనందము పరిపూర్ణము కాగా - నా యేసుతో నుందును॥

1. విశ్వాసయాత్రలో వెనుచూడక - వినయముతోనే సాగెదా
విజయోత్సాహముతో పాడుచూ - యేసుని ప్రేమను
కొనియాడెదా ॥

2. మరణము నన్నేమిచేయును - జీవమైన యేసుండగా
ఆకాశము తెరువబడి యుండగా-యేసుని చూచుచు సాగెదా॥

3. లోకమంత ఏకమైనను - ఏకాకిగా చేయచూచినా
శోధనలు పరిశోధింపగా - సువర్ణమై మెరయుచుందును ॥

4. పౌలు సీలలవలె పాడెదా - పరమానందం నిలపొందెద
హనోకు వలె ప్రభుతో నడిచెదా-మహిమారూపమును పొందెదా॥

**234.**

ప్రేమా యేసు నీ ప్రేమా - ప్రేమా ఉన్నతా ప్రేమా ॥

1. లోకములు మారినను - మారని ప్రేమా
సంద్రములు చల్పార్చని ప్రేమా - యేసు ప్రేమా
2. తల్లి బిడ్డను మరచినను మరువని ప్రేమా
ఆది అంతము లేని ప్రేమా - యేసు ప్రేమా ॥
3. పాపులను రక్షించే - కల్వరి ప్రేమా
నిన్న నేడు ఏకరీతిగ - ఉన్నప్రేమా ॥
4. నింగి నేల మారినను - మారనీ ప్రేమా
డంబము లేని శాశ్వత ప్రేమా - యేసు ప్రేమా ॥

**235.**

స్నేహితుడు - ప్రాణప్రియుడు యితడే నా ప్రియ స్నేహితుడు
నా సమీప బంధువుడు దీనపాపి బాంధవుడు ॥

1. తోడు నీడలేని నను చూడవచ్చెను జాడలు వెదకి జాలి చూపెను
పాడైనబ్రతుకును బాగుచేసెను ఎండినమోడులు చిగురించెను॥
2. దాహము కోరి నేను దూరమైతిని మరణపు మార్గము దాపురించెను
క్రీస్తు జీవము మధుర మాయెను చేరద్రాక్ష సేదదీర్చెను ॥



**236.**

నన్నెంతగానో ప్రేమించెను నన్నెంతగానో దీవించెను నా
యేసుడు నా పాపము నాశాపము, తొలగించెను నన్ను కరుణించెను॥

1. సాతాను బంధాలలో జీవంపు డంబాలలో పడనియ్యక
దరిచేర నీయక తన కృపలో నిరతంబు నడిపించెను ॥
2. సత్యంబు జీవంబును ఈ బ్రతుకు పరమావధి-నేర్పించెను
నాకు చూపించెను వర్ణింపగా నేను ఆ ప్రభువును ॥
3. కలువరి గిరిపైనను ఆ సిలువ మరణంబును - నా కోసమే
యేసు శ్రమపొందెను నా పాపమంతటిని క్షమియించెను
4. ఘనమైన ఆ ప్రేమకు వెలలేని త్యాగంబును - ఏమిత్తును
నేనేమివ్వగలను నను నేను ఆ ప్రభుకు సమర్పింతును ॥

**237.**

న్యాయాధిపతియైన దేవుడు - నిను తీర్పు తీర్చేటి వేళలో
ఏ గుంపులో నీవుంటివో - యోచించుకో ఓ సోదరా ॥

1. ఆకలితో వ్యధనొందగా - దాహముతో తపియించగా
రోగముతో కృషియించగా - నను చేర్చుకోలేదు నీవెందుకో
అని యేసు నిన్నడిగిన ఏమందువు ? ॥
2. గొఱ్ఱెలనే నీతిమంతులూ - మేకలనే పాపాత్ములూ
మందలుగా విభజింపగా - ఏ వైపున నీవు నిలిచి యుందువు
అని యేసు నిన్నడిగిన ఏమందువు ? ॥

3. గొఱ్ఱెలకు నిత్యజీవము - మేకలకు నిత్య నరకము
ప్రతిఫలము నీకొసగునుగా - ఈ రెంటిలో ఏది నీ స్థానము
అని యేసు నిన్నడిగిన ఏమందువు ? ॥

## 238.

పరలోక సంబంధినే పాపవిముక్తుండనే ప్రభుయేసు ముఖమును
కనులారచూడగా ఆశతో జీవింతునే నిలలో ॥

1. ధరదారిద్ర్యము నాకుండిన - ధన ఘనబలములు లేకుండినా
బోధను సాధనచేసిన నేను - బీదలాజరు తోడ ఉందును ॥
2. పండ్రెండు ద్వారాల పర పురమును - కనులార చూచెడి
దినమెప్పుడో భక్త శ్రేష్ఠుల తోడ, నా యేసును
భయమీడి ఎదురేగెదన్ నేను ॥
3. ఆకలిదప్పు లచటుండవు - వ్యాధిబాధలు చింతలచటుండవూ
కన్నీటి కష్టాలు అస్సలుండవు - పరిశుద్ధవాసముకై నేను ॥
4. మహిమలో మన ప్రభువు మరలొచ్చును - మానవజాతికి
తీర్పిచ్చును-పావనపిత పుత్రాత్మలతో కోరికలే లేని తావులో॥

## 239.

దేవుని స్తుతియించుడి - ఎల్లప్పుడు దేవుని స్తుతియించుడి ॥

1. ఆయన పరిశుద్ధ ఆలయమందు-ఆయన సన్నిధిలో ఆ..ఆ.. ॥
2. ఆయన బలమును ప్రసిద్ధిచేయు-ఆకాశవిశాలమందు ఆ..ఆ..॥
3. ఆయనపరాక్రమ కార్యమున్‌బట్టి-ఆయనప్రభావమునుఆ..ఆ..॥



4. సకల ప్రాణులు యెహోవాను స్తుతించుడి -హల్లెలూయా
ఆమేన్ ఆ... ఆ.. హల్లెలూయా ఆమేన్ ఎల్లప్పుడు ॥

## 240.

యేసుక్రీస్తు శ్రీఘముగా, శీఘ్రముగా, శీఘ్రముగా
యేసుక్రీస్తు శ్రీఘముగా దిగివచ్చును
దిగివచ్చును, దిగివచ్చును ॥

సంధింపనీ వాయత్తమా, ఆయత్తమా, ఆయత్తమా
సంధింప నీవాయత్తమా, యేసు రాకడ
యేసు రాకడ యేసు రాకడ ॥

లేనియెడల సిద్ధపడు, సిద్ధపడు, సిద్ధపడు
లేనియెడల సిద్ధపడు, కృపకాలము
కృపకాలము, కృపకాలము ॥

❋❋❋

**"క్రీస్తుసంఘము లన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి"**
**(రోమా 16:16)**

2018 పదియవ కూర్పు

# క్రైస్తవ కీర్తనలు

# CHRISTIAN HYMNS

"నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజము
మధ్య నీ కీర్తిని గానము చేతును".
"కాబట్టి ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును"
(హెబ్రీ 2:12; 1 కొరింధీ 14:15)

**క్రీస్తు సంఘములు**

**పదియవ కూర్పు : 2018**

**Satya Vani**
**Post Box. 80, KAKINADA - 533 001 (A.P)**
**Ph : 0884 - 2363722**

# అకారాది పట్టిక


**అ**

అన్ని కాలంబుల 27
అనుసరించెద 44
అడవి వృక్షములాలో 126
అపరాధిని యేసయ్యా 188
అంత్యదినమందు 160
అదిగదిగో అల్లదిగో 189
అందరి ప్రభువు ఆ యేసే 108
అర్పింతు స్తుతుల్ 171
అర్పించెదను హృదయమును 122

**ఆ**

ఆకాశమందున్న ఆసీనుడా 217
ఆత్మస్వరూపి అనంతవాసి 83
ఆత్మస్వరూపియగు యెహోవా 63
ఆరాధించెదము ఆత్మతో 87
ఆనందం మహానందం 166
ఆనందముగా ఇంపైన కానాన్ 110
ఆరాధనలందుకో 29
ఆయనే నా సంగీతము 104
ఆలకించుమా ఈ సమయ 203
ఆశ్చర్యమైన ప్రేమ 205
ఆశీరవంబుల్ మామీద 219

**ఇ**

ఇదియే సమయంబు రండి 227
ఇన్నాళ్ళు మాకు సాయమై 218
ఇన్నేళ్లు యిలలో 221
ఇమ్మానుయేలు రక్తము 199
ఇశ్రాయేలు సైన్యములకు 207

**ఈ**

ఈ దినం అనుకూలపు 145
ఈ దినమో మరెప్పుడో 146
ఈలాటిదా యేసుప్రేమ 33
ఈ సాయంకాలమున 179

**ఉ**

ఉన్నపాటున వచ్చు 107

**ఎ**

ఎవరు భాగ్యవంతులౌదు 84
ఏమని వర్ణింపను నిన్ను 37
ఎంత మధురమో యేసుని 43
ఎంతో మధురము యేసు.. 75
ఎండిన యెడారి వీచె వడ 182
ఎన్నినాళ్ళ గమనమో 141
ఎన్ని తలచినా ఏది అడిగినా 79
ఎల్లవేళలందు 97
ఏ గుంపులో నుంటివో 149
ఏ పాప మెరుగని 185
ఏమని పొగడెదను 121

**ఓ**

ఓ క్రైస్తవ యువకా 133
ఓ ప్రభువా నా ప్రభువా నీవే 200
ఓ ప్రార్ధనా సుప్రార్ధనా 176
ఓ మానవుండ నీ గతి 147
ఓ సంఘమా సర్వాంగమా 124

**క**

కలుగునుగాక దేవునికి 91
కాలాలు మారినగాని 61
కానుకల పాత్ర కరమును 112
క్రీస్తురాక భావన 223
క్రీస్తు సంఘమా, దైవరాజ్య 202
క్రీస్తు సంఘ యువకా 130
క్రీస్తే సర్వాధికారి 54
కొనియాడతరమే 16
కూడుకొనియున్నాము 39
క్రొత్త నిబంధన రక్షణ 69

**గ**

గాఢాంధకారములో 159
గీతం గీతం 55

**చ**

చాటించుడి మనుష్య 128
చింత లేదిక యేసు 214
చూడుము ఈ క్షణమే 186
చూడుము గెత్సెమనే 187
చూచుచున్నాము నీ వైపు 183

**జ**

జీవమిచ్చు దేవుడా 163
జీవితమంతా 1

**త**

తనువును నమ్మి 138
తనువు నా దిదిగో 109
తరతరాలలో యుగ 28
తరాలు మారిన యుగాలు 101
త్రాహిమాం క్రీస్తు నాధ 49

**ద**

దాతృత్వమును 208
దాపు చేరుచు బాడుము 135
దేవ సంస్తుతి 11
దేవర నీ దీవెనలు 212

దేవా నీ దివ్య వాక్యము 42
దేవా వెంబడించితి నీ 144
దేవుని ప్రేమ యిదిగో 31
దేవుని స్తుతియించుడీ 239
దేవునికి స్తోత్రము గానము 5
దేవుని ప్రియమగు 177
దేవునియందు నిరీక్షణ యుంచి 164
దేవుడే నాకాశ్రయంబు 58
దైవసుతుని ప్రేమకన్న 36

## న

నమ్మకమైన నా ప్రభు 95
నన్ను గన్నయ్య 155
నన్ను దిద్దుము 86
నడిపించు నా నావ 99
నన్నెంతగానో ప్రేమించెను 236
నా దేవ నీ కృప 93
నాదు జీవమాయెనే 222
నాదు హృదయపు 192
నా ప్రభువా నా దేవా 51
నా ప్రాణమా నా సర్వమా 142
నాప్రాణ ప్రియుడా నా యేసు 195
నా ప్రియ యేసురాజా 204
నా నోటన్ క్రొత్త పాట 116
నా మట్టుకైతే 102
నా యేసుని ప్రేమకన్న 193
న్యాయాధిపతియైన దేవుడు 237
నావన్నీ యంగీకరించుమీ 111
నా హృదయము చిన్నదోనె 62
నా హృదయము వింతగ 115
నిండు మనసుతో కొలిచేము 90
నీ చేయి నాకు నీడగా 225
నీ వాక్యమును వినిపించు 132
నీ వాక్యమే నన్ను బ్రతికించెను 88
నీతిగల యెహోవా స్తుతి 18
నీ ధనము నీ ఘనము 210
నీ దివ్య చరణముల 45
నీ పాదం మ్రొక్కెదన్ 12
నీ రక్తమే, నీ రక్తమే నన్ 190
నీలిమేఘాలు నా కొరకు 233
నీవు తోడైయున్న చాలు 59
నీవు చేసిన ఉపకారములకు 152
నూతన యెరూషలేము 157
నేనును నా యింటివారును 114
నేనీ వాడనై యుండ 162
నేడే రక్షణ ఆనందం 65
నే యేసుని వెలుగులో 119
నే యేసుని వెంబడింతునని 105
నే సాగెద యేసునితో 46
నేను వెళ్ళే మార్గము 48

## ప

పరలోకమే మా స్వాస్థ్యము 156
పరలోకము నా దేశము 158
పరలోక సంబంధినే 238
పరమ జీవము నాకు నివ్వ 82
పతిత పావన నామ 96
పరిశుద్ధ పరిశుద్ధ 2
పంపుము దేవా దీవెన 216
ప్రకటింతును నీ సువార్తను 139
ప్రబలముగనే 47
ప్రభు తన చెంతకు 64
ప్రభు యేసు నా రక్షకా 167
ప్రభువు నీ మది కోరెనే 117
ఫలముల నాశించిన 143
ప్రియ యేసు నిర్మించితివి 57
ప్రియ యేసు రాజ నీ రాక 56
ప్రియ యేసు రాజును 215
ప్రీతిగల మన యేసు 35
ప్రేమా, యేసుని ప్రేమ అది.. 153
ప్రేమ శాశ్వత కాల 170
ప్రేమా, యేసుని ప్రేమా 234
ప్రేమా స్వరూపియా 9
ప్రేమామృతధారలు 78
పాపాల భారంబు మోసి 140
పాపిని యేసుప్రభో 85
పాపినై యుంటిని యేసా 228
ప్రార్థన వినెడి 175

## బ

బండల నుండి 168
భజన చేయుచు 10
భారత దేశపు క్రీస్తు సంఘ 127
భీకరుండా 41

## మ

మనకై యేసు మరణించె 50
మనమింక గూడు 220
మహిమ జీవనమే 206
మహాత్మ్యుడైన నా ప్రభు 194
మంగళమే యేసునకు 14
మానవుల మేలుకొరకు 211
మారుచున్న సమాజము 129
మార్గము చూపుము 89

## య

యెహోవా నా కాపరి 98
యెహోవా నా కాపరి నేనాయన 60
యెహోవా నా బలమా 23
యెహోవా నా మొర 81
యెహోవా నాకు వెలుగాయె 103
యెహోవా నీకు స్తోత్రములే 118
యెహోవా నీ కృపను బట్టి 180

| | |
|---|---|
| యెహోవా నీ నామము | 67 |
| యెహోవా సత్యదేవా | 100 |
| యెహోవా సన్నిధిని | 209 |
| యెహోవాను గానము | 22 |
| యెహోవాను స్తుతియించుడీ | 136 |
| యెహోవా తండ్రి నామము | 184 |
| యేసయ్య నామం | 74 |
| యేసయ్యా యేసయ్యా | 120 |
| యేసుక్రీస్తు నిన్ను పిలిచెనుగా | 230 |
| యేసుక్రీస్తుని దివ్యవార్తన | 70 |
| యేసుక్రీస్తు శీఘ్రముగా | 240 |
| యెహోవా గద్దె | 232 |
| యేసు నామమే పావనము | 68 |
| యేసునాధ కధాసుధా | 150 |
| యేసు పరిశుద్ధనామ | 24 |
| యేసుప్రభుని స్తుతించుట | 6 |
| యేసుని ప్రేమను వేమారకను | 113 |
| యేసు నీ నామామృతము | 20 |
| యేసుతో ఠీవిగాను | 131 |
| యేసుతో నేను నడిచెదను | 229 |
| యేసు యొక్క ప్రేమ | 231 |
| యేసూ నన్ను ప్రేమించినావు | 32 |
| యేసే మోక్షము | 77 |

**ర**

| | |
|---|---|
| రండి యుత్సహించి | 17 |
| రవి కాంతిని మించినదౌ | 181 |
| రండి యెహోవాను గూర్చి | 66 |
| రండి సువార్త సునాదముతో | 73 |
| రండీ, రండీ యేసుని | 226 |
| రండీ, రండీ వినిపించు | 165 |
| రక్షకుడా యేసుప్రభో | 38 |
| రక్షకుడుదయించి | 213 |
| రాజాధిరాజా నీవే | 224 |
| రాజులకు రాజైన | 52 |
| రాజులు మనకెవ్వరు | 178 |
| రేయి పగలు | 26 |

**ల**

| | |
|---|---|
| లెక్కింపలేని | 7 |

**వ**

| | |
|---|---|
| వందనంబొనర్తుమో | 80 |
| వందనమే యేసునకు | 13 |
| విజయ గీతముల్ | 53 |
| వినరే యో నరులార | 71 |
| వినరమ్మ యేసునాధుడ | 174 |
| వెదకని నాకు దొరికితివి | 172 |

**శ**

| | |
|---|---|
| శాశ్వతమైనది దేవుని | 134 |
| శ్రీ యేసుని స్తోత్రగీతము | 21 |
| శుద్ధి చేసే యేసు | 198 |
| శృంగార నగరమిది | 201 |
| శృతిచేసి నే పాడనా | 25 |

**స**

| | |
|---|---|
| సంఘమా మేలుకొనుమా | 161 |
| సన్నుతింతిమో ప్రభో | 8 |
| సర్వచిత్తంబు | 106 |
| సర్వదేశములార | 3 |
| సర్వమేసువే | 30 |
| సర్వశక్తుని స్తోత్ర | 40 |
| సర్వశక్తుడ నిర్మలాత్మడ | 19 |
| సాగెదను నేను | 169 |
| సాటిలేనిది యేసుని రక్తము | 72 |
| సిలువలో సిలువలోనా.. | 196 |
| సిలువచెంత చేరిననాడు | 94 |
| సిలువే నా శరణాయెనురా | 125 |
| సిల్వచెంత నేసువా | 197 |
| సీయోను పాటలు | 151 |
| సీయోను రాజు | 154 |
| సురూపమైనా సొగసైన | 191 |
| స్నేహితుడు ప్రాణప్రియుడు | 235 |
| స్తుతియాగము చేయుదము | 148 |
| స్తోత్రింతుము నిను | 15 |
| స్తోత్రించి కీర్తింతుము | 137 |
| స్తోత్రము చెల్లింతుము | 4 |

**ష**

| | |
|---|---|
| షారోను పొలములో | 123 |

**హ**

| | |
|---|---|
| హల్లెలూయ స్తుతి మహిమ | 173 |
| హే ప్రభు యేసు | 76 |
| హే యానంద సుదినం | 92 |
| హృదయమనెడు | 34 |